RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



07 మే 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:290

# భారత్-పాక్ ఉద్రిక్తతలపై ఐరాస భద్రతా మండలి రహస్య సమావేశం... పాక్‌కు చుక్కెదురు

**పహల్గామ్ దాడి తర్వాత భారత్-పాక్ ఉద్రిక్తతలపై ఐరాస భద్రతా మండలి రహస్య సమావేశం**

**పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకు జరిగిన భేటీ... వెలువడని అధికారిక తీర్మానం**

**లష్కరే తోయిబా ప్రమేయం, పర్యాటకుల లక్ష్యంపై పాక్‌కు సభ్యదేశాల ప్రశ్నలు**

**ద్వైపాక్షిక పరిష్కారానికి సూచన ,ఐరాసలో పాక్ ప్రయత్నాలు ఫలించలేదని భారత దౌత్య వర్గాల విశ్లేషణ**




జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన దారుణ ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రత్యేకంగా సమావేశమైంది. పాకిస్థాన్ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ రహస్య సమావేశం నిర్వహించినప్పటికీ, సుమారు గంటన్నర పాటు సాగిన చర్చల అనంతరం ఎలాంటి అధికారిక ప్రకటన లేదా తీర్మానం వెలువడకపోవడం గమనార్హం. ఈ భేటీలో పలు సభ్యదేశాల నుంచి పాకిస్థాన్‌కు కఠిన ప్రశ్నలు ఎదురైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది, ఇది అంతర్జాతీయ వేదికపై ఆ దేశానికి నిరాశ కలిగించిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

పహల్గామ్‌లో ఏప్రిల్ 22న చోటుచేసుకున్న ఉగ్రదాడిలో 26 మంది అమాయక పౌరులు, వీరిలో అధికశాతం పర్యాటకులు, మృతిచెందడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలకు దారితీసింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉందని భారత్ ఆరోపిస్తోంది. ఈ పరిణామాలపై ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు గత కొన్నేళ్లలో ఎన్నడూ లేనంత స్థాయికి చేరాయని, పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సమస్యకు సైనిక చర్య పరిష్కారం కాదని స్పష్టం చేసిన గుటెర్రస్, ఇరు దేశాలు సంయమనం పాటించి, వివాదాస్పద చర్యల నుంచి వెనక్కి తగ్గాలని పిలుపునిచ్చారు.సోమవారం జరిగిన రహస్య చర్చల సందర్భంగా, భద్రతా మండలి సభ్యులు పహల్గామ్ దాడిలో లష్కరే తోయిబా ప్రమేయంపై పాకిస్థాన్‌ను నిలదీసినట్లు సమాచారం. పర్యాటకులను వారి మత విశ్వాసాల ఆధారంగా లక్ష్యంగా చేసుకున్నారన్న ఆరోపణలపై కూడా సభ్యదేశాలు వివరాలు కోరినట్లు తెలిసింది. పాకిస్థాన్ ఇటీవల జరిపిన క్షిపణి పరీక్షలు, అణ్వాయుధాల ప్రస్తావన ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తున్నాయని కొన్ని సభ్య దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన సభ్యులు, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. పాకిస్థాన్ చెబుతున్న 'ఫాల్స్ ఫ్లాగ్' ఆరోపణలను సభ్యదేశాలు పరిగణనలోకి తీసుకోలేదని దౌత్య వర్గాలు పేర్కొన్నాయి.ఈ సమావేశం భద్రతా మండలి ప్రధాన ఛాంబర్‌లో కాకుండా, దానికి సమీపంలోని సంప్రదింపుల గదిలో జరిగింది. మే నెలకు గానూ భద్రతా మండలి అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న గ్రీస్ రాయబారి ఇవాంజెలోస్ సెకెరిస్, ఈ సమావేశాన్ని 'ఫలవంతమైన, సహాయకరమైన భేటీ'గా అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి ఈ సమావేశం దోహదపడగలదని ఆయన ముందుగా ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు, రష్యా దౌత్యవేత్త ఒకరు, "మేము ఉద్రిక్తతలు తగ్గాలని ఆశిస్తున్నాము" అని వ్యాఖ్యానించారు.

అయితే, ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లి, భారత్‌పై ఒత్తిడి తేవాలన్న పాకిస్థాన్ ప్రయత్నాలు ఫలించలేదని భారత దౌత్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. "గతంలో మాదిరిగానే పాకిస్థాన్ ఆర్భాటం మరోసారి విఫలమైంది" అని ఐరాసలో భారత మాజీ శాశ్వత ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ వ్యాఖ్యానించారు. మండలి నుంచి ఎలాంటి అర్థవంతమైన స్పందన రాలేదని, పాక్ యత్నాలను భారత దౌత్యం విజయవంతంగా తిప్పికొట్టిందని ఆయన అన్నారు. చాలా సభ్య దేశాలు ఈ సమస్యను భారత్‌తో ద్వైపా క్షికంగా పరిష్కరించుకోవాలని పాకిస్థాన్‌కుసూచించినట్లు సమాచారం.దీనికి విరుద్ధంగా, ఐరాసలో పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ, ఈ సమావేశం ద్వారా తమ లక్ష్యాలు "చాలా వరకు నెరవేరాయి" అని పేర్కొన్నారు. క్షీణిస్తున్న భద్రతా వాతావరణం, పెరుగుతున్న ఉద్రిక్తతలపై చర్చించడం, తీవ్ర పరిణామాలకు దారితీసే ఘర్షణలను నివారించడం, ఉద్రిక్తతలు తగ్గించడం వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకోవడమే తమ ఉద్దేశమని ఆయన తెలిపారు. తాము ఘర్షణను కోరుకోవడం లేదని, అయితే తమ సార్వభౌమత్వాన్ని,ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అహ్మద్ స్పష్టం చేశారు. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడాన్ని కూడా పాకి స్థాన్ ఈ సమావేశంలో ప్రస్తావించింది.

# తేదీ, సమయం చెప్తే బీజేపీ ఆఫీసుకి వస్తాం



కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రం ఏం చేసిందో రాష్ట్ర బీజేపీ నాయకులు చెప్పాలి

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఏం చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలి

ఈటల హాఫ్ బీజేపీ, హాఫ్ బీఆర్ఎస్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సీఎం నిజాయితీగా వివరించారు

రాష్ట్ర పెద్దగా సీఎం రేవంత్ రాష్ట్ర పరిస్థితిని ప్రజలకు వివరించడం మంచి నిర్ణయం

బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పిచ్చి కుక్కల్లాగ అరుస్తున్నారు

హరీష్, కేటీఆర్, ఈటల, బండి సంజయ్ బుద్ధితో మాట్లాడాలి

కేసీఆర్ చేసిన అప్పుకి కాంగ్రెస్ ప్రభుత్వం కడుతున్న వడ్డీ నెలకి 7వేల కోట్లు

చెప్పులపై చర్చ జరగాల్సిందే

చెప్పుల గురించి మాట్లాడగానే చెప్పుల మంత్రి బండి సంజయ్ ఉలిక్కిపడ్డారు

రెడ్డి ముఖ్యమంత్రి బీసీ కులగణన చేసారు

రేవంత్ కి మంచి పేరు వస్తుందన్న సమయంలో సన్నాసులు బయటకి వస్తున్నారు

రైతు భరోసాపై బండి సంజయ్ ముండ మోపినట్లు మాట్లాడుతున్నాడు

ఏపీలో మంత్రుల పేర్లు గుర్తు లేదు కానీ రాష్ట్రానికి నిధులు తెచ్చుకుంటున్నారు

ఏపీలోని కేంద్ర మంత్రులను చూస్తే సంతోషం అవుతోంది

బకాసురుడు బయటకి వచ్చి బస్సులు వద్దని కోట్లాడుతున్నట్లు చెప్తున్నాడు

రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలు బీఆర్ఎస్ నాయకులు

ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీని నిర్మించుకున్నారు

బీఆర్ఎస్ నాయకులు తెలంగాణను దోచుకున్న దొంగలు

హైడ్రాపై అనవసరంగా నిందలు వేస్తున్నారు

కవిత తీరు మారినట్టుంది

ఏం చేయలేకపోయాం, క్షమించండి అనేలాగా కవిత మాట్లాడుతోంది

ఉద్యోగ సంఘాల నాయకుల మాటలు ఉద్యోగులు వినకండి

కేసీఆర్ కి కాలు విరిగినా గుణం మారలేదు

లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ ని ఎందుకు ప్రశ్నించడం ప్రశ్నించడం లేదు

రేవంత్ ను తట్టుకొనే దమ్ము ధైర్యం ఎవరికీ లేదు

కేటీఆర్, హరీష్ రావు దిష్టి బొమ్మల్లాగా ఉండడం తప్పా ఏం చేయడం లేదు

# సీఎం ప్రజావాణి పని తీరు భేష్

**మా రాష్ట్రంలోనూ ఇదే తరహా పద్ధతి అమలుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం**

**బీహార్ గ్రూప్-1 అధికారుల బృందం**

**-సీఎం ప్రజావాణి గురించి వివరించిన ఇంచార్జ్ చిన్నారెడ్డి, దివ్య**




బీహార్ రాష్ట్ర గ్రూప్ -1 అధికారులు మంగళవారం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో " సీఎం ప్రజావాణి " ని సందర్శించారు. సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. ఈ కార్యక్రమం గురించి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గారు, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ గారు వారికి వివరించారు. సీఎం ప్రజావాణి పని తీరు పట్ల బీహార్ అధికారులు చాలా ఇంప్రెస్ అయ్యారు. సీఎం ప్రజావాణి అమలు బాగుందని, ఇలాంటి మంచి కార్యక్రమం ఏ రాష్ట్రంలోనూ లేదని బీహార్ గ్రూప్-1 అధికారుల బృందం అభిప్రాయపడింది. బీహార్ రాష్ట్రంలోనూ ఇదే తరహా పద్ధతులు అమలు చేసేందుకు అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సీఎం ప్రజావాణిలో నమోదయ్యే పిటిషన్స్ లో 68 శాతం పరిష్కారం అవుతున్నాయని, ప్రస్తుతం ఫస్ట్ క్లాస్ లో ఉన్న పరిష్కార శాతం రానున్న రోజుల్లో డిస్టింక్షన్ స్థాయికి చేరుకుంటుందని అన్నారు.

# దొంగను దొంగే అంటారు.. దొంగను దొంగలాగే చూస్తారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



హైదరాబాద్ మే 6 : నోట్ల కట్టలతో దొరికిపోయిన దొంగను దొంగే అంటారు.. దొంగను దొంగలాగే చూస్తారు రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అవమానపరిచేలా మాట్లాడిన రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.వ్యక్తిగతంగా ఎన్ని దూషణాలు, తిట్లైనా తింటాం.. అవమానాలు సహిస్తాం కానీ గత ఏడాదిన్నర కాలంగా మమ్మల్ని నోటికొచ్చిన బూతులు మాట్లాడినా చివరికి మా నాయకుడి చావును కోరుకుంటూ నికృష్టపు రోత మాటలు మాట్లాడినా మేం భరించాం. సహించాం. కోపాన్ని పంటి బిగువును దాచుకున్నాం. మమ్మల్ని ఎన్ని తిట్టినా పడుతాం కానీ.. వేల మంది త్యాగాలతో, దశాబ్దాల పోరాటల ఫలితంగా.. టీఎన్జీవోలు, బుద్ధిజీవుల నేతృత్వంలో రాజకీయ నాయకులు మేల్కొక ముందే.. విద్యార్థి సంఘాలు, కేసీఆర్ పోరాటం చేసి చివరకు తెలంగాణ సాధించారు. ఈ రాష్ట్ర భవిష్యత్‌కు ఒక శాపం పెట్టే విధంగా నిన్న సీఎం మాట్లాడిన దారుణమైన మాటలు ఎవైతే ఉన్నాయో.. వాటిపై కచ్చితంగా మాట్లాడాలని కేసీఆర్ ఆదేశించారని కేటీఆర్ తెలిపారు.కేసీఆర్ చెప్పిన ప్రతి మాట అక్షర సత్యమని ఇవాళ రుజువైంది..నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు చూస్తుంటే.. అత్యంత అసమర్థుడు, చేతగానివాడు, పనికిరాని దక్షత లేని పాలకుడు ఈదేశంలో ఇంకొకరు లేరని తేలిపోయింది. 420 హామీలతో అభయహస్తం పేరుతో ఇచ్చిన మేనిఫెస్టో ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం అని తేలిపోయింది. ఢిల్లీ పార్టీలను నమ్మితే 60 ఏండ్ల గోసపడ్డాం.. మళ్లీ ఆ పార్టీలను నమ్మితే మోసపోతాం అని చెప్పారు. ఆనాడు ఎన్నికల సమయంలో ఢిల్లీ పార్టీలన నమ్మితే ఆగమైతది అని కేసీఆర్ చెప్పిన ప్రతి మాట అక్షర సత్యమని ఇవాళ రుజువైంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఇవాళ తెలంగాణ చేతికి చిప్ప వచ్చే పరిస్థితి..

నన్నెవరూ నమ్ముతలేరు, అప్పు పుడతలేదు.. అపాయింట్‌మెంట్ దొరకట్లేదు. దొంగను చూసినట్టు చూస్తున్నారు.. అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంత దివాళ కోరుమాటలు ఏ రాజకీయ నాయకుడు కూడా మాట్లాడలేదు. నాకు పరిపాలన చేత కాదు అని రేవంత్ రెడ్డి చేతులెత్తేశారు. దొంగను దొంగలాగానే చూస్తారు. నోట్ల కట్టలతో దొరికిపోయిన దొంగను దొంగే అంటారు. మోసగాళ్లను దొంగలే అంటారు. దొంగ చేతికి కాంగ్రెస్ పార్టీ తాళాలు ఇచ్చింది. సరిగ్గా మూడేండ్ల క్రితం రాహుల్ గాంధీ వరంగల్‌కు వచ్చి రైతు డిక్లరేషన్ పేరిట 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు కింద రూ. 15 వేలకు పెంపు, కౌలురైతులకు రైతుబంధు, రైతుకూలీలకు న్యాయం చేస్తామని వ్యవసాయ డిక్లరేషన్‌లో చెప్పి మూడేండ్లు దాటింది. కానీ ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు కాలేదు. తప్పు చేసింది రాహుల్ గాంధీ.. దొంగచేతికి తాళాలు ఇచ్చి ఇవాళ తెలంగాణ చేతికి చిప్ప వచ్చే పరిస్థితి చేసింది రాహుల్ గాంధీనే. ఇందుకు ఆయనే బాధ్యుడు అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఎందుకు ఈ ఫ్రస్టేషన్..?

ఎందుకు ఈ ఫ్రస్టేషన్ అని మా నాయకులంతా కలిసి మాట్లాడుకుంటూ వచ్చాం.. అధికారంలోకి వస్తామని వారు అనుకోలేదు. అడ్డగోలు హామీలు ఇచ్చారు.. ఇవాళ ఏం చేయాలో తెలుస్తలేదు. మొత్తం నాశనం చేశారు. దొంగ ఇవాళ ప్రజల నుంచి తప్పించుకోవడానికి మార్గాలను వెతుకుతూ ఆ పద్ధతుల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నట్లు కనిపిస్తోందని కేటీఆర్ అన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎంపీ చామల ఆగ్రహం

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

వార్తా 2 లో

# ప్రపంచ 'మానవాభివృద్ధి సూచీ లో భారత్ పురోగతి

న్యూ డిల్లీ మే 6 :ప్రపంచ 'మానవాభివృద్ధి సూచీ 'లో భారత్ పురోగతి సాధించింది. 2023 ఏడాదికి సంబంధించి మొత్తం 193 దేశాల్లో భారత్‌కు 130వ స్థానం దక్కింది. అంతకుముందు ఏడాది అంటే 2022తో పోల్చుకుంటే మూడు స్థానాలు మెరుగుపడింది. 2022 ఏడాదికి సంబంధించిన మానవాభివృద్ధి సూచీలో భారత్ 133వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఏడాది మూడు స్థానాలు పురోగతి చెందింది.ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం కి సంబంధించిన మానవాభివృద్ధి సూచీ-2025 నివేదిక మంగళవారం విడుదలైంది. ఈ నివేదికలో 2023 ఏడాదికి సంబంధించిన డేటాను ప్రకటించారు. అదేవిధంగా లింగ అసమానత సూచీలో కూడా భారత్ వృద్ధిని నమోదు చేసింది. 2023లో మొత్తం 193 దేశాల్లో భారత్ 102వ స్థానంలో నిలిచింది. అంతకుముందు ఏడాది అంటే 2022లో 166 దేశాల్లో భారత్ 108వ స్థానం దక్కించుకుంది. అంటే ఈ ఏడాది ఆరు స్థానాలు మెరుగుపడింది.హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ %-% 2025 ప్రకారం భారతీయుల జీవిత కాలం కూడా మెరుగుపడింది. 2023లో భారత పౌరుడి సగటు జీవితకాలం 72 ఏళ్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాది అంటే 2022లో భారత పౌరుడి సగటు జీవితకాలం 71.7 ఏళ్లుగా ఉంది. ఇప్పటికే వరకు ఇచ్చిన నివేదికల్లో ఇదే అత్యధిక సగటు జీవితకాలమని యూఎన్‌డీపీ తెలిపింది. 1990లో భారత పౌరుడి సగటు జీవితకాలం అతితక్కువగా 58.6 ఏళ్లు ఉందని వెల్లడించింది.

ప్రజాబలం

07 మే 2025 బుధవారం

# యుద్ధాల నుండి అభివృద్ధికి..

వియత్నాం పేరు వినగానే, ఒక గొప్ప పోరాట చరిత్ర మన కళ్ల ముందు మెదులుతుంది. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు చూసిన, ఎంతో సహనాన్ని, త్యాగాన్ని నిలబెట్టుకున్న దేశం వియత్నాం. ఇటీవలే హెూచిమిన్ సిటీలో జరిగిన వియత్నాం పునరేకీకరణ యాభయ్యవ వార్షికోత్సవ కార్యక్రమానికి వియత్నాం ప్రభుత్వ ఆహ్వానంపై హాజరై వచ్చాను. అక్కడి అనుభవాలు, చరిత్ర, ప్రజల చైతన్యం నన్ను ఎంతో ప్రభావితం చేశాయి. వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి థులామ్ ను మన భారతీయ సంప్రదాయం ప్రకారం సత్కరించే అవకాశం కలిగింది. వలసల నుండి విజయవంతమైన ప్రజా పాలన దిశగా.. వియత్నాం చరిత్ర అనేది వలస పాలనలపై తిరుగుబాటు, స్వతంత్ర ఉద్యమాల విజయం, ప్రజా కేంద్రిత పాలన వికాసాన్ని చూపిస్తుంది. ఫ్రెంచ్ వలస పాలన నుంచి విముక్తి పొందిన తర్వాత కొరియా, అమెరికాలతో మానవ చరిత్రలో అత్యంత ఘోరమైన యుద్ధాలను ఎదుర్కొంది. అమెరికాతో యుద్ధంలో 30 లక్షల మంది చనిపోయారు. 20 లక్షల మంది గాయపడ్డారు. మూడు లక్షల మంది కనిపించకుండా పోయారు. అధునాతన యుద్ధ సామాగ్రి వున్న అమెరికాతో తలపడి 59 వేల మంది అమెరికన్ సైనికులను హతమార్చింది. ఇది వారి పోరాట శక్తికి నిదర్శనం. హెూచిమిన్ సిటీలోనికు కు చి జిల్లాలో, సుమారు 250 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భూగర్భ సొరంగాలు మానవ శక్తి ఎంత దృఢంగా ఉండగలదో చూపిస్తున్నాయి. ఇవి గెరిల్లా యుద్ధ కేంద్రాలుగా, ఆయుధ నిల్వలుగా, ఆసుపత్రులుగా, వంట గదులుగా, పొలిటికల్ మీటింగ్ రూం లాగా యుద్ధ కాలంలో ఉపయోగించేవారు. 1940లో మొదట ఫ్రెంచ్ వలస పాలనకు ప్రతిఘటనగా తవ్విన టన్నెళ్లు, అమెరికాతో యుద్ధంలో మరింతగా పెంచి ఉపయోగించారు. యుద్ధాలే కాదు, రసాయనాల పీడ కూడా యుద్ధంలో అమెరికా 'ఏజెంట్ ఆరంజ్' లాంటి రసాయనాలు వాడి వియత్నాంను గెలవాలనుకుంది. అయినా వియత్నాం వీరులు వాటిని ఎదుర్కొన్నారు. వీటి వల్ల 30 లక్షల మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడింది. క్యాన్సర్, జనన లోపాలు, శారీరక వైకల్యాలు యుద్ధం ముగిసిన తర్వాత పుట్టిన తరాలపై కూడా ప్రభావం చూపించాయి. 1986లో ప్రారంభించిన "డోయ్ మోయ్" ఆర్థిక సంస్కరణల ద్వారా, వియత్నాం కేంద్ర ప్రణాళిక విధానాల నుంచి మార్కెట్ ఆధారిత విధానాల వైపు సాగింది. అయితే, ప్రజల అవసరాలే కేంద్రబిందువుగా కొనసాగాయి. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కొత్త పుంతలు తొక్కి విజయవంతం కాగలిగింది. 1975 యుద్ధం తర్వాత వియత్నాం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 నాటికి 70 శాతం ప్రజలు పేదరికంలో జీవించేవారు. అటువంటి పరిస్థితిలో 1986లో 'డోరు మోరు' పేరుతో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆర్థిక సంస్కరణలు ప్రారంభించింది. ఫలితంగా పేదరికం 70 శాతం నుంచి 1.9 శాతానికి తగ్గింది. విదేశీ పెట్టుబడులకు అవకాశాలు ఇచ్చినప్పటికీ ప్రజల ప్రయోజనాలే కేంద్రంగా ఉంటున్నాయి. 1990 తర్వాత వియత్నాం జిడిపి ఏటా 6 శాతానికి పైగా పెరుగుతూనే ఉంది. 2024లో వియత్నాం జిడిపి 476.3 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది 2023లోని 5.05 శాతం వృద్ధితో పోలిస్తే 7.09 శాతం వృద్ధిని సూచిస్తుంది. ఎగుమతులు 14.3 శాతం పెరిగి 405.53 బిలియన్ డాలర్లకు చేరాయి, ఇది దేశ ఆర్థిక వృద్ధికి ముఖ్య కారణం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 9.4 శాతం పెరిగి 25.35 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసింది. ఇదంతా కమ్యూనిస్టు పాలనలో వియత్నాం సాధించిన అభివృద్ధి. వియత్నాంలో సైన్యానికి, యువతకు ప్రాధ్యాన్యత ఇస్తున్నట్లు కనబడింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఉత్తర, దక్షిణ వియత్నాంల ఏకీకరణ యాభయ్యవ వార్షికోత్సవంలో ఆర్మీ మేజర్ జనరల్ చాన్ నాక్ థు, యువత తరపున ఒక యువతి మాట్లాడారు. వియత్నాం విజయం సైనిక పరమైనదేగాక, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా విజయవంతమైన ప్రయోగం. ప్రజల చిత్తశుద్ధి, నాయకత్వ నిబద్ధత, గణనీయమైన యువత పాత్ర, భాగస్వామ్య పాలన వంటి అంశాలు, భారత్ వంటి దేశాలు నేర్చుకోవాల్సిన అంశాలు. పారదర్శకతతో కూడిన కమ్యూనిజం ప్రజల మద్దతుతో ఎలా విజయవంతం అవుతుందనడానికి వియత్నాం ఉదాహరణ. అంతిమంగా చెప్పాల్సిందేమంటే విజయం అనేది సాధన కాదు, అది ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే. ఈ ఉత్సవాలకు స్పెయిన్ నుండి వచ్చిన మహిళా ప్రతినిధి నా పక్కనే కూర్చుని వున్నపుడు 'ఇక్కడ ప్రతిపక్షం లేకుండా ప్రజల అసంతృప్తి వంటివి ఎలా ఉండవా?' అన్న చర్చ వచ్చింది. దానికి ఆమె తానే సమాధానమిస్తూ, 'ప్రజలను పాలనలో భాగస్వాములుగా చేసి వారికి అవసరమైనవి సమకూర్చగలిగితే వారిలో అసంతృప్తికి చోటుండదు. బహుళ పార్టీ వ్యవస్థతో వాళ్లకు పనీ లేదు' అని పేర్కొన్నారు. ఇది వియత్నాం విజయ రహస్యానికి అద్భుతమైన వ్యాఖ్యానం.

# గచ్చిబౌలిలో అక్రమంగా నిర్మించిన కొన్ని ఫుడ్ కోర్టుల కూల్చివేస్తున్న హైడ్రా




హైదరాబాద్, మే 6 హైదరాబాద్ నగరంలో హైడ్రా కూల్చివేతల పరంపర కొనసాగుతోంది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ ప్రాంతంలో ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఅవుట్?లోని అక్రమ కట్టడాలను నేలమట్టం చేసింది. లేఅవుట్?లో నివసిస్తున్న వారి ఫిర్యాదు మేరకు స్పందించిన హైడ్రా, ఈ ఉదయం రెండు బుల్డోజర్లతో సంధ్య కన్వెన్షన్ సెంటర్?పై విరుచుకుపడింది. సంధ్య కన్వెన్షన్ మినీ హాల్?తో పాటు, వంటగదులు, రెస్ట్?రూమ్?లను కూల్చివేసింది.

నిర్ధారించిన తర్వాతే కూల్చివేతలు : లేఅవుట్?ను ఆక్రమించి నిర్మించిన రేకుల ఫెన్సింగ్ తొలగించింది. జీప్లస్-2గా నిర్మించిన 3 రేకుల షెడ్లను నేలమట్టం చేసింది. లేఅవుట్? నామరూపాలు లేకుండా రోడ్లు, పార్క్?లను కలుపుతూ ఆక్రమించారని, అందులో తమ ప్లాట్లు కనిపించకుండా నిర్మాణాలు చేపట్టారని ప్లాట్ యజమానులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అక్రమ నిర్మాణంగా నిర్ధారించి సంధ్య కన్వెన్షన్ సెంటర్ నిర్మించిన అనధికారిక కట్టడాలను హైడ్రా నేలమట్టం చేసింది.

కబ్జాదారులతో హైడ్రా అధికారుల వాగ్వాదం హైదరాబాద్ నగర శివారు రాజేంద్రనగర్ మైలార్?దేవ్?పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇందిరాగాంధీ సొసైటీ ప్రధాన రహదారిపై వెలసిన అక్రమ ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. కబ్జాదారులకి, హైడ్రా అధికారుల మధ్య వాగ్వావాదం జరిగింది. కొంతమంది కబ్జాదారులపై స్థానిక పోలీస్? స్టేషన్?లో హైడ్రా అధికారులు కేసు నమోదు చేశారు.ఇందిరాగాంధీ సొసైటీ 50 సంవత్సరాల క్రితం ఏర్పడింది. దాంట్లో మొత్తం వందల ప్లాట్లు ఏర్పాటు చేశారు. గత 50 సంవత్సరాల నుంచి కూడా వివాదంగా మారిన రహదారికి హైడ్రా కూల్చివేతలతో విముక్తి కలిగింది. ఐదు సంవత్సరాల నుంచి ఈ వెంచర్?లో ప్లాట్ల యజమానులు ఇంటి నిర్మాణాలు చేపట్టారో అప్పటి నుంచి దారిలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

ఎన్నో ఏళ్ల తర్వాత విముక్తి : పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదంటూ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు తమకు విముక్తి కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైడ్రా అధికారులకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఎంపీ చామల ఆగ్రహం

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

కేటీఆర్ కి మెదడు దొబ్బింది

రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారు

కేటీఆర్ కి మెడ, కళ్ల నొప్పులు దెబ్బకే పోయాయి

ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు

సమ్మె చేయొద్దు.. రాష్ట్రము బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారు

గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కెసిఆర్ ఒక్క రోజు బయటికి రాలేదు

సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండు

రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదు

ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్ ను %మీూా% చేసిండు

ఉద్యోగ సంఘ నేతలు మాట్లాడకుండా చేసిండు

మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేసిండు

వస్తవా పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారు

ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరు

ప్రతి రోజు తప్పుడు ప్రచారమే చేశారు

తెలంగాణ లో బిల్లు లు రావడం లేదు.. అవన్నీ ఆ నాడు కెసిఆర్ పెట్టి పోయిండు

మిగులు రాష్ట్రము ఇస్తే అప్పుల రాష్ట్రము చేశారు

మీ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్ల పరిపాలన చేయకుండా చేశారు

తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలివి అనుకుంటున్నావా కేటీఆర్...?

మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాకలాలు ఉన్నాయా?

లక్ష 50 వేల కోట్లు అప్పు కట్టాము

మిస్ వరల్డ్ కి ఖర్చు 250 కోట్లు కాదు.. 27 కోట్లే

కేటీఆర్.. దోపిడీ లో భాగస్వామీ

తప్పుడు లెక్కలు చెప్పడం బావ్యం కాదు

మీరు దోచుకున్నత దేశంలో ఎవరూ దోచుకోలేదు

కేటీఆర్ కి శిగ్గు శరం లేదు

కాళేశ్వరం లో ఓ అధికారి జైలు కి వెళ్ళాడు

మీరు చెప్తేనే కరెక్ట్ అనేది దుర్మార్గపు ఆలోచన

ని పగటి కలలు నెరవేరవు

రేపటికి రేపు సీఎం కుర్చీలో కేటీఆర్ కూర్చోలేదు



మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేదు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిండు

రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా?

మ్యానిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్ కి లేదు

ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదు

రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు

కేటీఆర్ చెపిన 2000 ఎకరాలు తీసుకురావాలి

ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి

పిట్ట కథలు చెబుతుండు

చెల్లె ను బయటకు పంపాలి.. బావను పడుకోబెట్టాలి అని చూస్తుండు

సీఎం ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుండు

కెసిఆర్ చేపిందే చెప్పి వన్ మ్యాన్ షో చేసిండు

దెబ్బ తాకి మెదడు దొబ్బిన కేటీఆర్ మాటలు నమ్మొద్దు

బకాయిలు ప్రభుత్వం నెరవేర్చుతుంది

# నిజామాబాద్ జిల్లా భోదన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



పార్టీ సంస్థాగత నియామకాల కోసం Aicc, pcc ఆదేశాలు మేరకు, రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సూచనలతో.... నిజామాబాద్ జిల్లా, భోదన్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం.

ఈ సమావేశానికి భోదన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు, pcc పరిశీలకులు GCC చైర్మన్ కొట్నాక్ తిరుపతి గారు,%ణజజ% అధ్యక్షులు మోహన్ రెడ్డి గారు, కార్పొరేషన్ చైర్మన్లు తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ బాల్మూర్ వెంకట్ గారు..

పార్టీ అధిస్థానం ఆదేశాల మేరకు... వివిధ స్థాయిల్లో పదవుల నియామకం కోసం ఆశావహుల నుంచి జాబితాను, వివరాలను సేకరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నియోజవర్గ నాయకులు, బ్లాక్, మండల, గ్రామ శాఖల బాధ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు..

# రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించండి

## కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించండి

## ౧-దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా విధానాలను ఖచ్చితంగా పాటించాలని మరియు రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించాలని అధికారులు మరియు సిబ్బందికి సూచించారు. ఈరోజు,అనగా మే 6, 2025 న సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఎమ్ లు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాల భద్రతను నొక్కి చెబుతూ, రైలు కార్యకలాపాలలో సమన్వయాన్ని ఖచ్చితంగా పాటించాలని మరియు రైళ్లను నడుపుతున్నప్పుడు అన్ని భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైళ్లు మరియు రోడ్డు ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి జోన్ వ్యాప్తంగా లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా ప్రోటోకాల్‌లను ఖచ్చితంగా పాటించాలని ఆయన సిబ్బంది/అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాక్ భద్రత, విద్యుత్ మరియు సిగ్నలింగ్ అంశాలు మొదలైన వాటిపై కూడా ఆయన సమీక్షించారు మరియు పొగమంచు భద్రతా పరికరాల లభ్యతపై కూడా చర్చించారు. రైళ్లలో అగ్నిమాపక యంత్రాలను సరిగ్గా బిగించాలని మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులు అనుసరించాల్సిన భద్రతా సూచనలు/మార్గదర్శక బోర్డులు/పోస్టర్‌లను ప్రదర్శించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అరుణ్ కుమార్ జైన్ ఆర్‌యుబిల (రోడ్ అండర్ బ్రిడ్జిలు) వద్ద నీరు నిలిచే ప్రదేశాలను ప్రాధాన్యతపై గుర్తించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సమన్వయంతో నీరు నిలువకుండా చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ ట్రాక్ వెంట కంచె (ఫెన్సింగ్) పనుల పురోగతిపై చర్చిస్తూ అధికారులను పశువులు ట్రాక్‌లపైకి ప్రవేశించే సున్నిత ప్రదేశాలను గుర్తించి, పశువుల రాకను తగ్గించడానికి వెంటనే ఫెన్సింగ్ పనులను చేపట్టాలని ఆదేశించారు. పశువుల రన్‌ఓవర్‌లపై రైతులకు అవగాహన కల్పించాలని మరియు అవాంఛనీయ సంఘటనలను నివారించడానికి ట్రాక్ పెట్రోలింగ్‌ను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. తరువాత, జనరల్ మేనేజర్ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అన్ని స్టేషన్లలో జరుగుతున్న స్టేషన్ పునరాభివృద్ధి పనులను సమీక్షించాలని డివిజనల్ రైల్వేమేనేజర్లను ఆదేశించారు. ప్రయాణీకుల భద్రత చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో నిర్మాణ సమయంలో అన్ని భద్రతా చర్యలను ఖచ్చితంగా పాటించాలని మరియు భద్రతా నిబంధనలను పాటించడంలో రాజీ పడకూడదని ఆయన అధికారులను ఆదేశించారు. 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెనల నిర్మాణ నాణ్యతపై దృష్టి పెట్టాలని మరియు అవసరమైనచో మెరుగైన భద్రత కోసం అవసరమైన డిజైన్ అంశాన్ని సమీక్షించాలని కూడా ఆయన ఆదేశించారు.

# క్రీడలతో మానసిక చురుకుదనం..

మెదడు చురుకుగా పని చేయడానికి శారీరక ఆరోగ్యమే పునాది. శారీరక ఆరోగ్య సిద్ధికి ఏకైక మార్గం మైదాన క్రీడలు లేదా అథ్లెటిక్స్ క్రీడలు మాత్రమే అని తెలుసుకోవాలి. అందువల్లనే "సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ" అనే నినాదం వింటున్నాం. పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థినీవిద్యార్థులు, యువత దృష్టిని క్రీడల వైపు ఆకర్షించడంతో పాటు అత్యున్నత ప్రతిభ కనబర్చిన అథ్లెట్లను సన్మానించడం, అథ్లెటిక్ పోటీలు నిర్వహించం, అవగాహన పర్చడం లాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఏటా 07 మే రోజున "ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 1996లో ఇంటర్నేషనల్ అమెచూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ ప్రారంభించిన ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా పిల్లలు, యువతను క్రీడామైదానాల వైపు ఆకర్షించడమే ప్రధాన ధ్యేయంగా నేటికీ కొనసాగుతున్నది. చురుకైన మెదడుతో విద్యలో ఉన్నతి, మైదాన క్రీడలతో శారీరక ఆరోగ్యం కలుగుతుందని తెలుసుకొని నేటి పిల్లలు, యువత విద్య–అథ్లెటిక్స్‌ను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన రేపటి పౌరులుగా నిలబడతారు. అథ్లటిక్స్ క్రీడల్లో పరుగు, నడక, ఎగరడం, దునకడం, విసరడం, ఈదడం ఆధారిత పలు క్రీడలు వస్తాయి. అథ్లెటిక్స్‌లో పాల్గొనే పిల్లలు, యువ క్రీడాకారులకు దేహదారుఢ్యం, శారీరక చురుకుదనం, శరీర అవయవాల సమన్వయం, జట్టు స్ఫూర్తి, టీమ్ స్పిరిట్, గెలుపోటములను సమానంగా తీసుకునే తత్వం, సోదరభావం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక గుర్తింపు, సోషల్ స్కిల్స్, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆత్మవిశ్వాసం పెరగడం, ధైర్యంగా జీవితాన్ని విజయం వైపు నడవడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. క్రీడలకు దేశ సరిహద్దులు, భాషాబేధాలు, జాతి మత లింగ వివక్షలు లాంటివి ఉండవు. అథ్లెటిక్స్ ఓ విశ్వ భాష. ఇవి సరిహద్దులను చెరిపేస్తాయి. అందరికీ ఏకం చేస్తాయి. ప్రపంచ శాంతికి ఊతం ఇస్తాయి. పోటీతత్వాన్ని పెంచుతాయి. నిజాయితీగా ప్రవర్తించడం, ఓటమిని నవ్వుతూ ఒప్పుకోవడం, రేపటి గెలుపుకు పట్టుదల పెంచుకోవడం క్రీడాకారులకే స్వంతం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, విపరీత పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం లాంటి అతి ముఖ్యమైన వ్యక్తిగత ఎదుగుదలకు సంబంధించిన ప్రయోజనాలు కలుగుతాయని తల్లితండ్రులు గమనించాలి.

2025 ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవ శుభవేళ తల్లితండ్రులు, విద్యాలయ యాజమాన్యాలు కొన్ని కఠిన నిర్ణయాలను తీసుకొని అమలుకు నడుం బిగిద్దాం. నేటి అత్యాధునిక డిజిటల్ ఏఐ యుగపు పిల్లలు, యువత అంతా కలిసి ఐక్యతతో మార్కులు, ర్యాంకులు, వీడియో గేమ్స్, స్మార్ట్‌ఫోన్ మాధ్యమాల వెంట పరుగెత్తుతూనే ఉన్నారు. అమ్మనాన్నలతోనే మాట్లాడే కాసింత సమయం దొరకనంత బిజీగా ఉన్న పిల్లలకు మైదాన క్రీడల గుర్చి ఆలోచించే క్షణం తీరిక దొరకడం లేదు. ప్రేమగా అయ్యవ్వ వడ్డించిన భోజనాన్ని కదుపు నిండా తినడం, ఫ్యాన్ల కింద కాలం గడపడం, శారీరక కదలికలకు ఆస్కారం ఇవ్వకపోవడం, స్థూలకాయులుగా కుటుంబాలకు, దేశానికి భారం కావడం జరుగుతోంది. మన పిల్లలు మైదాన క్రీడల్లో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహిద్దాం. విద్యాలయాల్లో క్రీడా మైదానాలు పిల్లలతో కలకలలాడాలి. సరైన మైదానాలు లేని పాఠశాలలకు అనుమతులు ఇవ్వకూడదు. పాఠ్య ప్రణాళికలో క్రీడలకు ప్రాధాన్యం పెంచాలి. తూతూ మంత్రంగా కొన్ని యాజమాన్యాలు పిఈటిలను నియమించి చేతులు దులుపుకుంటూ, వారిని ఇతర విధులకు వాడుకోవడం ఆక్షేపణీయం. ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా క్రీడా పోటీలు, అథ్లెట్లను సన్మానించడం, మారథాన్స్, ర్యాలీలు, ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమ ప్రచారాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. శరీర కదలికలే రేపటి ఆరోగ్య గుళికలు. క్రీడలకు దూరమైతే బరువెక్కి దేశానికే భారం అవుతాం. కాలంతో పాటు వేగంగా కదులుదాం, అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా ఛేదిద్దాం.

# బ్రిటిషర్లకి విప్లవ బాణం అల్లూరి

విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ధి గాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశాడు. సీతారామరాజు జన్మదినం 1897 జూలై 4.. హేవళంబి నామ సంవత్సరం, ఆషాఢ మాసం, శుద్ధ పంచమి – 23 ఘడియల 30 విఘడియలు. (సాయంకాల 4 గంటలకు) మఖా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నం. వారి స్వగ్రామం ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు ,అయినా విజయనగరం దగ్గరి పాండ్రంగిలో తాతగారైన (మాతామహుడు) మందలపాటి శ్రీరామరాజు ఇంట రాజు జన్మించాడు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి.. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. రాజు కుటుంబం 1918 వరకు తునిలోనే ఉంది. ఆ కాలంలోనే చుట్టుపక్కలగల కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవాడు. ధారకొండ, కృష్ణదేవీ పేట మొదలైన ప్రాంతాలు ఈ సమయంలో చూసాడు. వత్స వాయి నీలాద్రిరాజు వద్ద జ్యోతి ష్యం, వాస్తు శాస్త్రం, హఠ యోగం, కవిత్వం నేర్చుకున్నాడు. సూరి అబ్బయ్యశాస్త్రి వద్ద సంస్కృతం, ఆయుర్వేదం నేర్చుకున్నాడు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పాడు. చిన్నప్పటినుండి సీతారామరాజులో దైవ భక్తి, నాయకత్వ లక్షణాలు, దాన గుణం అధికంగా ఉండేవి. నిత్యం దైవ పూజ చేసేవాడు. తుని సమీపంలో పెదతల్లి ఉన్న గోపాల పట్టణంలో సీతమ్మ కొండపై రామలింగేశ్వరాలయంలో కొంత కాలం తపస్సు చేశాడు.

1916 ఏప్రిల్ 26 న ఉత్తర భారతదేశ యాత్రకు బయలు దేరాడు. బెంగాలులో సురేంద్రనాథ బెనర్జీ వద్ద అతిథిగా కొన్నాళ్ళు ఉన్నాడు. తరువాత లక్నోలో జరిగిన కాంగ్రెసు మహాసభకు హాజరయ్యాడు. కాశీలో కొంతకాలం ఉండి సంస్కృత భాషను అధ్యయనం చేశాడు. ఈ యాత్రలో ఇంకా బరోడా, ఉజ్జయిని, అమృత్ సర్, హరిద్వార్, బదరీనాథ్, బ్రహ్మకపాలం మొదలైన ప్రదేశాలు చూసాడు. బ్రహ్మ కపాలంలో సన్యాసదీక్ష స్వీకరించి, యోగిగా తిరిగి వచ్చాడు. ఈ యాత్రలో అనేక భాషలు, విద్యలు కూడా అభ్యసించాడు. గృహవైద్య గ్రంథము, అశ్వ శాస్త్రము, గజ శాస్త్రము, మంత్ర పుష్పమాల, రసాయన ప్రక్రియలు వంటి విషయాల గ్రంథాలను స్వయంగా వ్రాసుకొని భద్రపరచుకొన్నాడు. అనేక యుద్ధ విద్యల్లోను, ఆయుర్వేద వైద్య విద్యలోను ప్రావీణ్యుడవటం చేత త్వరలోనే రాజు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. మన్యం ప్రజల కష్టాలను నివారించడానికి ప్రయత్నించేవాడు. ముహూర్తాలు పెట్టడం, రక్షరేకులు కట్టడం, మూలికా వైద్యం, చిట్కా వైద్యం, రామాయణ భారత భాగవత కథలు వినిపించడం చేసేవాడు. భక్తి చూపేవారు. 1918 ప్రాంతంలో కొంగసింగిలో ఒక మోదుగ చెట్టు క్రింద మండల దీక్ష నిర్వహించాడు. ఇతనికి అతీంద్రియ శక్తులున్నాయని ప్రజలు భావించేవారు. బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేసింది. ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారు. శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా జరుగుతూ ఉండేవి. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేది. పోడు వ్యవసాయం చేసుకుంటూ, అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవించే వారిపై బ్రిటీషువారు ఘోరమైన దురాగతాలు చేసేవారు. రక్షిత అటవీప్రాంతం పేరుతో పోడు కొరకు చెట్లను కొట్టడాన్ని నిషేధించింది ప్రభుత్వం. గిరిజనులకు జీవనాధారం లేకుండా చేసింది. అటవీ ఉత్పత్తుల సేకరణలో కూడా అడ్డంకులు సృష్టించింది. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కో వడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మైనాడు. చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యాదొర, కంకిపాటి ఎండు పడాలు, సంకోజి ముక్కడు, వేగిరాజు సత్యనారాయణ రాజు (అగ్గిరాజు), గోకిరి ఎర్రేసు, బొంకుల మోదిగాడు వంటి సాహస వీరులు 150 మంది దాకా ఆయన అజమాయిషీలో తయార య్యారట. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. ఆగష్టు 22న మన్యం విప్లవం ఆరంభమైంది.

చింతపల్లి, కృష్ణదేవు పేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, తదితర పోలీస్ స్టేషన్లను ముట్టడించి ఆయుధాలను తీసుకెళ్లారు.

ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు. 1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక ఏటి వద్ద కూర్చొని, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు. తల్లికి కూడా రాజు మరణ వార్తను తెలియజేయలేదు. మే 8 న రాజు దేహాన్ని ఫోటో తీయించిన తరువాత దహనం చేసారు. అతని చితా భస్మాన్ని సమీపంలో ఉన్న వరాహ నదిలో కలిపారు. ఆ విధంగా కేవలం 27 ఏళ్ళ వయసులోనే అల్లూరి సీతారామరాజు అమరవీరు డయ్యాడు. రామరాజు చనిపోయే ముందు రూథర్ ఫర్డ్ తో సాగిన సంభాషణ ఆయన వ్యక్తిత్వానికి దర్పణం పడుతుంది... నీలాంటి వీరుడు మా దేశంలో పుట్టి ఉంటే అని రూథర్‌ఫర్డ్ అన్న సందర్భంలో...."రూథర్‌ఫర్డ్.. పొరపాటున కూడా అలా ఊహించవద్దు. ఇది నా మాతృభూమి. ఇక్కడి మట్టి పవిత్రం, నీరు పవిత్రం, గాలి పవిత్రం. నదులు, కొండలు సమస్తం పవిత్రం. ఈ జన్మకే కాదు.. వేయి జన్మలకైనా ఈ పుణ్యభూమిలోనే పుడతాను. నా ప్రజల సముచ్ఛరణకే పాటుపడతాను". స్వరాజ్యం ఒకరిస్తే పుచ్చుకునే బిచ్చం కాదు. పోరాడి గెలుచుకునే హక్కు. రక్తమాంసాలు దారబోసి రక్షించుకోవాల్సిన వరం. నేను కోరేది సంపన్నులు, మేధావులు అనుభవించే స్వరాజ్యం కాదు. అట్టడుగున ఉన్న మనిషి కూడా స్వేచ్ఛా వాయువులు పీల్చే స్వరాజ్యం. ఎక్కడ భయానికి చావులేదో, ఎక్కడ ప్రతి మనిషి తల ఎత్తుకొని తిరగగలడో, ఎక్కడ ఒకరి కష్టాన్ని మరొకరు కొల్లగొట్టరో, ఏది ద్వేష అసూయలకు అతీతమైన సంఘమో అలాంటి సంఘాన్ని రామరాజ్యాన్ని నేను కోరు తున్నాను. నీ దుష్ట రాజ్యం నా జాతిని సర్వనాశనం చేసింది. ఆ కన్నీటి ప్రవాహాల్లో కరిగిన ఈ గుండె కరడుకట్టింది. మీ పాలనపై పగబట్టింది. రేగిన ఈ అగ్ని జ్వాల చల్లారదు. మీ అధికారం అంతమయ్యేంతవరకు, ఆఖరి తలప్రాణి ఈ గడ్డ వదలి పారిపోయేంత వరకు ఈ నిప్పుటేరులే, ఈ రక్త వర్షాలే, ఈ జీవన మరణ పోరాటమే..ఒక్క సీతారామరాజు చనిపోతే లక్షలాది సీతారామరాజులు ఉద్భవిస్తారు. ఒక్కొక్కడు ఒక్కొక్క విప్లవ వీరుడై విజృంభించి బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులు పెళ్లగిస్తారు. సీతారామరాజు ఒక వ్యక్తి కాదు.. సమూహాశక్తి, సంగ్రామ భేరి, స్వాతంత్ర్య నినాదం.

# విశ్వజనీయ విశ్వకవి రవీంద్రుడు

జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వ కవిగా ప్రపంచ వ్యాపిత గుర్తింపు పొందారు. వంగదేశంలో 1861 మే 7వ తేదీన శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జన్మించిన రవీంద్రనాథ్ ఠాగూర్ చిన్నతనం నుంచే సాహిత్యంపై మక్కువ పెంచుకున్నారు. ఇతరులకు భిన్నంగా, రవీంద్రుని బాల్యం గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవలిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవారు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి, ప్రకృతి సౌందర్యాన్ని చూచి ఆనందించే వారు. కథలంటే చెవి కోసు కొనేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగారు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో, ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ కుతూహల పడేవారు. రవీంద్రుడు పాఠశాలలో చదవడానికి ఇష్టపడక, ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు చేసి, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషు అభ్యసించేవారు. ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతిక శాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకొనేవారు. బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవారు. కాళిదాసు, షేక్స్పియర్ రచనలు ఇష్టపడి చదివారు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృభాష అభిమానం పెంచుకొన్నారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండుకు వెళ్లిన రవీంద్రుడు ప్రొఫెసర్ మార్లే ఉపన్యాసాలు విని, ఆంగ్ల సాహిత్యంపై మరింత అభిరుచి పెంచుకున్నారు. సాహితీవేత్తల ప్రసంగాలు విని వారితో సంభాషించి నాటకాలు, సంగీత కచేరీలకు హాజరై, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలను ఆకళింప జేసుకున్నారు. అక్కడ తన అనుభవాలను స్నేహితుడు భారతికి లేఖలుగా రాసేవారు. ఇంగ్లండులో ఉండగానే "భగ్న హృదయం" అనే కావ్యాన్ని విశ్వకవి రచించారు. విగ్గరేర్ స్వప్న బంగ, సంగీత ప్రభాత అనే భక్తి గీతాలను కూడా రాశారు. ఆయన రచనల్లో గీతాంజలి గొప్పది. బెంగాలీ భాషలో రచించిన భక్తి గీతాలను "గీతాంజలి" పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు. అనంతరం దీన్ని అనేక ప్రపంచ భాషలలోకి తర్జుమా చేశారు. ప్రపంచ సాహిత్యంలో ఇది ఓ గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశ నిస్పృహలు, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ గొప్పదనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. ఈ రచనకే 1913 సాహిత్యంలో "నోబెల్ బహుమతి" లభించింది. "విశ్వకవి" అనే బిరుదును సాధించి పెట్టింది. నోబెల్ పొందిన తొలి భారతీయుడి గానే కాదు ఆసియాలోనే తొలి వ్యక్తిగా రికార్డులకు ఎక్కారు. రవీంద్రుడు బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు, విమర్శలు ప్రచురించారు. ఆయన రచించిన సంధ్యాగీత కావ్యాన్ని కవులందరూ మెచ్చుకొనేవారు. వందేమాతరం గీతాన్ని రచించిన బంకించంద్ర ఛటర్జీ కూడా రవీంద్రుని ప్రశంసించారు.

రవీంద్రుడు కేవలం రచయితగానే కాదు, చిన్నారుల హృదయాలను వికసింపజేసే ప్రాచీన గురుకులాల తరహాలోనే "శాంతి నికేతన్"గా ప్రసిద్ధి గాంచిన "విశ్వభారతి విశ్వ విద్యాలయాన్ని" స్థాపించారు. అయిదుగురు విద్యార్థులతో ఆరంభించిన విశ్వభారతి క్రమంగా విస్తరించింది. ఉపాధ్యాయుల ఇళ్లలో విద్యార్థులు భోజనం చేసేవారు. ప్రాతఃకాలంలో నిద్ర లేచి కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శు భ్రంచేసి స్నానం చేయడం, ప్రార్థనలు చేయడం, నియమిత వేళలలో నిద్ర పోవడం వారి దినచర్య. ఆరోగ్యం, పరిశుభ్రత, వాక్కు శుద్ధి, పెద్దలను, గురువులను గౌరవించడం ఇక్కడ నేర్పేవారు. 1919లో కళాభవన్ ను స్థాపించి విద్యార్థులకు విభిన్న కళలను నేర్పించేవారు. గ్రామాభ్యుదయమే, దేశాభ్యుదయమని భావించిన రవీంద్రుడు, "శ్రీనికేతాన్ని నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. మొదట"వాల్మీకి ప్రతిభ" అనే నాటకాన్ని రచించిన విశ్వకవి,"తరువాత" అనే నాటకం రాశారు. రవీంద్రుడి కలం నుంచి జాలువారిన 'చిత్రాంగద నాటకం" ఆయనకు మంచి పేరు తెచ్చింది. "ప్రకృతి... ప్రతీక" అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచి పెట్టిన సన్యాసి కథను వర్ణించారు. రవీంద్రుడు "కచదేవయాని, విసర్జన, శరదోత్సవ్, ముక్తధార, నటర్పూజ" మొదలగు అనేక నాటకాలు రచించారు. మతాలు వేరైనా, పరస్పర స్నేహంతో కలిసి మెలిసి ఉండాలనే సాంఘిక ప్రయోజనం, సందేశ మిళితమైన 'గోరా' నవల రవీంద్రుని కీర్తిని మరింత ఇనుమడింప జేసింది. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలు ఉన్నవారు. హిందీ మేళాలో దేశభక్తి గీతాలను పాడారు. పృథ్వీరాజ్ పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించారు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్ ను నిర్బంధించి నపుడు, రవీంద్రుడు తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖ వహించారు. జాతీయ నిధికి విరాళాలు. వసూలు చేశారు. రవీంద్రనాథ ఠాగూర్ 1896లో – జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన "వందేమాతరాన్ని ఆలపించారు". రవీంద్రుడు వ్రాసిన 'జనగణమన 'ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం "జనగణమన"లో దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన'దే పైచేయి అయింది.

దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన జాతీయ గీతంగా, వందేమాతరం జాతీయ గేయంగా ప్రకటించారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూ ప్రకంపనలు.. పరుగులు తీసిన ప్రజలు..

కరీంనగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా భూప్రకంపనలు సంభవించాయి. సోమవారం సాయంత్రం జగిత్యాల, వేములవాడ, కరీంనగర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భూమి కంపించింది. ధర్మపురి, సిరిసిల్ల, సుల్తానాబాద్లోనూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.5గా భూకంప తీవ్రత నమోదైంది. దాదాపు ఐదు సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్రభయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి సైతం కదిలిపోవడంతో ఏ జరుగుతుందో అర్థంకాక భయంతో బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు నెలల వ్యవధిలో ఇలా భూమి కంపించడం రెండోసారి కావడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరి ముఖ్యంగా చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో కొన్ని సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి. అలాగే నిర్మల్ జిల్లాలోనూ పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నట్లు సమాచారం.

## సింహాచలం ఘటన.. ఏడుగురిపై వేటు

విశాఖపట్నం సింహాచలం ఆలయ గోడ కూలిన ఘటనలో ప్రభుత్వ చర్యలు ప్రారంభం అయ్యాయి. ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకుంది ప్రభుత్వం. ముగ్గురు సభ్యులు కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేవదాయ, పర్యాటక శాఖలకు చెందిన ఏడుగురిపై సస్పెన్షన్ వేటు వేసింది. కాంట్రాక్టర్ను బ్లాక్లిస్టులో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్టర్ సహ ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలకు ఆదేశం ఇచ్చింది. సింహాచలం ఆలయ ఈవో కే.సుబ్బారావు, ఈఈ శ్రీనివాసరాజు, ఏపీటీడీసీ ఈఈ రమణ, డిప్యూటీ ఈజూ కే.ఎస్.మూర్తి, ఏపీటీడీసీ డిప్యూటీ ఈఈ స్వామి, ఏపీటీడీసీ ఏఈ పి.మదన్, ఆలయం జేఈ కే.బాబ్జీపై సస్పెన్షన్ వేటు వేసింది.

# అమరావతి బాధ్యత ఆర్కేకే

విజయవాడ , మే 6,వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.అమరావతివిషయంలో ఎలా ముందుకు వెళ్లాలి అన్న దానిపై వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి మల్లగుల్లాలు పడుతున్నారు. తాను వ్యతిరేకించిన అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇది ఒక విధంగా జగన్మోహన్ రెడ్డికి ఎదురైన పెద్ద దెబ్బ. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేశారు. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చారు. అయితే ఈ విషయంలో ముందడుగు వేయలేకపోయారు. అమరావతిని నిర్వీర్యం చేశారని విమర్శను మూటగట్టుకున్నారు. ఇప్పుడు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో.. ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి అంతు పట్టడం లేదు. ఇటువంటి సమయంలో ఓ కీలక నేత సాయం తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.2014లో టిడిపి అధికారంలోకి వచ్చింది. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. అయితే అప్పట్లో జగన్మోహన్ రెడ్డి సైతం సమ్మతించారు. తాను వ్యతిరేకించినా అమరావతి రాజధానిగా ఎంపిక ఆగదని అంచనాకు వచ్చారు. అమరావతిని వ్యతిరేకిస్తే రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని జగన్ మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆ సమయంలో మంగళగిరి ఎమ్మెల్యే గా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి సేవలను వినియోగించుకున్నారు. అమరావతికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు రైతులు. కానీ అక్కడక్కడ కొంతమంది రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అటువంటి వారిని కూడా తీసుకొని ఆళ్ల రామకృష్ణారెడ్డి న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు చేయించేవారు. కోర్టు నుంచి వ్యతిరేక తీర్పులు వచ్చేవి. దీంతో దానిపై విస్తృతంగా ప్రచారం చేసేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. సోషల్ మీడియా వేదికగా విషం ప్రయత్నం చేసేది. అప్పట్లో ఇది రాజకీయంగా బాగా వర్కవుట్ అయ్యింది. అందుకే మరోసారి అదే ఫార్ములాను అనుసరించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.మొన్నటి ఎన్నికల్లో మంగళగిరినుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించారు జగన్మోహన్ రెడ్డి. బీసీ ప్రయోగం చేస్తూ కాండ్రు కమల అనే మహిళ నేతకు టికెట్ ఇచ్చారు. కానీ నారా లోకేష్ 90 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. కొద్ది రోజులకే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన మంగళగిరి నియోజకవర్గంలో ప్రచారం చేశారు కానీ.. వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేకపోయారు. అయితే ఇప్పుడు అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి కొత్త నిర్ణయం తీసుకున్నారు. తిరిగి ఆళ్ల రామకృష్ణారెడ్డికి వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించనున్నారు. ఈ మేరకు సూత్రప్రాయంగా నిర్ణయించుకున్న జగన్ ప్రకటనకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల పై విమర్శలు చేస్తున్నారు. అమరావతి నిర్మాణాన్ని ఆపలేకుండా పార్లమెంట్లో చట్టం చేయనున్నారు. అది జగన్మోహన్ రెడ్డికి కూడా తెలుసు. అందుకే అమరావతి నిర్మాణంలో అవినీతి, వైఫల్యాలను బయటకు తీసే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికిజగన్ అప్పగించినట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించి.. అమరావతి పై ఫుల్ ఫోకస్ పెట్టే బాధ్యతను ఆళ్ల రామకృష్ణారెడ్డికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే ఆళ్ల రామకృష్ణారెడ్డి అవసరం ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి ఏర్పడింది. అందుకే పిలిచి మరి బాధ్యతలు కట్టబెడుతున్నారు.

# మళ్లీ సిద్ధార్థ సంస్థలకే దేవాదాయ భూములు

## పని చేసిన కులం కార్డు

విజయవాడ, మే 6,ఏపీలో లీజుల మాటున అన్యాక్రాంతమవుతున్న దేవుడి ఆస్తుల్ని వాటి అనుభవదారులకే కట్టబెట్టేలా ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములు అన్యాక్రాంతమవుతున్నా ఆ శాఖ వాటిని కాపాడే ప్రయత్నాలు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. లీజుల్ని పొడిగిస్తే అవి ఎప్పటికీ దేవుళ్లకు దక్కవని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా ప్రభుత్వం ఖాతరు చేయడం లేదుఇటీవల విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థలకు దేవాదాయ శాఖ భూమి లీజును పొడిగించే అంశం వెలుగు చూసింది. నగరం నడిబొడ్డున వందల కోట్ల ఖరీదు చేసే దుర్గగుడి ఆలయ భూముల్ని నామమాత్రపు ధరతో 50ఏళ్ళ పాటు లీజుకు ఇచ్చే ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అడ్డుకున్నారు.

వ్యాప్తంగా దేవాదాయ శాఖకు ఉన్న భూములపై సమగ్రంగా సర్వే జరిపించడంతో పాటు కొత్త లీజుల్ని పొడిగించడానికి సర్వే చేపట్టాలని ఆదేశించినా ఫలితం లేకపోయింది. బెజవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి చెందిన విలువైన భూముల్ని లీజుకు ఇవ్వడానికి ఏకంగా నిబంధనల్ని సవరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. న్యాయపరమైన అభ్యంతరాలు తోసిపుచ్చి జారీ చేసిన జీవో చర్చనీయాంశంగా మారింది.ఏపీలో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న వేల ఎకరాల భూముల్లో విలువైన భూములన్నీ రాజకీయ నేతల సిఫార్సులతో కూడిన లీజుల్లోనే ఉన్నాయి. వీటిపై నామ మాత్రపు ఆదాయం మాత్రమే సమకూరుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 139 వివాదాస్పదం అవుతోంది. దేవాదాయ శాఖలో ప్రస్తుతం పూర్తి స్థాయి కమిషనర్ లేరు. ఐఏఎస్ అధికారులు విధులు నిర్వర్తించాల్సిన శాఖలో దుర్గగుడి ఈవోకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.ఈ క్రమంలో ఏప్రిల్ 17న దేవాదాయ శాఖ ఇంఛార్జి కమిషనర్ హోదాలో ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక సంస్థలు, దేవాదాయ సంస్థల స్థిరాస్తుల లైసెన్స్ నిబంధనలు 2003లో మార్పుల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఏపీలో ఛారిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థలకు భూముల్ని కేటాయించే విషయంలో నిబంధనల్ని సడలించాలని ఆ లేఖల పేర్కొన్నారు. ఇంఛార్జి కమిషనర్ లేఖపై ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించింది. ఏపీ దేవాదాయ శాఖ పరిధిలోని వ్యవసాయేతర భూముల లీజుల నిబంధనల్ని సడలిస్తూ జీవో జారీ చేశారు. దేవాదాయ భూముల లీజుల్లో ఉన్న నిబంధనల్లో మార్పులు చేసేలా సబ్ క్లాజ్‌లను చేర్చారు.దీని ప్రకారం ఏపీ ఛారిటబుల్ అండ్ హిందూ మత సంస్థల చట్టం 1987 సెక్షన్ 2(5) ప్రకారం గుర్తించిన ప్రముఖ సంస్థలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ, లాభాపేక్షరహితంగా సేవా కార్యక్రమాలను 20ఏళ్లకు పైబడి నిర్వహిస్తుంటే వారికి లీజుల్ని పొడిగించడం, బహిరంగ వేలం లేకుండానే భూముల్ని కేటాయించడం, నామమాత్రపు ధరకు భూముల్ని కేటాయిస్తారు. అయా సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలను సజావుగా కొనసాగించేందుకు ఈ నిబంధనలు చేరుస్తున్నట్టు జీవో దేవాదాయ శాఖ పేర్కొంది.దేవాదాయ శాఖ జారీ చేసిన జీవో నంబర్139 కొన్ని సంస్థలకు లబ్ది చేకూర్చడానికేనని అనుమానాలు ఉన్నాయి. విజయవాడలో ప్రముఖ విద్యా సంస్థ యాభై ఏళ్లుగా దుర్గగుడి భూముల్ని లీజుకు తీసుకుంది. మరో యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిని దేవాదాయ శాఖ లీగల్ విభాగం అభ్యంతరం వ్యక్తం చేసింది.వందేళ్లకు పైబడిలీజులో ఉంటే అయా సంస్థలకే యాజమాన్య హక్కులు లభిస్తాయని, దేవాదాయ శాఖ నష్టపోతుందని అభ్యంతరం వ్యక్తం చేసింది. లీజు ముగియడంతో వాటిని 7ఏళ్ల లోపు గడువుతోనే కొత్త లీజులు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. పాత లీజుల్ని రద్దు చేయకుండా కొనసాగించుకుంటూ వెళ్లడం భూములపై ప్రభుత్వమే యాజమాన్య హక్కుల్ని వదులుకున్నట్టు అవుతుందని హెచ్చరించారు.ఈ మేరకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ మధ్య లేఖలు నడిచినట్టు తెలుస్తోంది. అనూహ్యంగా కమిషనర్ నిబంధనల్లో సవరణలు చేయాలని కోరిన పదిహేను రోజుల్లోనే జీవో వెలువడటం వెనుక ఏం జరిగిందనేది ఆసక్తికరంగా మారింది.

# మూడేళ్ల ముందు టిక్కెట్లా...

అనంతపురం, మే 6, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థుల ఎంపికలో ప్రయోగాలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నారు. శింగనమల నియోజకవర్గంలో వైసీపీ ఎప్పుడూ స్ట్రాంగ్ గా ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో జగన్ అతి విశ్వాసంతో చేసిన ప్రయోగం వికటించింది. అది టీడీపీకి వరంగా మారింది. 2019 ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి జొన్నలగడ్డ పద్మావతి ఎన్నికయ్యారు. అయితే ఆమెకు 2024 టిక్కెట్ ఇవ్వడానికి నిరాకరించారు. శింగనమల నియోజకవర్గంలో వైసీపీ నేతల్లో తలెత్తిన విభేదాల కారణంగా జొన్నలగడ్డ పద్మావతిని పక్కన పెట్టాల్సి వచ్చింది. అదే సమయంలో 2024 ఎన్నికల్లో ఆమెను కాదని శింగనమల నియోజకవర్గం టిక్కెట్ ను వీరాంజనేయులుకు ఇచ్చారు. ఆయన టిప్పర్ డ్రైవర్ గా ఉన్నప్పటికీ జగన్ తన బొమ్మతో నైనా వీరాంజనేయులు గెలుస్తారన్న నమ్మకంతో టిక్కెట్ ఇచ్చారు. వీరాంజనేయులు టిప్పర్ డ్రైవర్ అని, చంద్రబాబు ఏ టిప్పర్ డ్రైవర్ కైనా ఇచ్చాడా? అంటూ రాష్ట్రమంతటా ఎన్నికల ప్రచారంలో జగన్ పెద్దయెత్తున ప్రచారం చేశారు. తాను పేదల పక్షపాతినని, పార్టీ కోసం కష్టపడిన వారికి టిక్కెట్లు ఇస్తామని, అదే సమయంలో అన్ని సామాజికవర్గాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా డబ్బును చూడనని, కేవలం చట్ట సభలకు తీసుకెళ్లి వారి గొంతును వినిపించడమే లక్ష్యమని బిల్డప్ ఇచ్చారు. అయితే వీరాంజనేయులు గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిపై వైసీపీ అభ్యర్థి ఎం. వీరాంజనేయులు దాదాపు ఆరువేల పై చిలుకు ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇప్పుడు వీరాంజనేయులు పార్టీ ని నియోజకవర్గంలో బలోపేతం చేయలేకపోతున్నారు. మరో పథకం జూన్ 12 గ్రాండ్ లాంచ్ శైలజానాథ్ కే టిక్కెట్... అయితే వీరాంజనేయులు స్థానంలో తిరిగి జొన్నలగడ్డ పద్మావతిని తీసుకువస్తారని భావించినా ఇప్పుడు కాంగ్రెస్ నుంచి సాకే శైలజానాథ్ పార్టీలో చేరడంతో ఆయనకు శింగనమల నియోజకవర్గం బాధ్యతలను అప్పగించారు. సాకే శైలజానాథ్ కు మంచి పేరు ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పనిచేశారు. ఆయనకంటూ సొంత వర్గం అంటూ ఉంది. అందుకే జొన్నలగడ్డను, వీరాంజనేయులును పక్కనపెట్టి వచ్చే ఎన్నికల్లో సాకే శైలజానాథ్ కు టిక్కెట్ హామీ జగన్ ఇచ్చేశారంటున్నారు. ఆయనైతే గెలుపు సులువవుతుందన్న నమ్మకంతో జగన్ శైలజానాథ్ కు పార్టీలో కూడా కీలక బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నారంటున్నారు. ఇక అనేక నియోజకవర్గాల్లో ప్రయోగాలకు దూరంగా ఉండాలని జగన్ డిసైడ్ అయినట్లు తెలిసింది. పాత నేతలతో పాటు నియోజకవర్గాల్లో క్యాడర్ తో టచ్ లో ఉన్న నేతలకు అక్కడే టిక్కెట్లు ఇవ్వాలన్న యోచనలో ఉన్నారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తన బొమ్మ పనిచేయదని భావించిన జగన్ నియోజకవర్గాల వారీగా ముందు నుంచే అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఎన్నికలకు మూడేళ్లకు ముందుగానే ప్రకటిస్తే జనంలోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయగలరన్న విశ్వాసంతో జగన్ ఉన్నారు. శింగనమల వంటి నియోజకవర్గాలు మాత్రమే కాకుండా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మారచిన వారిని కూడా వారి పాత స్థానాలకు పంపేయోచనలో జగన్ ఉన్నారని తెలిసింది.

# హడావిడి పనులే కారణం

## నివేదిక ఇచ్చిన త్రిసభ్య కమిటీ

విశాఖపట్టణం, మే 6, సింహాచలం అప్పన చందనోత్సవం సందర్భంగా జరిగిన ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. గత వారం సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చందనోత్సవం సందర్భంగా స్వామి వారి నిజరూప దర్శనం కోసం వచ్చిన భక్తులపై గోడ కూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.సింహాచలంలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఇరిగేషన్ ఇంజనీర్ చీఫ్ వెంకటేశ్వరరావు, ఐజీ ఆకే రవికృష్ణలతో కూడిన కమిటీ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.సింహాచలం దుర్ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు త్రిసభ్య కమిటీ ఛైర్మన్ , పురపాలక శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ నివేదికను సమర్పించారు. ఏప్రిల్ 30 తేదీన చందనోత్సవం రోజు సింహాచలంలో భారీ వర్షానికి గోడ కూలిన దుర్ఘటనలో 7గురు భక్తుల మృతి చెందారు. చందనోత్సవానికి ముందు మాస్టర్ ప్లాన్‌లో లేని గోడను ఆలయ అధికారులు నిర్మించారు.కొండ ప్రాంతంలో ఎలాంటి పైల్ ఫౌండేషన్ లేకుండా రెండు అడుగుల వెడల్పుతో 70 అడుగుల పొడవున గోడను నిర్మించారు. తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు, బురద చేరి బరువు కారణంగా గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది.గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హోల్స్ కూడా లేవని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

చందనోత్సవానికి వారం రోజుల ముందు ఈ గోడను హడావిడిగా నిర్మించినట్టు నివేదికలో వివరించారు.కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ లో భాగంగా గోడ నిర్మాణానికి హడావిడిగా అనుమతులిచ్చారని, దీనిపై ఎలాంటి డిజైన్లు లేవని వివరించారు. గోడ నిర్మాణానికి ఎలాంటి డిజైన్లు, కనీసం పునాది కూడా లేకుండా నిర్మించేశారని ప్రాథమిక నివేదికలో కమిషన్‌లో వివరించింది.గోడ పటిష్టత గురించి, భక్తుల భద్రత గురించి ఎలాంటి తనిఖీలు చేయలేదని కమిషన్ పేర్కొంది. విశాఖ సీపీ సహా వివిధ శాఖలకు చెందిన సాక్షుల నుంచి స్టేట్మెంట్లు నమోదు చేసిన త్రిసభ్య కమిటీ ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ సిబ్బంది, టూరిజం కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్ లక్ష్మణ రావులు ప్రమాదానికి బాధ్యులని వీరందరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.

మృతదేహాలపై బంగారం మాయం

విశాఖపట్నంలో సింహాచలం అప్పన్న దేవస్థానంలో చందనోత్సవం రోజు (ఏప్రిల్ 30న) గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి మృతదేహాలపై బంగారం కనిపించడం లేదనే ఆరోపణలు వచ్చాయి. వారి ఒంటిపై ఉండాల్సిన బంగారం కనిపించకుండా పోయిందని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో విశాఖపట్నం పోలీసులు స్పందించారు. సింహాచలం చందనోత్సవం లో గోడ కూలి మృతి చెందిన మృతదేహాల పై ఉన్న బంగారం పోయింది అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని.. చనిపోయిన వారి ఆభరణాలు తమ బంధువులు స్వయంగా అప్పగించినట్లు తెలిపారు.

తప్పుడు కథనాలు, సోషల్ మీడియా లో దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, పైలా వెంకటరత్నం, గుజ్జరి మహాలక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాలను సిమెంట్ రాళ్ల కింద నుంచి వెలికి తీసిన తర్వాత సింహాచలం ఘటన జరిగిన చోటి నుంచి అంబులెన్సుల్లో విశాఖపట్నంలోని ఐఉఊకు తరలించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2:30 గంటల కల్లా బంధువులకు అప్పగించారు. అయితే సింహాచలం ప్రమాదంలో చనిపోయిన పిళ్లా ఉమామహేశ్వరావు కుటుంబానికి చెందిన బంగారం మాయమైందని ప్రచారం జరిగింది. భారీగా బంగారం కనిపించడం లేదని ప్రచారం జరుగుతోంది. దీంతో పోలీసులు స్పందించారు.. బంగారం అంశంపై క్లారిటీ ఇచ్చారు.

# ఇక రియల్ పరుగులేనా

విజయవాడ, మే 6,ఆంధ్రుల రాజధాని అమరావతి పునః ప్రారంభ పనులు షురూ అయ్యాయి. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన పనులను తిరిగి పట్టాలెక్కించే పనిలో ఏపీ ప్రభుత్వం పడింది. ఇందులో భాగంగా అమరావతి పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఇందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీని ముఖ్య అతిథిగా ఆహ్వానించింది. భారీ సభా వేదికపై నుంచి కీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునరుద్ధరణ సహా రాష్ట్ర పరిధిలో రూ.58,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ మే 2వ తేదీన శంకుస్థాపన చేశారు. అంతేకాదు రాజధాని నిర్మాణానికి పూర్తి మద్దతు ఉంటుందని హామీనిచ్చారు. అమరావతి అంటే కేవలం ఒక నగరం మాత్రమే కాదని? ఒక శక్తి అంటూ వ్యాఖ్యానించారు.రాజధాని పనుల పునరుద్ధరణ పనుల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వర్గాల్లో మళ్లీ ఆశలు చిగురుస్తున్నాయి. గత ఐదేళ్లలో పూర్తిగా డీలాపడిపోయిన పరిస్థితి ఉండగా? ప్రస్తుతం పునర్ధరణ పనులు జరుగుతుండటంతో పెట్టుబడి పెట్టేందుకు చాలా మంది ఆసక్తి చూపే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం చర్యలు? డెవలపర్ల, ఇన్విస్టెర్లలో అత్మవిశ్వాసాన్ని పెంచే దిశగా ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు.అమరావతి నిర్మాణం పునఃప్రారంభంలో భాగంగా అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు, జ్యుడీషియల్ రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణంతో పాటు 5,200 కుటుంబాలకు ఇళ్ల భవనాలు సహా రూ.49,000 కోట్ల విలువైన 74 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరం కల సాకారమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి పనులు? ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వేగవంతం చేస్తాయని చెప్పారుకీలకమైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయడంతో ముఖ్యంగా అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం పునరుద్ధరణకు మంచి అవకాశాలు ఉన్నాయని క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బయన శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆరు నెలలుగా డెవలపర్లు, ఇన్వెస్టర్లలో సెంటిమెంట్లో సానుకూల మార్పును గమనించామని ఆయన చెప్పారు. ముఖ్యంగా అమరావతి పనులు పట్టాలెక్కడంతో పాటు ప్రభుత్వం తరపున క్రియాశీలక భాగస్వామ్యం ఉండటంతో రియల్ ఎస్టేట్ మార్కెట్ లో స్పష్టత, విశ్వాసం పుంజుకున్నాయని చెప్పారుఅమరావతిలో పెట్టుబడి పెట్టాలంటే అంతకుముందు ఇన్వెస్టర్లలో అనిశ్చితి నెలకొని ఉండేది. ఇన్వెస్టర్లకు తమ పెట్టుబడులు పెరుగుతాయన్న భరోసా ఉండాలి. గతంలో లేకుండేది. ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. పెట్టుబడిదారుల కార్యకలాపాలు పెరగడంతో వచ్చే ఆరు నెలల్లో భూముల ధరలు 15-20 శాతం పెరుగుతాయని ఆశించవచ్చు" అని శ్రీనివాసరావు తెలిపారు.హైదరాబాద్ కు చెందిన కు చెందిన హను రెడ్డి రియల్టర్ జీవీ జగదీష్ ప్రకారం?. "ఈ ప్రాంతంలో సగటు భూమి రేట్లు చదరపు గజానికి రూ .25,000 రూ .30,000 మధ్య ఉన్నాయి. నిర్మాణ ప్రాపర్టీ ధరలు చదరపు అడుగుకు రూ .4,000 వరకు ఉన్నాయి. స్థలాన్ని బట్టి భూముల ధరలు మారుతుంటాయి. శివార్లలోని వ్యవసాయ ప్లాట్ల ధర ఎకరానికి రూ.2-3 కోట్లుగా ఉంది. కీలకమైన గ్రోత్ కారిడార్ అయిన అమరావతి-గుంటూరు బెల్ట్ లో ప్రధాన భూమి ధర ఎకరాకు రూ.5-10 కోట్ల వరకు ఉంది" అని వివరించారు."ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడుల భవిష్యత్తు ప్రభుత్వ నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. అమరావతి కోసం ప్రభుత్వ సిద్ధం చేసిన రోడ్ మ్యాప్ ను స్థిరంగా అమలు చేస్తే పెట్టుబడి దారుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది" అని అభిప్రాయపడ్డారు.2014 లో రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని నిర్ణయించబడింది. యూకేకు చెందిన ప్రఖ్యాత సంస్థ ఫోస్టర్ అండ్ పార్టనర్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. విజయవాడ-గుంటూరు మధ్య 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సమగ్ర అభివృద్ధిని ప్రతిపాదించింది.

# 25 లక్షలకు బేరం కుదుర్చుకొని 2 లక్షలే ఇచ్చారు

## కత్తి పోటుకు ఓ రేటు...

## వీరయ్య చౌదరి హత్య కేసులో ట్విస్టులు

ఒంగోలు, మే 6, ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ నేత వీరయ్య చౌదరి హత్య కేసులో అనేక ట్విస్ట్ లు వెలుగు చూస్తున్నాయి. గత నెల 22వ తేదీన వీరయ్య చౌదరి హత్య జరిగినప్పటికీ ఇప్పటి వరకూ నిందితుల అరెస్ట్ అనేది అధికారికంగా జరగకపోవడంపై టీడీపీ నేతలు ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి వచ్చి ఆదేశాలు ఇచ్చినా ఈ నిర్లక్ష్యమేంటని ప్రశ్నిస్తున్నారు. అయితే నిందితులు చాలా తెలివిగా వ్యవహరించి ఏ మాత్రం ఆధారాలు లభించకుండా తప్పించుకు వెళ్లారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. కొందరు నిందితులు ఈ కేసులో వారంతట వారే పోలీసుల ఎదుట లొంగిపోయారని చెబుతున్నప్పటికీ ఇంకా అధికారికంగా పోలీసులు ప్రకటించలేదు. ఈ నెల 8వ తేదీన వీరయ్య చౌదరి పెద్ద కర్మ జరుగుతుందని, ఈ లోగానైనా అరెస్ట్ చేస్తారా? లేదా? అని సోషల్ మీడియాలో ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు హత్యకు సూత్ర ధారి ఎవరనేది తెలిసినా అతనని కూడా ఇంత వరకూ పట్టుకోక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దర్యాప్తు కొలిక్కి వస్తుందని పోలీసులు చెబుతున్నా ఆధారాలు లేకండా హడావిడిగా కేసును ముగించామని చెబితే అది రేపు న్యాయస్థానాల్లో నిలబడదని పోలీసు అధికారులు చెబుతున్నారు. అందుకోసమే వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితులకు కఠిన శిక్షలు పడేలా తాము విచారించి, అందుకు అవసరమైన ఆధారాలను సేకరిస్తున్నామని చెబుతున్నారు. మరొక వైపు వీరయ్య చౌదరి లో నిందితుల కోసం గాలిస్తున్న పోలీసు బృందాలను కూడా ఎప్పటికప్పుడు మారుస్తూ విషయాలు బయటకు పొక్కకుండా పోలీసు ఉన్నతాధికారుల చర్యలు తీసుకుంటున్నారు. లేకుంటే నిందితులు జాగ్రత్త పడతారని భావిస్తున్నారు. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో కీలక సూత్రధారి వినోద్ కు సురేష్ ఇరవై ఐదు లక్షల రూపాయలు చెల్లించడాని, అయితే సుపారీ గ్యాంగ్ కు మాత్రం వినోద్ ఇప్పటి వరకూ రెండు లక్షలు మాత్రమే చెల్లించారని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. మరో కీలకమైన నిందితుడు పరారీలో ఉన్నాడని, అతను దొరికితే కాని ఆధారాలతో పాటు వాంగ్మూలం కూడా లభించదనిచెబుతున్నారు. పోటు పోటుకు ఇంత మొత్తం చెల్లిస్తామని చెప్పడంతోనే వీరయ్య చౌదరిని దారుణంగా హత్య చేశారని తర్వాత సుపారీ గ్యాంగ్ కు రెండులక్షలతోనే సరిపెట్టారన్న వార్తలు వస్తున్నాయి. మరి పోలీసు అధికారులు అజ్ఞాతంలోకి వెళ్లిన నిందితులను బయటకు తీసుకు వచ్చి విచారణ చేస్తే తప్ప అసలు వాస్తవాలు బయటకు రావని అంటున్నారు.

# రెండు ప్రత్యేకతలతో మహానాడు

కడప, మే 6, తెలుగుదేశం పార్టీ( పెద్ద పండుగ మహానాడుకు రంగం సిద్ధం అయ్యింది. టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి పెద్ద పండుగగా నిలుస్తోంది మహానాడు. నందమూరి తారక రామారావు పుట్టిన రోజు నాడు? మూడు రోజులపాటు మహానాడు జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోంది. కోవిడ్ సమయంలో మాత్రం ఆన్లైన్ విధానంలో సైతం ఈ వేడుకను జరుపుకున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా.. లేకపోయినా మహానాడుకు అత్యంత ప్రాధాన్యమిస్తూ వచ్చారు. ఈ ఏడాది కడపలో మహానాడు నిర్వహణకు నిర్ణయించారు. అందుకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఊపుతో ఉన్న టిడిపి మహానాడు పండుగకు రెట్టింపు ఉత్సాహంతో సిద్ధమైంది.అయితే ఈసారి నిర్వహించే మహానాడుకు రెండు ప్రత్యేకతలు ఉన్నాయని టిడిపి నేతలు చెబుతున్నారు. పార్టీ అధినేత చంద్రబాబుకు 75 వసంతాలు పూర్తయిన నేపథ్యంలో జరుగుతున్న మహానాడు కావడం పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. మరోవైపు కూటమి సర్కార్కు బలమైన మద్దతు దక్కడం.. మరోసారి టిడిపి కూటమికి అవకాశం ఉంటుందన్న వార్తల నేపథ్యంలో.. మహానాడుకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. అందుకే చిరకాల ప్రత్యర్థి అయిన జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో మహానాడు ను ఘనంగా జరుపుకోవాలని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. టిడిపి చరిత్రలోనే కడపలో మహానాడు నిర్వహించడం ఇదే తొలిసారి. కడపలో సైతం టిడిపి కూటమి.. ఏడు స్థానాల్లో విజయం సాధించి తొలిసారిగా అక్కడ ఆధిపత్యం ప్రదర్శించింది.సాధారణంగా కడప అంటేనే వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి పెట్టని కోట. దశాబ్దాలుగా అక్కడ ఆ కుటుంబ హవా నడుస్తూ వస్తోంది. టిడిపి ఆవిర్భావ సమయంలో సైతం అక్కడ ఆ కుటుంబం సత్తా చాటింది. ఉమ్మడి ఏపీలో అన్ని జిల్లాలను టిడిపి శాసించింది. కానీ కడప విషయానికి వచ్చేసరికి మాత్రం అటువంటి పరిస్థితి ఉండేది కాదు. దానికి కారణం వైయస్ రాజశేఖర్ రెడ్డి. అందుకే ఇప్పుడు ఆ జిల్లా విషయంలో వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోకూడదని టిడిపి భావిస్తోంది. పట్టు బిగించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే ఆ జిల్లాలో మహానాడు నిర్వహిస్తోంది.ఈ నెల చివర్లో మూడు రోజులపాటు మహానాడు కడపలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లలో టిడిపి నేతలు నిమగ్నమయ్యారు. గతంలో జిల్లా నేతలకు ఆ బాధ్యతలు అప్పగించేవారు. కానీ ఈసారి అటువంటి పరిస్థితి లేకుండా రాష్ట్రస్థాయి నాయకులు పర్యవేక్షిస్తున్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రాంతాన్ని మహానాడు వేదికగా ఎంపిక చేశారు. రాయలసీమ నేతలంతా మహానాడు పై దృష్టిపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు కడప రానున్నారు. అయితే రాయలసీమలో భారీగా జన సమీకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అధికారంలో ఉండడంతో సునాయాసంగా ఏర్పాట్లు చేయగలుగుతున్నారు.

# వర్క్ ఫ్రమ్ బెంగళూరు...

విజయవాడ, మే 6, రాజకీయాలు చాలా దూకుడుగా ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ ప్రత్యర్థులపై ఒక రకమైన ముద్ర వేస్తుంటారు. ఈ ఎన్నికల్లో దారుణంగా దెబ్బతిన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పై కూటమి నేతలు ఇప్పుడు అదే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన జనాలతో మమేకం కావడం లేదని, జనాల సమస్యలు పట్టించుకోవడంలేదని, ఉంటే తాడేపల్లి ప్యాలెస్, లేకుంటే బెంగళూరు యలహంక ప్యాలెస్ అంటూ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి సైతం ఆ రెండు ప్యాలెస్ లను దాటి బయటకు వచ్చేందుకు ఇష్టపడడం లేదు. మొన్న ఆ మధ్యన గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అటు తరువాత కేసుల్లో ఇరుక్కున్న నేతల పరామర్శకు వెళ్లారు. అంతకుమించి బయటకు కనిపించడం లేదు.జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లోనే ఎక్కువగా ఉండేవారు. అటు హైదరాబాద్ కానీ.. ఇటు బెంగళూరు కానీ వెళ్లేవారు కాదు. ఏదో ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఆయన రాష్ట్రం దాటి వెళ్లేవారు. అలాగని ప్రజల్లోకి కూడా వచ్చేవారు కాదు. కానీ ఎన్నికలకు ముందు సంక్షేమ పథకాలకు సంబంధించి బటన్ నొక్కేందుకు మాత్రం జిల్లాల పర్యటనకు వచ్చేవారు. అంతకుమించి వచ్చిన సందర్భాలు కూడా చాలా తక్కువ. అప్పుడప్పుడు పులివెందుల వెళ్లేవారు. ఇడుపాలపాయను సందర్శించేవారు. కానీ ఇప్పుడు నెల రోజుల్లో 20 రోజులు బెంగళూరు ప్యాలెస్ లోనే గడుపుతున్నారు. హైదరాబాద్ ముఖం చూపడం లేదు. అక్కడ ఇంట్లో వైయస్ షర్మిల ఉండడంతో వెళ్లడానికి వీలు లేకుండా పోతుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.ప్రస్తుతం జగన్ ఎక్కువగా బెంగళూరులో ఉంటున్నారు. అక్కడ ఆయనకు సువిశాలమైన ప్యాలెస్ ఉన్న సంగతి తెలిసిందే. ఆయన ఎంతో ముచ్చట పడి కట్టుకున్నారు ఆ ప్యాలెస్ ను. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత బెంగళూరు ప్యాలెస్ కు వెళ్లి విడిది చేసేవారు జగన్మోహన్ రెడ్డి. అయితే అప్పట్లో కాంగ్రెస్ అగ్ర నేతలతో చర్చలు జరిపేందుకు ఆ ప్యాలెస్ కు ఎక్కువగా వెళ్లేవారని ప్రచారం నడిచింది. ఎన్ని రకాల విమర్శలు వచ్చినా ఇప్పుడు ఆ ప్యాలెస్ నుంచి తాడేపల్లికి రాకపోకలు సాగిస్తున్నారు. వారంలో నాలుగు రోజులు పాటు బెంగళూరులో ఉంటే.. మూడు రోజులపాటు తాడేపల్లి లో ఉంటున్నారు. మొన్న ఆ మధ్యన జిల్లాల పర్యటనకు సిద్ధమని ప్రకటించారు. కానీ ఆరు నెలలు అవుతున్న జిల్లాల పర్యటనకు సంబంధించి ఎటువంటి కార్యాచరణ ప్రారంభించలేదు.అయితే జగన్మోహన్ రెడ్డి పై కూటమి నేతలు గురిపెట్టారు. ఆయన విషయంలో కొత్త పేరును తెరపైకి తెచ్చారు. జగన్ 'వర్క్ ఫ్రం బెంగళూరు' అనే టైటిల్ ఇచ్చేశారు. రాష్ట్రంలో రైతుల దుస్థితి, సీఎం చంద్రబాబు పనితీరుపై ఇటీవల జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వర్క్ ఫ్రం బెంగళూరు అంటూ కామెంట్స్ చేశారు. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సైతం ఇదే కామెంట్లు చేశారు. వర్క్ ఫ్రం బెంగళూరు చేసే జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో పరిస్థితులు ఏం అర్థమవుతాయని వ్యాకరించారు. ఉంటే తాడేపల్లి, లేకపోతే బెంగళూరు.. ఇంతేగా జగన్ తీరు అని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లికి పరిమితమైన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు బెంగళూరులోనే ఉండిపోతుండడంపై.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సైతం ఆందోళన వ్యక్తం అవుతోంది.

# హైడ్రాకు స్వచ్ఛందంగా ఫిర్యాదులు
## ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ముందుకు వస్తున్న

హైదరాబాద్ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంతో హైడ్రాపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. దశాబ్దాల సమస్యలకు రోజుల్లో హైడ్రా పరిష్కారం చూపడంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, చెరువులు, నాలాల కబ్జాలను చూసి తమకెందుకులే అనుకోకుండా.. హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. రహదారిపై ఉన్న ఆటంకాలను వదిలేసి.. చుట్టు తిరిగి వెళ్లే వారు.. ఇప్పుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేసి రాజమార్గంలో ప్రయాణించాలని చూస్తున్నారు. సోమవారం హైడ్రా ప్రజావాణి ఫిర్యాదుల్లో బాధితుల కంటే సామాజిక కోణంలో ఆలోచించేవారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మొత్తం 54 ఫిర్యాదులు ప్రజావాణికి వచ్చాయి. ఫిర్యాదులను హైడ్రా ఫైర్ విభాగం అదనపు సంచాలకులు శ్రీ వర్ల. పాపయ్య గారు పరిశీలించారు. ఫిర్యాదు వెనుక ఉద్దేశాలను అడిగి తెలుసుకున్నారు. గూగుల్ మ్యాప్స్, సాటిలైట్ ఇమేజీలతో ఫిర్యాదులను పరిశీలించి తదుపరి చర్యలను సూచించారు.

# ఏసీబీ కేసులో రాజస్థాన్ ఎమ్మెల్యే

జైపూర్, మే 6, (న్యూస్ పల్స్) రాజస్తాన్ కు చెందిన ఎమ్మెల్యే ఒకరు మైనింగ్ యజమాని నుంచి లంచం తీసుకుంటూ దొరికిపోయారు.ఈ వ్యవహారం రాజస్థాన్ రాజకీయాల్లో కలకలం రేపుతోంది. జైకృష్ణ పటేల్ అనే ఎమ్మెల్యే తన క్వార్టర్స్ లో ఓ మైనింగ్ యజమాని నుంచి ఇరవై లక్షలు క్యాష్ తీసుకుంటూండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అ క్యాష్ ను.. ఎమ్మెల్యే గన్ మెన్ గా ఉన్న వ్యక్తి తీసుకున్నారు. జై కృష్ణ పటేల్ భారత్ ఆదివాసీ పార్టీకి చెందిన ఎమ్మెల్యే. ఇటీవల రాజస్థాన్ శాసనసభలో అక్రమ మైనింగ్ కు సంబంధించి కొన్ని ప్రశ్నలు వేశారు. ఆ ప్రశ్నలు వెనక్కి తీసుకోవడానికి , మళ్లీ ఆడగకుండా ఉండటానికి జైకృష్ణ పటేల్, ఒక మైన్ యజమాని నుండి మొత్తం 2.5 కోట్ల రూపాయల డీల్ మాట్లాడుకున్నాడు. మొదటి విడతగా 20 లక్షల రూపాయలు తీసుకున్నారు. ఈ లంచం లావాదేవీ జైపూర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగింది. ఎమ్మెల్యే గన్‌మ్యాన్ ఈ లావాదేవీలో మధ్యవర్తిగా వ్యవహరించి, 20 లక్షల రూపాయలను స్వీకరించారు. రాజస్థాన్ యాంటీ-కరప్షన్ బ్యూరో ఈ కేసులో జైకృష్ణ పటేల్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. డైరెక్టర్ జనరల్ రవి ప్రకాష్ మెహర్డా ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు.జై కృష్ణ పటేల్ లంచం అడుగుతున్నాడని మైనింగ్ యజమాని ఏసీబీకి ఫిర్యాదు చేశారు, ఎ ఈ ఫిర్యాదు ఆధారంగా, ఏసీబీ ఒక ట్రాప్ సెట్ చేసింది. బృందం, రవి ప్రకాష్ మెహర్డా నేతృత్వంలో, ఎమ్మెల్యేను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడానికి ఒక ఆపరేషన్ నిర్వహించింది. గన్‌మ్యాన్ ద్వారా 20 లక్షల రూపాయలు లంచం తీసుకున్న సమయంలో ఎమ్మెల్యేను అరెస్టు చేశారు. ఏసీబీకి బృందం లంచం డబ్బు, సంబంధిత డాక్యుమెంట్లు, మరియు ఇతర సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.బాగీదౌరా నియోజకవర్గం నుండి ఎన్నికైన భారత్ ఆదివాసీ పార్టీఎమ్మెల్యేరాజస్థాన్‌లో ఆదివాసీ ప్రాంతాలలో బలమైన ప్రభావం కలిగిన ప్రాంతీయ పార్టీ. ఈ ఘటన రాజస్థాన్‌లో రాజకీయ అవినీతిపై విస్తృతమైన చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో అవినీతి నిరోధక చర్యలకు ఒక సానుకూల సంకేతంగా కొంత మంది భావిస్తున్నారు, అయితే కొందరు దీనిని రాజకీయ ప్రతీకారంగా చూస్తున్నారు.రాజస్థాన్ చరిత్రలో ఒక ఎమ్మెల్యే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం ఇదే మొదటి సారి. – ఈ ఘటన రాజస్థాన్ శాసనసభలో మైనింగ్ సమస్యలు , రాజకీయ అవినీతిపై మరింత చర్చను జరగేలా చేయనుంది.

## ఆర్టీసీ డ్రైవర్ చంద్ర కుటుంబాన్ని ఆదుకుంటాం
## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి అన్నమయ్య జిల్లా రాయచోటి ఆర్టీసీ డ్రైవర్ చంద్ర మృతి పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. విధి నిర్వహణలో గుండెపోటుకు గురైన డ్రైవర్ చంద్ర మృతి బాధాకరమని అన్నారు. చంద్ర కుటుంబానికి సంతాపం తెలిపారు. డ్రైవర్ కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు

# -నేడు విప్లవ వీరుడు అల్లూరి వర్ధంతి



మన్యం ప్రజల హక్కుల కోసం, భారతమాత స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కునుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారు. 1924 మే 7న శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి. ఈ సందర్భంగా ఆ మహావీరుడిని ఒకసారి స్మరించుకుందాం...


అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించారు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి.. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పారు. సీతారామరాజు ప్రధాన అనుచరుడు, సేనాని గాం గంటందొర. ఈయనది నడింపాలెం గ్రామం.

గంటందొర, మిగిలిన అనుచరుల సాయంతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీశారు. 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై తొలిసారి దాడి చేశారు. 23వ తేదీన క్రిష్ణదేవీపేట పోలీస్ స్టేషన్, 24న తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌పై దాడిచేశారు. ఈ మూడు స్టేషన్లపై దాడి ద్వారా భారీగా ఆయుధాలను సేకరించుకొని విప్లవం ప్రారంభించారు. ఇక అక్కడి నుంచి వరసపెట్టి పోలీస్ స్టేషన్లపై దాడులు చేస్తూ బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు అల్లూరి. ఈ విప్లవాన్ని ఎలాగైనా అణచివేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం.. మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి చాలా మంది రాజు అనుచరులను చంపేసింది.

బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను కాల్చుకు తినడం మొదలుపెట్టింది. ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు. 1924 మే 7న విశాఖపట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన రాజు స్వయంగా లొంగిపోయారు. సీతారామరాజుపై పగతో రగిలిపోతున్న బ్రిటిష్ అధికారులు ఆయన్ని చింతచెట్టుకు కట్టి కాల్చిచంపారు. మే 8న రాజు అనుచరులు ఆయన భౌతికకాయాన్ని క్రిష్ణదేవీపేటకు తీసుకువచ్చి తాండవనది పక్కన దహన క్రియలు జరిపారు. సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మత్యాగం చేసిన 28 సంవత్సరాలకు ఆగస్టు 15, 1947న భారత ప్రజలకు లభించింది.

# భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్
# -నేడు ఆయన జయంతి

## భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్



వంగదేశంలో 1861 మే 7 వ తేదీన దేవేంద్రనాథ ఠాగూర్, శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా జన్మించాడు. ఠాగూర్ గానూ, రవీంద్రుని గాను ప్రసిద్ధుడైన ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి ఈయనే. రవీంద్రుడు కేవలం రచయితగానే ఉండిపోక, బాలల హృదయాలను వికసింపచేయటానికై ప్రాచీన మునుల గురుకులాల తరహాలోనే శాంతినికేతన్‌గా ప్రసిద్ధి గాంచిన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. అది అయిదుగురు విద్యార్థులతో మొదలై, క్రమంగా విస్తరించింది. చిన్న పిల్లలు ఉపాధ్యాయుల ఇళ్ళల్లో భోజనం చేసేవారు. ప్రాతఃకాలానే నిద్ర లేవడం, కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శు భ్రపరచుకొని స్నానం చేయడం, ప్రార్థన చేయటం, నియమిత వేళలలో నిద్ర పోవటం వారి దినచర్య. ఆరోగ్యం కాపాడుకోవటం, పరిశుభ్రత, సత్యాన్నే పలుకుట, కాలినడక, పెద్దలను, గురువులను గౌరవించటం వారికి నేర్పేవారు. 1919 లో కళా భవన్ ను ఆయన స్థాపించారు. ఇక్కడ విద్యారు&ధలు విభిన్న కళాలను నెర్చుకునెవారు.స్వాతంత్ర్య సాధన,జనగణమణరవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. హిందూ మేళాలో దేశభక్తి గీతాలను పాడాడు. పృథ్వీరాజు పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించాడు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్‌ను నిర్భంధించినపుడు రవీంద్రుడు తీవ్రంగా విమర్శించాడు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖపాత్ర వహించాడు. జాతీయ నిధికి విరాళాలు వసూలు చేశాడు. రవీంద్రనాథ టాగోర్ 1896 లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరాన్ని ఆలపించాడు. రవీంద్రుడు వ్రాసిన ' జనగణమణ ' ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం", "జనగణమన" లపై దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుధీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన' దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన ను జాతీయ గీతంగా వందేమాతరం ను జాతీయ గేయంగా ప్రకటించాడు. అదే సమయంలో రెండూ సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేసాడు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు రవీంద్రుడు మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురి అయ్యాడు. తీవ్రంగా వ్యాధితో బాధపడుతూ, చికిత్సకై కలకత్తా నగరానికి వెళ్లాడు. కానీ ప్రయోజనం లేకపోయింది. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతావేత్తగా టాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. గీతాంజలి', గోరా, ఘరే బైరే మొదలైన రచనలన్నీ సహజత్వం ఉట్టిపడేలా సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా వాడుక భాషలో, సరళమైన శబ్దాలతో ఉండేలా, దేశభక్తిని, విశ్వమానవ సౌభ్రాతత్వం చాటేలా రెండు గీతాలను భారతదేశం(జనగణమన), బంగ్లాదేశ్ (అమార సోనార్ బంగ్ల) జాతీయ గీతాలను రచించారు. ఈయన కేవలం గీత రచయిత మాత్రమే కాదు.. నాటక రచయిత, నాటక కర్త, వక్త, వ్యాఖ్యతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రసిద్ధి చెందాడు. వీటితో పాటు ప్రపంచ ప్రజలందరినీ ఉత్తేజపరిచే సందేశాన్నిచ్చిన విశ్వకవి మాతృభూమి, మానవ సంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ 1941వ సంవత్సరంలో ఆగస్టు 7వ తేదీన తుదిశ్వాస విడిచారు. రవీంద్రుని రచనలలో గీతాంజలి చాలా గొప్పది. ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూచి శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. రవీంద్రుని గీతాంజలిలో విస్తృతంగా జనప్రియమైన రచన, "ఎక్కడ మనస్సు నిర్భయంగావుంటుందో,ఎక్కడమానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో,ఎక్కడవిజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో,ఎక్కడ ప్రపంచం ముక్కముక్కలై ఇరుకైన గోడల మధ్య మ్రగ్గిపోవదో,ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాహిరిల్లుతవో,ఎక్కడా విరామమైన అన్వేషణ,పరిపూర్ణత వైపు చేతులుచాస్తుందో,ఎక్కడ పరిశుద్ధ జ్ఞానవాహిని మృతాంధ విశ్వాసపుటెడారిలో ఇంకిపోదో,తలపులో పనిలో నిత్య విశాల పథాలవైపు ఎక్కడ మనస్సు పయనిస్తుందో-ఆ స్వేచ్ఛాస్వర్గంలోకి, తండ్రీ! నా దేశాన్ని మేల్కాంచేట్టు అనుగ్రహించు. ఇది యిప్పటికి ఎప్పటికి ఓ మహా అద్భుత కావ్యం చరిత్రలో నిలిచిపోతుంది.

## రైతులకు అండగా నిలవాలి
## మిల్లర్లకు మంత్రి నాదెండ్ల సూచన

కాకినాడ ఆకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మిల్లర్లు, అధికారులను కోరారు. కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ, బిఆర్ అంబేత్కర్–కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల ప్రజాప్రతినిధులు,జాయింట్ కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి రైతుల నుండి రబీ ధాన్యం సేకరణలో ఎదురౌతున్న సమస్యలపై సమీక్షించి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నడూ లేని లేని రీతిలో గడచిన 9 నెలల్లో 49.45 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి 11,400 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లో జమచేయడం జరిగిందన్నారు. అకాల వర్షాల వల్ల రైతులకు నష్టపోకుండా తడిసి ధాన్యం అంతా కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం నిమ్ము 22 శాతం వరకూ ఉన్నా కొనుగోళు జరపాలని అధికారులకు ఆయన ఆదేశించారు. వర్షాల వల్ల ప్రభావితమైన పంటల ఎన్యూమరేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్లను అదేశించామని ఆయన తెలిపారు. రైతులతో పాటు మిల్లర్ల హితం కూడా ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని, రైతులకు అండగా నిలిచే ప్రభుత్వ కృషిలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని మంత్రి కోరారు.


## ఆ ఫోన్లకు వాట్సాప్ బంద్...

హైదరాబాద్, మే 6, ప్రస్తుత కాలంలో ప్రతి మొబైల్ లో వాట్సాప్ తప్పనిసరిగా ఉంటుంది. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ వాట్సఅప్ ద్వారా చాటింగ్ చేస్తూ ఉన్నారు. వినియోగదారులకు అనుగుణంగా వాట్సాప్ మాతృ సంస్థ అయినా మెటా ఎప్పటికప్పుడు ఈ యాప్ ను అప్డేట్ చేస్తూ ఉంటుంది. కొత్త కొత్త ఫీచర్లను పరిచయం చేస్తూ.. పాత వాటిలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తూ ఉంటుంది. అయితే తాజాగా వాట్సఅప్ విషయంలో మెటా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి కొన్ని ఫోన్లో మాత్రమే వాట్సఅప్ పనిచేయనుంది. మిగతా ఫోన్లో ఈ సేవలన నిలిపివేయనుంది.. వాట్సాప్ లేకుంటే జీవితమే నడవదు అన్నట్లుగా తయారైంది ప్రస్తుత రోజుల్లో. దాదాపు ప్రతి మొబైల్ లో వాట్సాప్ తప్పనిసరిగా ఉంటుంది. అయితే వాట్సాప్ లేకపోతే పరిస్థితి వేరుగా ఉండే అవకాశం ఉంది. కానీ మే ఐదు నుంచి కొన్ని ఫోన్లలో మాత్రమే వాట్సాప్ పని చేయనుంది. కన్నా ముందు ఐఓఎస్ వర్షన్ ఉన్న ఐ ఫోన్లో వాట్సఅప్ పనిచేయదు. అలాగే ఐ ఫోన్ ఫైవ్ ఎస్, ఐఫోన్ 6 వాటిల్లో కూడా ఈ యాప్ కొనసాగదు. కేవలం ఐవోఎస్ 12.5 నుంచి 12.7 వరకు మాత్రమే పనిచేయగలరు. ఆయా ఫోన్లో ఇప్పటికే వాట్సాప్ యాప్ ఉన్న వాటిల్లో మెసేజ్లు, ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ఎలాంటివి పనిచేయవు అని మెటా సంస్థ తెలిపింది.మెటా సంస్థ తీసుకున్న నిర్ణయంతో ఆండ్రాయిడ్ మొబైల్ కు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే ఈ ఫోన్లో వాట్సఅప్ కొనసాగుతుంది. అయితే ఐఫోన్ కంటే ఆండ్రాయిడ్ మొబైల్స్ లోనే ఎక్కువగా వాట్సాప్ ను వినియోగిస్తారు. అంతేకాదు విద్యార్థులకు సమాచారం నుంచి.. ఉద్యోగులు, వ్యాపారులు వాట్సాప్ తోనే కార్యకలాపాలు సాగిస్తూ ఉంటారు. ఒకప్పుడు కేవలం మెసేజ్ పంపించుకునేందుకు మాత్రమే ఉపయోగపడే వాట్సాప్.. ఇప్పుడు ఏకంగా డబ్బులు కూడా ట్రాన్స్ఫర్ చేసేందుకు ఉపయోగపడుతుంది. హెచ్డి ఫొటోస్ నుంచి క్వాలిటీ వీడియోలు పంపించేందుకు వాట్సాప్ సహకరిస్తుంది.వాట్సాప్ ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కొందరు సాంకేతిక నిపుణులు తెలుపుతున్నారు. ప్రైవసీ విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు. వాట్సాప్ మాతృ సంస్థ మెటా ప్రైవసీకి ప్రాధాన్యత ఇస్తూ ఉంటుంది. అయినా ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం అని సాంకేతిక నిపుణులు తెలుపుతున్నారు. ఎందుకంటే వాట్సాప్ లోనే నీటి కాలంలో సర్వ సమాచారం ఉంటుంది. కొన్ని పోలీస్ కేసుల్లో కూడా వాట్సాప్ చాటింగ్ ఉపయోగపడే అవకాశం ఉంది. అందువల్ల ఎలాంటి తప్పుడు పనులకు వాట్సఅప్పు ఉపయోగించవద్దని కొందరు తెలుపుతున్నారు. ఇదే సమయంలో తమ ఖాతాను ఎప్పటికప్పుడు కాపాడుకోవాలని పేర్కొంటున్నారు.

## మారిన ఆరు కులాల పేర్లు..

హైదరాబాద్, మే 6, తెలంగాణలోని బీసీ వర్గాల్లోని ఆరు కులాల పేర్లు త్వరలో మారనున్నాయి. కొన్నేళ్లుగా తమ కులాల పేర్లను దుర్వినియోగం చేస్తున్నారని, సినిమాల్లోనూ రాజకీయాల్లోనూ అభ్యంతరకరంగా వాడుతున్నారని ఆయా కులాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి డిమాండ్‌కు స్పందించిన తెలంగాణ బీసీ కమిషన్ పేరు మార్పునకు అంగీకరించింది.కొన్ని కులాల పేర్లను తిట్టు పదాలుగా వాడుతున్నారు. రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో, సినిమాల్లో అభ్యంతరకరరీతిలో ఉపయోగిస్తున్నారు. దీనిపై ఆయా కులాల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కులాలను అవమానిస్తున్నారని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడుతున్నారు. చులకన భావంతో తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లు మార్చాలని కోరుతూ కొన్ని కులాల ప్రతినిధులు ఏళ్లుగా పోరాడుతున్నారు. ఈ మేరకు వారు బీసీ కమిషన్‌కు విజ్ఞప్తులు కూడా చేశారు.ఈ నేపథ్యంలో బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై తెలంగాణ బీసీ కమిషన్ గతంలోనే ప్రజల నుండి అభ్యంతరాలు కోరింది. ఈ మేరకు ఒక నోటిఫికేషన్‌ను సైతం జారీ చేసింది. కొన్ని కులాల పేర్లను సమాజంలో చులకనగా ఉపయోగిస్తున్నారని.. వాటిని మార్చాలని బీసీ కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో తేలింది. పలువురు తమ అభ్యర్థనలను బీసీ కమిషన్ కార్యాలయంలో కూడా విన్నవించారు. కుల సంఘాల ప్రతినిధులతో బీసీ కమిషన్ ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపింది.పేరు మార్పులపై ఎవరికైనా అభ్యంతరాలున్నా లేదా ఇతర పర్యాయపదాలు సూచించాలనుకున్నా తెలియజేయవచ్చని కమిషన్ కోరింది. దొమ్మర, పిచ్చగుంట్ల, తమ్మలి, రజక, బుడబుక్కల, కుమ్మర, చిప్పోళ్లు, వీరముష్టి కులాల మార్పు కోసం వినతులు వచ్చాయి. వచ్చిన అభ్యంతరాలు, సూచనల ఆధారంగా కులాల పేర్ల మార్పునకు చర్యలు తీసుకునేందుకు బీసీ కమిషన్ సిద్ధమైంది. ఆరు కులాల పేర్లు మార్చేందుకు సిద్ధమైంది. దొమ్మర, పిట్చిగుంట్ల, తమ్మాలి, బుడబుక్కల, ఆరె క్షత్రియ, వీరముష్ఠి కులాల పేర్లు మార్చనున్నారు. ఈ మేరకు బీసీ కమిషన్‌కు ప్రతిపాదన రాగా.. త్వరలోనే గెజిట్ నోఫిటికేషన్ విడుదల చేయనున్నారు.కులం పేరు– కొత్త పేరుదొమ్మర కులస్తులు గాంద వంశీయగా, పిచ్చగుంట్ల స్థానంలో వంశరాజ్, తమ్మాలి కులంలో బ్రాహ్మణేతరులు, శూద్రులు పదాల తొలగింపు, బుడబుక్కల స్థానంలో శివ క్షత్రియ ఆరె క్షత్రియ స్థానంలో క్షత్రియ జోషి, వీరముష్ఠి స్థానంలో వీరభద్రీయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## గచ్చిబౌలిలో ఆక్రమణల తొలగింపు




హైదరాబాద్ మంగళవారం నాడు హైడ్రా గచ్చిబౌలిలో ఆక్రమణలను కూల్చివేసింది. సంధ్య కన్వెన్షన్ ప్రాంతంలోని ఫెర్టిలై జర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ సహకార సొసైటీ లే ఔట్ లో అక్రమ కట్టడాలను గుర్తించింది. లేఅవుట్ నామరూపాలు లేకుండా రోడ్స్, పార్క్లు ను కలుపుతూ పలు ఆక్రమణలు వెలిసాయి. అనుమతులు లేని కట్టడాలను హైడ్రా తొలగించింది. రోడ్డు లను ఆక్రమించి చేసిన నిర్మాణాలను చేపట్టారంటూ ఫిర్యాదులు అందాయి. లేఅవుట్లో మా ప్లాట్లు కనిపించకుండా నిర్మాణాలు చేపట్టారంటూ ప్లాట్ యజమానులు ఫిర్యాదులు చేసారు. సంధ్య కన్వెన్షన్ మినీ హాల్ తో పాటు , వంటగదులు, రెస్ట్ రూమ్ లను హైడ్రా తొలగించింది. లేఅవుట్ ను ఆక్రమించి నిర్మించిన రేకుల ఫెన్సింగ్ ను కూల్చివేసింది. జీ ప్లస్ 2 గా నిర్మించిన 3 ఐరన్ షడ్ లను తొలగించింది.

# ముప్పేట దాడికి రెడీ అవుతున్న భారత్

భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాల్లో మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. హోం మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఆదేశాల ప్రకారం మే 7, 2025న ప్రజా రక్షణ కోసం సమర్థవంతంగా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని ఆదేశించింది.హల్గామ్‌లో దాడి చేసిన వారి దాక్కున్న ప్రదేశాలు బయటపడ్డాయి. ఉగ్రవాదుల కోసం అన్వేషణ ఇప్పుడు 54 మార్గాలపై దృష్టి సారించింది. బైసరన్ లోయ నుండి 54 మార్గాలు వేర్వేరు దిశల్లో వెళ్తాయి. ఈ మార్గాల్లో కొన్ని దట్టమైన అడవులు, పర్వతాల వైపు పైకి వెళ్తాయి. మరికొన్ని మార్గాలు మైదానాలలో క్రిందికి వెళ్తాయి. ఈ మార్గాలు కాశ్మీర్‌లోని వివిధ ప్రాంతాలకు అనుసంధానించబడి ఉన్నాయిఈ అటవీ రహదారులలో సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కాశ్మీర్ పోలీసుల భారీ ఆపరేషన్ జరుగుతోంది. ఇప్పటికే చాలా మంది ఓవర్ గ్రౌండ్ వర్కర్లను అరెస్టు చేశారు. భద్రతా దళాలు వారిని శోధన కార్యకలాపాల కోసం అడవులకు తీసుకెళ్తున్నాయి. అనేక చోట్ల దాక్కున్న ప్రదేశాలు కూడా కనుగొన్నారు. కానీ చాలా కాలంగా వాటిలో ఎవరూ నివసించడంలేదు. మూలాల ప్రకారం, ఉగ్రవాదులు ప్రస్తుతం అడవిలోని ఒక రహస్య ప్రదేశంలో దాక్కున్నట్లు తెలుస్తోందిఇప్పటివరకు, కేవలం ముగ్గురు ఉగ్రవాదులు మాత్రమే పహల్గామ్ కాల్పుల్లో పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. మిగిలిన కొంతమంది ఉగ్రవాదులు వెనుక నుండి సహకరించినట్లు భావిస్తున్నారు. ఉగ్రవాద దాడికి ముందు, పర్యాటక ప్రదేశాలపై రెక్కీ నిర్వహించిన దుండగులు, అదును చూసి కాల్పులకు తెగబడినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. కాగా, పహల్గామ్‌లో వివిధ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడి వచ్చే వారే లక్ష్యంగా దాడికి పాల్పడ్డారు ఉగ్రవాదులు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో నిరాయుధులైన ప్రజలు లక్ష్యంగా చేసుకున్నారు.

ఆయుధాలు ధరించిన ఉగ్రవాదులు ప్రజలను వారి మతం గురించి అడిగిన తర్వాత చంపారు. ఈ దాడిలో, 26 మంది అమాయకులైన పర్యాటకులను పొట్టనబెట్టుకున్నారు. ఈ ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకుంది.దీంతో పాటు, ఉగ్రవాద నిర్మూలన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తోంది. గతంలో అరెస్టు చేసిన ఓవర్ గ్రౌండ్ వర్కర్లను ఎన్ ఐఎ విచారించి, ఆధారాలను సేకరిస్తోంది. ఇదిలావుంటే, ఇప్పటికే ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. టీఆర్ ఎఫ్ అనేది లష్కరే తోయిబా అనుబంధ సంస్థ. మరో వైపు జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి అనంతరం ఏర్పడిన ఉద్రిక్తల మధ్య భారత్ కు ప్రపంచదేశాల సపోర్టు లభిస్తోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పహల్గామ్ ఉగ్రవాద దాడిని "హీనమైన చర్య"గా కఠినంగా ఖండించారు. ఈ దాడి బాధ్యులైన వారిని శిక్షించి తీరాలని అన్నారు. వ్లాదిమిర్ పుతిన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సోమవారం ఫోన్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాద దాడిపై దర్యాప్తులో రష్యా, చైనా ప్రమేయం ఉండాలని పాకిస్తాన్ కోరుకుంది. అయితే అనూహ్యంగా రష్యా భారత్ కు మద్దతు పలికింది. ఫోన్ కాల్‌లో భారతదేశాన్ని సందర్శించాలని ప్రధాని మోడీ ఇచ్చిన ఆహ్వానాన్ని అధ్యక్షుడు పుతిన్ అంగీకరించారు.

ఈ విషయానని అధ్యక్ష అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. రష్యా, భారతదేశం మధ్య సంబంధాలు డైనమిక్‌గా అభివృద్ధి చెందుతున్నాయని ఇద్దరు నాయకులు నొక్కి చెప్పారని క్రెమ్లిన్ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్ అత్యవసర అభ్యర్థన తర్వాత జఔ భద్రతా మండలి సోమవారం రహస్య సంప్రదింపులు జరపనుంది. ఈ సమావేశం ఉద్రిక్తతలను తగ్గించడంలో సహాయపడుతుందని ప్రస్తుతంకి అధ్యక్షత వహిస్తున్న గ్రీస్ భావిస్తున్నారు ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తూనే, పెరుగుతున్న ప్రాంతీయ ఆందోళనలను, భారతదేశం ఆగ్రహాన్ని ఐక్యరాజ్య సమితి పరిగణనలోకి తీసుకోవాల్సింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి లష్కర్–ఎ–తోయిబాతో సంబంధం ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పొందినట్లు ప్రకటించింది. తర్వాత దీనిని ఖండించింది.

ఈ దాడి తర్వాత భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. భారత్ ఇండస్ వాటర్స్ ఒప్పందాన్ని రద్దు చేయడం, అట్టారీ సరిహద్దు వాణిజ్యాన్ని నిలిపివేయడం, మరియు దౌత్య సంబంధాలను తగ్గించడం వంటి చర్యలు తీసుకుంది. పాకిస్థాన్ ఈ ఉద్రిక్తతలను చర్చించడానికి ఒక అత్యవసర క్లోజ్డ్–డోర్ సమావేశాన్ని కోరింది భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు, ముఖ్యంగా పహల్గామ్ దాడి , దాని తర్వాత భారత్ తీసుకున్న చర్యలు, వీటిలో ఇండస్ వాటర్స్ ఒప్పందం రద్దు మరియు సరిహద్దు వాణిజ్య నిలిపివేత వంటివి చర్చకు వచ్చే అవకాశంఉంది. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు. చైనా, ఫ్రాన్స్, రష్యా, యూకే, యూఎస్ శాశ్వతసభ్య దేశాలు. పాకిస్థాన్ యూఎన్ రిప్రజెంటేటివ్ అసిమ్ ఇఫ్తికర్ అహ్మద్ పహల్గామ్ దాడిలో తమ ప్రమేయం లేదని ఖండిస్తూ, "తటస్థ దర్యాప్తు" కోసం పిలుపునిచ్చారు. భారత్ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ చైనా , పాకిస్థాన్ మినహా మిగిలిన భద్రతా మండలి సభ్య దేశాలతో సంప్రదింపులు జరిపారు. భారత్ పాకిస్థాన్ యూఎన్ వేదికను "ప్రచారం" కోసం దుర్వినియోగం చేస్తోందని ఆరోపించింది. భారత్ రష్యా, ఫ్రాన్స్, యూఎస్, యూకే, దక్షిణ కొరియా వంటి దేశాల నుండి మద్దతు కోరింది. ఎలాగోలా భారత్ తీసుకునే చర్యల నుంచి బయటపడాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తోంది.

# సినిమాలను వదలని ట్రంప్



న్యూయార్క్, మే 6, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయంతో వార్తల్లో నిలిచారు. విదేశాల్లో చిత్రీకరణ జరిగి అమెరికాలో విడుదలయ్యే సినిమాలపై 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయం హాలీవుడ్ చిత్ర పరిశ్రమను పునరుద్ధరించడంతోపాటు, అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతను కాపాడే లక్ష్యంతో తీసుకున్నట్లు ట్రంప్ తెలిపారు. అయితే, ఈ నిర్ణయం అమలు సాధ్యాసాధ్యాలు, హాలీవుడ్‌పై దీని ప్రభావం గురించి చర్చలు ఊపందుకున్నాయి.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో "అమెరికన్ సినిమా పరిశ్రమ చాలా వేగంగా క్షీణిస్తోంది. ఇతర దేశాలు ఆకర్షణీయమైన పన్ను మినహాయింపులు, ఆర్థిక ప్రోత్సాహకాలతో అమెరికన్ స్టూడియోలను, నిర్మాతలను తమ దేశాలకు ఆకర్షిస్తున్నాయి. ఇది జాతీయ భద్రతకు ముప్పు" అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విదేశాల్లో చిత్రీకరణ జరిగిన సినిమాలపై 100 శాతం సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (జూఖీ మరియు వాణిజ్య శాఖకు ఆదేశాలు జారీ చేశారు.

ట్రంప్ లక్ష్యం స్పష్టం: అమెరికా గడ్డపై సినిమా చిత్రీకరణను ప్రోత్సహించడం, హాలీవుడ్‌ను మళ్లీ బలోపేతం చేయడం. ఆయన జనవరిలో మెల్ గిబ్సన్, సిల్వెస్టర్ స్టాలోన్, జాన్ వోయిట్‌లను హాలీవుడ్‌కు "స్పెషల్ అంబాసిడర్స్"గా నియమించి, పరిశ్రమను పునరుద్ధరించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారుకొన్నేళ్లుగా కెనడా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, హంగేరీ వంటి దేశాలు ఆకర్షణీయమైన పన్ను రాయితీలు, ఆర్థిక సహాయంతో అమెరికన్ చిత్ర నిర్మాణ సంస్థలను ఆకర్షిస్తున్నాయి. ఉదాహరణకు, "అవతార్", "మిషన్ ఇంపాసిబుల్", "జేమ్స్ బాండ్" వంటి హాలీవుడ్ ఫ్రాంచైజీలు విదేశాల్లో చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఈ దేశాలు తక్కువ శ్రమ ఖర్చులు, ఆర్థిక ప్రోత్సాహకాలతో నిర్మాణ బడ్జెట్‌ను తగ్గించే అవకాశం కల్పిస్తున్నాయి.

లాస్ ఏంజిల్స్‌లో సినిమా నిర్మాణం గత దశాబ్దంలో సుమారు 40% తగ్గిందని ఫిల్మ్‌ఎల్‌ఏ నివేదిక తెలిపింది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ భారీ పన్ను రాయితీల పథకాన్ని ప్రతిపాదించారు. అయినప్పటికీ, విదేశీ ప్రోత్సాహకాల ప్రభావం హాలీవుడ్‌ను విదేశాలకు ఆకర్షిస్తూనే ఉందిసినిమాలు భౌతిక వస్తువు లాగా కాకుండా, మేధో సంపత్తిగా గుర్తించబడే సేవలపై సుంకాలు విధించడం సాంకేతికంగా సంక్లిష్టమైన అంశం. ప్రస్తుతం సేవలపై సుంకాలు విధించే నియమం లేదు, మరియు 2026 వరకు డిజిటల్ వస్తువులపై వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిషేధం ఉంది. అంతేకాక, చాలా హాలీవుడ్ చిత్రాలు అమెరికాలో కొంత భాగం, విదేశాల్లో కొంత భాగం చిత్రీకరణ జరుపుకుంటాయి. ఈ పరిస్థితిలో ఏ సినిమాపై సుంకం విధించాలి, ఎలా అమలు చేయాలి అనే విషయంలో స్పష్టత లేదుఅంతేకాక, ఈ సుంకాలు విధించడం వల్ల ఇతర దేశాలు ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉంది. ఉదాహరణకు, చైనా ఇప్పటికే హాలీవుడ్ చిత్రాల విడుదలపై పరిమితులు విధించింది. ఇతర దేశాలు కూడా అమెరికన్ చిత్రాలపై సుంకాలు విధిస్తే, అంతర్జాతీయ బాక్సాఫీస్ ఆదాయం తగ్గే ప్రమాదం ఉంది, ఇది హాలీవుడ్ స్టూడియోలకు పెద్ద దెబ్బ.ట్రంప్ నిర్ణయం హాలీవుడ్‌ను బలోపేతం చేయడానికి బదులు, నష్టం కలిగించే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. డిస్నీ, పారామౌంట్, వార్నర్ బ్రోస్ వంటి స్టూడియోలు కరోనా మహమ్మారి, 2023 హాలీవుడ్ సమ్మెల దెబ్బ నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదు. అంతర్జాతీయ చిత్రీకరణ స్థలాలు తక్కువ ఖర్చుతో నాణ్యమైన నిర్మాణాన్ని అందిస్తాయి, ఇది స్టూడియోలకు ఆర్థికంగా లాభదాయకం.

ఉదాహరణకు, "అవతార్: ఫైర్ అండ్ యాష్" న్యూజిలాండ్‌లో, "అవెంజర్స్: డూమ్స్‌డే" లండన్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నాయి. ఈ చిత్రాలపై సుంకాలు విధిస్తే, నిర్మాణ ఖర్చులు పెరిగి, టికెట్ ధరలు పెరిగే అవకాశం ఉంది, ఇది ప్రేక్షకులపై భారం పడుతుంది.

ట్రంప్ విదేశీ చిత్రాలను "ప్రచారం"గా, "జాతీయ భద్రతకు ముప్పు"గా పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. విదేశీ చిత్రాలు సాంస్కృతిక ప్రభావాన్ని చూపుతాయని, అమెరికన్ విలువలను బలహీనపరుస్తాయని ఆయన వాదిస్తున్నారు. అయితే, అమెరికన్ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా సాంస్కృతిక ఆధిపత్యాన్ని కలిగి ఉన్నాయని, హాలీవుడ్ ప్రపంచ మార్కెట్‌లో ఆధిపత్యం వహిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. 2024లో హాలీవుడ్ స్టూడియోలు ప్రపంచవ్యాప్తంగా \$30 బిలియన్ల ఆదాయాన్ని ఆర్జించాయి.

సెంటర్ ఫర్ స్ట్రాటెజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన విలియం రీన్ష్, ఈ వాదనను "అసమంజసం"గా అభివర్ణించారు. సినిమాలను జాతీయ భద్రతతో ముడిపెట్టడం న్యాయపరంగా సమర్థించడం కష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.ట్రంప్ ప్రకటనతో హాలీవుడ్ స్టూడియోలు ఆందోళనలో ఉన్నాయి. సుంకాలు అమలైతే, విదేశీ చిత్రీకరణలపై ఆధారపడే పెద్ద బడ్జెట్ చిత్రాలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటాయి. ఇప్పటికే చిత్రీకరణలో ఉన్న "డూన్: మెస్సీయా", "ది ఒడిస్సీ" వంటి చిత్రాలకు ఈ సుంకాలు వర్తిస్తాయా అనే సందేహం నెలకొంది. స్టూడియో ఎగ్జిక్యూటివ్‌లు ఈ నిర్ణయం గురించి స్పష్టత కోసం అత్యవసర సమావేశాలు నిర్వహిస్తున్నారుఈ సుంకాలు అమెరికన్ చిత్రాల అంతర్జాతీయ విడుదలను కూడా ప్రభావితం చేయవచ్చు. కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అమెరికన్ చిత్రాలకు విదేశీ పంపిణీ ఒప్పందాలు దెబ్బతినే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఓవైపు గర్జిస్తున్న మేఘం.. మరోవైపు కంపిస్తున్న భూమి

హైదరాబాద్, మే 6, తెలంగాణలో రోజున ఆందోళనకర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మేఘుడు గర్జిస్తుండగా.. మరోవైపు భూమి కంపిస్తూ జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మధ్యాహ్నం వరకు భానుడు నిప్పుల వర్షం కురించగా.. సాయంత్రం సమయంలో ఇక ఇప్పుడు నా వంతు అన్నట్టుగా ఈదురుగాలులను వెంటేసుకుని వరుణుడు ఎంట్రీ ఇచ్చాడు. ఉరుములు మెరుపులతో వరుణుడికి మేఘుడు గట్టిగానే ఎలివేషన్ ఇచ్చాడు. అంతేనా.. భానుడు నిప్పుల వర్షం కురిస్తుంటే.. నేను కేవలం వాన కురిపిస్తే ఎలా అనుకున్నాడో ఏమో.. వడగండ్ల వానతో విరుచుకుపడ్డాడు వరుణుడు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో భూప్రకంపనలు జనాలను మరింత భయాందోళనలకు గురి చేశాడు. భూప్రకంపనలతో ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారుహైదరాబాద్ నగరంతో పాటు కరీంనగర్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా కరీంనగర్ నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో సుమారు 3 గంటల ప్రాంతంలో ఈదురుగాలులతో మొదలైన వర్షం.. మెల్లగా ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్లుగా మారి బీభత్సం సృష్టించింది. గంటల తరబడి వర్షం కురుస్తూనే ఉండటంతో.. జనాలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వర్షానికి తోడు బలమైన ఈదురుగాలులు వీయటంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది.అక్కడక్కడ పిడుగులు కూడా పడినట్టు సమాచారం. అటు వర్షం తగ్గక.. ఇటు కరెంట్ లేక.. జనాలు ఇక్కట్లు పడ్డారు. కుమురం భీం జిల్లా కేంద్రంలోనూ భారీ వర్షం కురిసింది.ఇక.. హైదరాబాద్‌లో వాతావరణం అనూహ్యంగా మారిపోయింది. మధ్యాహ్నం భగభగమండిన ఎండ ఒక్కసారిగా చల్లబడి, ఆకాశం నల్లగా కమ్ముకుంది. ఆ తర్వాత మిన్ను విరిగి మీద పడ్డట్టుగా భీకరమైన ఉరుములు, మెరుపులతో వర్షం మొదలైంది.సికింద్రాబాద్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అబిడ్స్, కోఠి, బషీర్ బాగ్, పంజాగుట్ట, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్ తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. కుండపోత వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సరిగ్గా ఆఫీసుల నుంచి ఉద్యోగులు ఇళ్లకు వెళ్లే సమయం కావటంతో.. తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది

# నాల్గవ ఆర్థిక వ్యవస్థగా భారత్

న్యూఢిల్లీ, మే 6, (న్యూస్ పల్స్) భారతదేశం 2025లో జపాన్‌ను వెనుకబెట్టి ప్రపంచంలో నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి తన తాజా వరల్డ్ ఎకనామిక్స్‌అవుట్ లుక్ పేరిట నివేదికలో ఈ వాదనను చేసింది. అంచనాల ప్రకారం, భారతదేశం నామినల్ జీడీపీ 2025లో 4.187 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది, ఇది జపాన్ అంచనా వేసిన 4.186 ట్రిలియన్ డాలర్ల జీడీపీ కంటే కొంచెం ఎక్కువ. అంటే ఒక టఫ్ కాంపిటీషన్‌లో భారతదేశం ఇప్పుడు జపాన్‌ను అధిగమిస్తుంది.2024 వరకు భారతదేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది, కానీ ఎఓఈ ప్రకారం 2025లో భారతదేశం జపాన్‌ను అధిగమించి నాలుగో స్థానానికి చేరుకుంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే భారతదేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు ఇక్కడతో ఆగదు, నివేదిక 2028 నాటికి భారతదేశం జర్మనీని కూడా వెనుకబెట్టి మూడోస్థానంలోని చేరుకుంటుంది. దీంతో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని చెబుతోంది. భారతదేశం 2027 నాటికి 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. నివేదిక 2028 నాటికి భారతదేశం జీడీపీ 5.58 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, అదే సమయంలో జర్మనీ జీడీపీ 5.25 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని చెబుతోంది.2025 టాప్ 10 ప్రపంచ ఆర్థిక వ్యవస్థల జాబితాలో భారతదేశం నాలుగో స్థానంలో ఉంటుంది, దీనివల్ల దాని ఆర్థిక స్థాయి మరింత బలపడుతుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక ప్రకారం, అమెరికా 30.5 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో మొదటి స్థానంలో ఉంటుంది, అయితే చైనా 19.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో రెండో స్థానంలో ఉంటుంది. జర్మనీ మూడో స్థానంలో ఉంటుంది, దీని అంచనా వేసిన జీడీపీ 4.74 ట్రిలియన్ డాలర్లు. ఆ తరువాత నాలుగవ స్థానంలో భారతదేశం ఉంటుంది, ఇప్పుడు అంచనా ప్రకారం ఆర్థిక వ్యవస్థ 4.18 ట్రిలియన్ డాలర్లుగా ఉంది.భారతదేశం కంటే కొంచెం వెనుకబడి జపాన్ ఉంటుంది, దీని జీడీపీ 4.18 ట్రిలియన్లు అవుతుంది కానీ ఇది భారతదేశం కంటే కొంచెం తక్కువగా ఉంటుంది. ఆ తరువాత యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) 3.83 ట్రిలియన్లతో ఆరవ స్థానంలో, ఫ్రాన్స్ 3.21 ట్రిలియన్లతో ఏడవ స్థానంలో, ఇటలీ 2.42 ట్రిలియన్లతో ఎనిమిదవ స్థానంలో, కెనడా 2.22 ట్రిలియన్లతో తొమ్మిదవ స్థానంలో మరియు బ్రెజిల్ 2.12 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో పదవ స్థానంలో ఉంటుంది.2025లో కూడా అమెరికా, చైనా ప్రపంచంలో అతిపెద్ద రెండు ఆర్థిక వ్యవస్థలుగా ఉంటాయి. ఎఓఈ దశాబ్దం చివరి వరకు ఈ పరిస్థితి కొనసాగుతుందని చెబుతోంది. నివేదికలో భారతదేశం వృద్ధి రేటును 2025 కోసం 6.5 శాతం నుంచి తగ్గించి 6.2 శాతం చేసిందని కూడా తెలిపింది. దీనికి కారణం అమెరికా టారిఫ్ విధానాల వల్ల ఏర్పడిన ఒత్తిడి. అయితే నివేదికలో భారతదేశం వృద్ధి సాపేక్షంగా స్థిరంగా ఉందని, దీనికి ప్రధాన కారణం గ్రామీణ ప్రాంతాలలో ప్రైవేట్ వినియోగం లేదా వ్యక్తిగత ఖర్చుల పెరుగుదల అని కూడా పేర్కొంది.ప్రపంచం గత 80 సంవత్సరాలుగా నడుస్తున్న ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు మారుతోందని హెచ్చరించింది. కొత్త ఆర్థిక వ్యవస్థ ప్రారంభమవుతోంది. ఈ మార్పుల మధ్య భారతదేశం పాత్ర రానున్న సంవత్సరాల?లో మరింత ముఖ్యమైంది అవుతుంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ దూసుకెళ్తున్న వేగం రానున్న దశాబ్దం భారతదేశానిదే అని సూచిస్తుంది.

# 10 నుంచి మెట్రో మోత

హైదరాబాద్, మే 6, మెట్రో రైలు ప్రయాణికులకు బిగ్ షాకింగ్ న్యూస్. వారంరోజుల్లో మెట్రో రైలు చార్జీలు పెరగబోతున్నాయి. ఈనెల 10వ తేదీ నుంచి పెంచిన మెట్రో చార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. రెండేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం నియమించిన ఛార్జీల నిర్ణయ కమిటీ (ఎఫ్‌ఎఫ్సీ) ఇచ్చిన నివేదిక ఆధారంగా చార్జీలను పెంచనున్నారు. అయితే, ఈనెల 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మెట్రో అధికారులు భేటీ కానున్నారు. ఈ భేటీలో సీఎం నుంచి అనుమతి తీసుకొని పెంచిన చార్జీలను అమల్లోకి తీసుకొచ్చేందుకు మెట్రో యాజమాన్యం సిద్ధమైంది.కరోనా సమయంలో ఏడాదిపాటు మెట్రో ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో మెట్రో పై ఆర్థిక భారం ప్రారంభమైంది.ప్రస్తుతం ఆ భారం రూ.6,598కోట్లకు చేరినట్లు సమాచారం. అయితే, కొంతకాలంగా మెట్రో చార్జీలను పెంచేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని మెట్రో యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది. హైదరాబాద్ మెట్రోలో ప్రస్తుతం రోజుకు 1200 సర్వీసులు నడుస్తుండగా.. 4.80లక్షల మంది ప్రయాణిస్తున్నారు. శని, ఆదివారాల్లో, సెలవు రోజుల్లో 5.10లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారు.

ఎఫ్‌ఎఫ్సీ నివేదిక ఆధారంగా టికెట్ చార్జీలు పెంచుకునే స్వతంత్రత మెట్రో నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టీకి ఉంటుందని తెలుస్తోంది. మెట్రో రైల్వే (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) యాక్ట్ 2002 ప్రకారం టికెట్ రేట్లను సవరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం చార్జీల కంటే 25 నుంచి 30శాతం పెంచేందుకు కసరత్తు జరుగుతోంది. చార్జీల పెంపుతో ప్రతీయేటా రూ.150 నుంచి 170 కోట్ల వరకు వార్షిక ఆదాయం రాబట్టుకోవాలని, తద్వారా కొంతైనా నష్టాల భారాన్ని తగ్గించుకోవచ్చునని మెట్రో యాజమాన్యం భావిస్తోందట.

త్వరలో పెరిగే టికెట్ల చార్జీలు ఇలా (అంచనా)

? రెండు కిలో మీటర్ల దూరం వరకు ప్రస్తుతం ఛార్జీ రూ.10 ఉండగా.. రూ.15కు పెరిగే అవకాశం

? 2 నుంచి 4 కిలో మీటర్లు ప్రస్తుతం ఛార్జీ రూ.15 ఉంది. రూ. 20కి పెరిగే అవకాశం.

? 4 నుంచి 6 కిలోమీటర్లు ప్రస్తుతం ఛార్జీ రూ.25 ఉంది. రూ. 35 వరకు పెరిగే అవకాశం.

? 6 నుంచి 8 కిలో మీటర్లు ప్రస్తుతం ఛార్జీ రూ. 30 ఉంది. రూ. 40 పెరిగే అవకాశం.

? 8 నుంచి 10 కిలో మీటర్లకు ప్రస్తుతం ఛార్జీ రూ. 35 ఉంది. రూ. 45కు పెరిగే అవకాశం.

? 10 నుంచి 14 కిలో మీటర్లకు ప్రస్తుతం ఛార్జీ రూ. 40 ఉంది. రూ. 55కు పెరిగే అవకాశం.

? 14నుంచి 18 కిలో మీటర్లకు ప్రస్తుతం ఛార్జీ రూ. 45 ఉంది. రూ. 60కు పెరిగే అవకాశం.

? 18 నుంచి 22 కిలో మీటర్లకు ప్రస్తుతం ఛార్జీ రూ. 50 ఉంది. రూ. 65కు పెరిగే అవకాశం.

? 22 నుంచి 26 కిలో మీటర్లకు ప్రస్తుతం ఛార్జీ రూ.55 ఉంది. రూ. 70కు పెరిగే అవకాశం.

? 26 కిలో మీటర్లకుపైన ప్రస్తుతం ఛార్జీ రూ. 60 ఉంది. రూ. 75కు పెరిగే అవకాశం.

# వదినతో అక్రమ సంబంధం

## భార్యను చంపేసిన భర్త

హైదరాబాద్, మే 6,అక్రమ సంబంధంతో భార్యను కడతేర్చాడు ఓ భర్త.. భార్య అక్కపై కన్నేసి.. తాళి కట్టిన భార్యను నిత్యం వేధింపులకు గురిచేశాడు. వదినతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఇదేంటని ప్రశ్నించిన భార్యను

విపరీతంగా కొట్టడంతో ప్రాణాలు కోల్పోయింది. అయితే అతి తెలివి ఉపయోగించి గుండెపోటుతో మరణించిందని నమ్మించే ప్రయత్నం చేశాడు. హైదరాబాద్ మహానగరంలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ప్రియురాలిపై మోజులో కట్టుకున్న భార్యను అడ్డ తొలగించుకోవాలనుకున్నాడు. అక్రమ సంబంధం కోసం తాళి కట్టిన భార్యను అంతం చేశాడు భర్త అనిల్. వదినపై వ్యామోహంతో కట్టుకున్న భార్య సాహితిని చంపేశాడు భర్త రేగుల అనిల్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన సాహితికి ఖమ్మం పట్టణానికి చెందిన రేగుల అనిల్ అనే వ్యక్తితో గత కొన్ని సంవత్సరాలు క్రితం వివాహం పెద్దల సమక్షంలో జరిపించారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న అనిల్ వివాహం అనంతరం హైదరాబాద్‌కు మకాం మార్చాడు.కొన్నాళ్లు సాఫీగా సాగిన కాపురం.. ఆ తర్వాత సాహితి అక్కపై కన్నేసి ఆమెతో వివాహేతరసంబంధం పెట్టుకున్నాడు. విషయం బయటపడటంతో తరుచు భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి. ఈ క్రమంలోనే భార్య సాహితిని నిత్యం వేధింపులకు గురి చేశాడు అనిల్. గతంలో పలుమార్లు అనిల్ పద్ధతి మార్చుకోవాలని పెద్దల సమక్షంలో హెచ్చరించినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమంలోనే మరోసారి భార్యాభర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో భార్య సాహితిని విపరీతంగా కొట్టడంతో దెబ్బలు తాళలేక చనిపోయిందని ఆమె కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే, పాల్వంచలో ఉన్న మృతురాలి కుటుంబ సభ్యులకు, ఫోన్ చేసి.. సాహితి గుండె పోటుతో చనిపోయినట్లు చిత్రీకరించేందుకు ప్రయత్నించాడని తెలిపారు.మృతురాలు తల్లిదండ్రులు, బంధుమిత్రులు హైదరాబాద్ వెళ్లి మృతదేహాన్ని పాల్వంచకు తరలిస్తున్న తరుణంలో ఆమె ఒంటిపై గాయాలను గుర్తించారు. దీంతో బంధువులు నిలదీయడంతో భర్త అనిల్ అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో భర్తతోపాటు అత్తామామలపై ఫిర్యాదు చేశారు మృతురాలు కుటుంబీకులు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మే 10-11 మధ్య ఇస్లామాబాద్‌పై భారత్ ప్రతీకార దాడులు చేసే అవకాశం

## ఇప్పుడు సంచలనంగా మారిలో

## పాకిస్థాన్ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ చేసిన ట్వీట్

న్యూ ఢిల్లీ మే 6 : పెహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ దాడితో దేశం మొత్తం ఆగ్రహంతో ఊగిపోతోంది. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ ఎలాంటి ప్రతీకార చర్య చేపడుతుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ క్రమంలో పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు చేసిన ట్వీట్ ఇప్పుడు సంచలనంగా మారింది.పాక్‌కు చెందిన దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ సంచలన ట్వీట్ చేశారు. వారం రోజుల్లో పాక్‌పై భారత్ దాడి చేసే అవకాశం ఉందని తెలిపారు. రష్యా విక్టరీ డే వేడుకల తర్వాతే మే 10-11 మధ్య ఇస్లామాబాద్‌పై భారత్ ప్రతీకార దాడులు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, బాసిత్ భారత్‌లో పాకిస్థాన్ హైకమిషనర్‌గా పనిచేశారు. ఇక మే 9న రష్యా విక్టరీ డే జరగనున్న విషయం తెలిసిందే.ఒక పక్క భారత్ ఎప్పుడు సైనిక దాడికి దిగుతుందోనని భయంతో వణుకుతూనే మరో పక్క అలా చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పాకిస్థాన్ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నది. ఇప్పటికే పాక్‌కు చెందిన పలువురు మంత్రులు, దౌత్యవేత్తలు భారత్ ఏ క్షణమైనా దాడి చేసే అవకాశం ఉందంటూ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. కొన్ని గంటల్లో పాకిస్థాన్‌పై భారతదేశం దాడి చేస్తుందని.. సైనిక చర్యకు ప్రణాళిక రూపొందించినట్లుగా విశ్వసనీయ సమాచారం ఉందని సమాచార మంత్రి అతుల్లా తరార్ గత నెల 30న పేర్కొన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కూడా ఇదే విధమైన వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఆ దేశ దౌత్యవేత్త ఏకంగా భారత్ దాడి చేసే తేదీలను కూడా చెప్పడం గమనార్హం.

# కర్రెగుట్టల్లో సీఆర్పీఎఫ్ పట్టు

హైదరాబాద్, మే 6, తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు.. గోదావరి నది ఉత్తర ఒడ్డు.. ఎత్తైన దండకారణ్యపు కొండల మధ్య ఉన్న మైదాన ప్రాంతంలోని వాజేడు పోలీస్ స్టేషన్ అది. మారుమూల ప్రాంతాల్లో ఉండే స్టేషన్లలా కాకుండా పకడ్బందీ భవనంతో ఉంది నిర్మాణంఅదే ప్రాంగణంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) క్యాంపు కూడా ఉంది. అక్కడ తుపాకులు పట్టుకుని గస్తీ కాస్తున్న సీఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు కనిపించారు.అక్కడికి కొత్తవారు ఎవరొచ్చినా చాలా ఆరా తీస్తారు. ఇక మీడియాకు ఆ పోలీస్‌స్టేషన్ బయట ఉన్న ‘వాజేడు పోలీస్ స్టేషన్’ అనే బోర్డును ఫోటో కూడా తీయనివ్వని పరిస్థితి ఉంది.ఆ స్టేషన్ దాటి రెండు అడుగులు వేస్తే వచ్చే పాఠశాల,దానికి కాస్త పక్కగా ఉన్న కాలేజీ ప్రాంగణాల్లో పెద్ద సంఖ్యలో సీఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు కనిపిస్తారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వారిని తీసుకువచ్చిన భారీ వాహనాలు అక్కడే పార్కు చేసి ఉన్నాయి.వారు అడవిలోకి వెళ్లేందుకు వీలుగా వందల సంఖ్యలో టూవీలర్లు సిద్ధంగా ఉన్నాయి.అలాగే గోదావరి వెంట, కాస్త లోపలకి వెళ్తే వెంకటాపురం. ఈ స్టేషన్ కూడా పెద్దదే కానీ, వాజేడు అంత పెద్ద ప్రాంగణం కాదు. స్టేషన్లో ఎక్కడ చూసినా కొత్తగా వచ్చిన సీఆర్పీఎఫ్ సిబ్బందే కనిపించారు.ఆ స్టేషన్ ఎదురుగా కొన్ని ఛత్తీస్‌గఢ్ రిజిస్ట్రేషన్ బండ్లున్నాయి. పక్కన ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో, బాంబులను తట్టుకోగలిగే సీఆర్పీఎఫ్ వాహనం పార్కు చేసి ఉంది.వెంకటాపురం నుంచి ఏటూరునాగారం వెళ్తుంటే మధ్యలో మోరుమూరు గ్రామం ఉంది. అక్కడ సాయంత్రం నాలుగు గంటల వేళ, వరుసగా బస్సులు ఆగి ఉన్నాయి. అందులో వచ్చిన సీఆర్పీఎఫ్ సిబ్బంది అక్కడ కనిపించారు. వారి చేతుల్లో ఆధునిక తుపాకులు, కొందరి చేతుల్లో ఇతర ఆయుధ సామగ్రి, వారికి కావాల్సిన ఇతర సౌకర్యాలిచ్చే బండ్లున్నాయి.చక్కని రోడ్డు మార్గం ఉండి కూడా, మందు పాతరల విషయంలో జాగ్రత్త కోసం వారంతా రోడ్డు దిగి నడిచి వెళ్తున్నారుఇటీవలే వారం రోజుల పాటు అడవిలో ఉండి వచ్చాం. మళ్లీ వెళ్తున్నాం. ఇప్పుడు ఎన్ని రోజులుంటామో తెలియదు” అని ఒక సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ చెప్పారు.అక్కడ ఎవర్నీ వీడియోలు, ఫోటోలు తీయనివ్వడం లేదు సీఆర్పీఎఫ్ సిబ్బంది. మీడియాతో మాట్లాడటానికి కూడా వారు ఆసక్తిగా లేరు.సమీపంలోని పాలెం వాగు మీద ఉన్న ప్రాజెక్టు దగ్గర బీబీసీ బృందం దాదాపు గంటన్నర నుంచి 2 గంటల పాటు ఉంది. ఆ సమయంలోనే హెలికాప్టర్లు కనీసం పది రౌండ్లు వేశాయి.వెంకటాపురం నుంచి కర్రిగుట్టల్లోకి ట్రిప్పులు వేస్తున్నాయి.

సీఆర్పీఎఫ్ సిబ్బందినో లేక వారికి కావల్సిన వస్తువులనో అవి తీసుకు వెళ్తున్నాయి. ప్రతిసారీ కొత్త మార్గంలో కొత్త ఎత్తులో అవి ప్రయాణిస్తున్నాయి.తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లాలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా కర్రిగుట్టల్లో ఆపరేషన్ నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ సిబ్బందితో ఉత్తర తెలంగాణ? ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.కర్రిగుట్టలు కేంద్రంగా దాదాపు రెండు వారాలుగా ఈ ఆపరేషన్ సాగుతోంది.ప్రస్తుతానికి ఆదివాసీ గ్రామాల వారు మాత్రం నిశ్శబ్దంగా తమ పని తాము చేసుకుపోతున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని చిన్నఊట్ల నుంచి, తెలంగాణలోని తిప్పాపురం, ముత్తారం వరకూ పలు ఆదివాసీ గ్రామాలను సందర్శించినప్పుడు అదే కనిపించిందివారందరికీ ఇక్కడ పెద్ద ఆపరేషన్ జరుగుతోందని మాత్రం తెలుసు.ఇదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. కర్రి గుట్టల్లో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారా, లేరా? మావోయిస్టు సీనియర్ నాయకులు ఉన్నారా, లేరా? సీఆర్పీఎఫ్ ఆపరేషన్‌లో భాగంగా భారీగా ఎదురు కాల్పులు ఏమైనా జరిగాయా? అన్నది ఎక్కడా ఎవరి వద్దా స్పష్టమైన సమాచారం లేదు. ఈ విషయంలో ఒక్కొక్కరూ ఒక్కో రకమైన వాదన వినిపిస్తున్నారు.ములుగు జిల్లాకు చెందిన పలువురు మీడియా ప్రతినిధులు మాత్రం “కర్రి గుట్టల్లో మావోయిస్టు పెద్ద నాయకులు ఎవరూ లేరు. కర్రి గుట్టలవైపు రాకండి అంటూ సామాన్య ప్రజలను ఉద్దేశించి మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఆధారంగా సీఆర్పీఎఫ్ వారు ఈ ఆపరేషన్ ప్రారంభించారు. కానీ, వారు ఆశించిన ఫలితం ఇప్పటి వరకైతే రాలేదు” అని చెబుతున్నారు.సీఆర్పీఎఫ్ బలగాలు కూడా దాదాపు దీనిని విశ్వసిస్తున్నప్పటికీ, వారు బహిరంగంగా అంగీకరించడం లేదు.మరోవైపు పెద్ద సంఖ్యలో కాకపోయినా, సాధారణ సంఖ్యలో మావోయిస్టులు ఉండవచ్చని వారు చెబుతున్నారు. అంతేకాదు, మావోయిస్టులు ఉన్నా లేకపోయినా ఆపరేషన్ కొనసాగుతుందని సీఆర్పీఎఫ్ సంకేతాలు ఇచ్చింది.’ఎంతమంది మావోయిస్టులు, ఆయుధాలు దొరికాయన్నది ముఖ్యం కాదు. కర్రిగుట్టల్లో ఇప్పటి వరకూ మావోల పెత్తనం సాగింది. మనుషులను అక్కడ తిరగనివ్వలేదు. ఇప్పుడు మేం స్వేచ్ఛ ఇచ్చాం. కాబట్టి మొత్తం కర్రిగుట్టలను స్వాధీనం చేసుకునే వరకూ మా ఆపరేషన్ కొనసాగుతుంది” అని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ప్రకటించారు.అసలు సీఆర్పీఎఫ్ వారు మావోల లేఖ చూసి ఆపరేషన్ ప్రారంభించారా? లేక ముందుగానే ప్రణాళిక వేశారా అన్నది స్పష్టత లేదు. అటు మావోలు సైతం వ్యూహాత్మకంగా లేఖ రాశారా? లేదంటే లేఖ రాసి ఇరుక్కుపోయారో తెలియదు.మావోయిస్టులు దొరికినా, దొరకకపోయినా కర్రిగుట్టలను పూర్తిగా స్వాధీనం చేసుకునే వరకూ సీఆర్పీఎఫ్ వెనక్కు తగ్గకపోవచ్చని తెలుస్తోంది. ఇది కూడా ఒక రకంగా మావోయిస్టులకు దెబ్బే. ఎందుకంటే కర్రిగుట్టల ప్రాంతం మావోయిస్టులకు మంచి స్థావరంగా ఉండేది. ఇప్పుడు వారి బలమైన స్థావరంపై పోలీసులు పట్టుసంపాదిస్తున్నారు. ఒక్కో పెద్ద కొండ మీదా సీఆర్పీఎఫ్ తన ఆధిపత్యాన్ని చాటుకుంటూ వెళ్తోందిఇతరులు రాకుండా కర్రిగుట్టల చుట్టూ పాతిపెట్టిన, ఎందరో సామాన్య ఆదివాసీలను బలితీసుకున్న మందుపాతరలను కూడా సీఆర్పీఎఫ్ నిర్వీర్యం చేస్తోంది. కుదరని చోట పేల్చేస్తున్నారు. ఆ శబ్దాలు కూడా గ్రామాలకు వినిపిస్తున్నాయి.తెలంగాణలోని చర్ల నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని పూజారి కాంకేరి వైపు వెళ్తున్నప్పుడు సరిహద్దుల్లో పూసుగుప్ప, బీమారం, చిన్నఊట్ల దగ్గరలో ఇప్పటికే రెండు సీఆర్పీఎఫ్ క్యాంపులు ఉండగా, మూడో క్యాంపును కొత్తగా నిర్మిస్తున్నారు. ఇక పెద్ద సంఖ్యలో సీఆర్పీఎఫ్ బలగాలు ద్విచక్రవాహనాల మీద క్యాంపుల వైపు తిరిగి రావడం కనిపిస్తుంది.చిన్నఊట్ల వంటి గ్రామాలకు దగ్గరలో బృందాలుగా కానిస్టేబుళ్లను గస్తీకి ఉంచారు.

గతంలో ప్రకటించిన ముగ్గురి మరణాలకు అదనంగా మే 5న తెలంగాణలో ఆలుబాక దగ్గరలోని తడపల దగ్గర మరో ఇద్దరు మావోయిస్టులు మరణించినట్టు సీఆర్పీఎఫ్ చెబుతోంది.

ఈ ఎన్‌కౌంటర్ వార్తలు ఇంకా నిర్ధరణ కావల్సి ఉంది. అవి నిజమైతే, ఈ ఆపరేషన్లో మరణించిన మావోల సంఖ్య సీఆర్పీఎఫ్ ప్రకారం ఐదు, మావోల ప్రకారం ఎనిమిదికి చేరుతుంది.మరోవైపు శాంతి చర్చల కోసం మావోలు సిద్ధమైనా, ప్రజా సంఘాలు విజ్ఞప్తులు చేస్తున్నా, కేంద్రం మాత్రం అందుకు సిద్ధంగా ఉన్నట్లు కనిపించడం లేదు.కర్రి గుట్టల్లో ఆపరేషన్ కొనసాగుతుండగా, ఇటు మావోయిస్టులతో చర్చల విషయం మరోసారి విస్తృతంగా ప్రస్తావనకొస్తోంది. అయితే, లొంగుబాటు తర్వాతే చర్చలు జరుగుతాయని కేంద్రం ప్రభుత్వం స్పష్టంగా చెబుతోందిమరోవైపు తెలంగాణ మంత్రి సీతక్క, భారత రాష్ట్ర సమితి అధినేత కె.చంద్రశేఖర్ రావులు కూడా మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్‌ను నిలిపేయాలని ఇటీవల డిమాండ్ చేశారు.మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు అన్నారు.

# కమిషన్ల పాపం.. కాంట్రాక్టర్లకు శాపం...

### గోవిందుడికే శఠగోపం..

### 1600 కోట్ల టీటీడీ ఇంజనీరింగ్ పనుల్లో అవినీతిపై విజిలెన్స్ విచారణ

### కాంట్రాక్టర్లకు బిల్లులు నిలిపేయాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశం

### 15% కమిషన్లు తిరిగి రాబడితేనే పనుల అప్పగింత

### ఇప్పటికే 275 కోట్లు విడుదల చేసిన ఇఓపై సీఎం ఆగ్రహం

తిరుమల తిరుపతి దేవస్థానంలో కీలకమైన ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 1600 కోట్ల రూపాయల నిర్మాణాలకు గాను చెల్లించాల్సిన బిల్లులు వెంటనే నిలిపివేయాలని టిటిడి నిర్ణయించడంపై పెద్ద ఎత్తునదుమారం చెల రేగుతోంది. దీనికి సంబంధించి కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. గత ప్రభుత్వ పెద్దలకు కమిషన్ రూపంలో చెల్లించుకున్న సొమ్ము వ్యవహారం వారికి ఇప్పుడు పెద్ద సంకటంగా తయారయింది. ఆకమిషన్ల వ్యవహారంపై నిజాలు నెగ్గు తేల్చాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. విచారణలో నిగ్గు తేల్చితే తప్ప తిరిగి పనులు అప్పగించడం కానీ లేదా బిల్లులు చెల్లించడం కానీ కుదరదని టీటీడీ షరతులతో కూడిన నిబంధనలు విధించడంతో ఇప్పుడు ఏం చేయాలో పాలు పోక కాంట్రాక్టర్లందరూ దిక్కుతోచని స్థితిలో పడ్డారు.సౌకర్యాల పేరుతో భక్తుల కానుకల్ని కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమిషన్ల రూపంలో కాజేసిన గత వైసిపి పెద్దల బాగోతాన్ని బయటపెట్టి నిజాలను నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ బోర్డు చైర్మన్ గా పని చేసిన భూమన కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి లు కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

తమ వద్ద నుండి 15% కమిషన్లు తీసుకున్న తర్వాతే టెండర్ పనులు అప్పగించారని స్వయంగా కాంట్రాక్టర్లే గత ప్రభుత్వ పెద్దలపై టిటిడి పాలకమండలికి ఇటీవల ఫిర్యాదు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీనిపై స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల సచివాలయంలో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామల రావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులతో సమీక్ష జరిపిన సందర్భంలో టీటీడీకి కొన్నిస్పష్టమైన ఆదేశాలుజారీ చేశారు.

సుమారు 1600 కోట్ల రూపాయల టీటీడీ ఇంజనీరింగ్ పనులలో 15 శాతం కమిషన్లుగా తీసుకుని హడావిడిగా పెద్ద ఎత్తున భారీ నిర్మాణాలు చేపట్టారని వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరిపి దోషులను చట్టపరంగా శిక్షించాలని ఆదేశించారు. అంతేకాకుండా ప్రభుత్వాన్ని సంప్రదించకుండా ఈ పనులకు సంబంధించి 275 కోట్ల రూపాయలు గత నెలలో గుత్తేదారులకు విడుదల చేసినవ్యవహారంపై టీటీడీ ఈవో శ్యామలరావు పై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలకమండలితో సమన్వయం లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించవద్దంటూ సున్నితంగా మందలించారు. గత పాలకమండలి చైర్మన్ కరుణాకర రెడ్డితో అంటకాగుతూ ఇష్టారాజ్యంగా నిధులను విడుదల చేసిన టిటిడి ముఖ్య గణాంక అధికారి బాలాజీ వివాదాస్పద వ్యవహార శైలిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా టిటిడి ఈఓ ను ఆదేశించారు.దేవుడి సొమ్ము దిగమింగుతున్న వారు ఎంతటి వారైనా వదిలి పెట్టాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న తిరుపతిలోని రెండు గోవిందరాజ సమి సత్రాలు, స్విమ్స్ సమీపంలోని పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి, తిరుమలలోని పీఏసీ 5, మొత్తం ఆరు నిర్మాణాల పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో బిల్లుల నిలిపివేతకు సంబంధించిన కాంట్రాక్టర్లందరూ వారం క్రితం సమావేశమయ్యారు. టీటీడీ ఈవో శ్యామలరావు ను కలిసి బిల్లుల నిలుపివేతపై పునసమీక్షించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. చైర్మన్ బిఆర్ నాయుడుపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. దీనిపై వారు కాంట్రాక్టర్లకు సమాధానం ఇస్తూ విజిలెన్స్ విచారణ పూర్తయిన తర్వాత ప్రభుత్వ ఆదేశాలు వచ్చేవరకు దీనిపై ముందుకెళ్లే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై నేరుగా ముఖ్యమంత్రినే కలిసి పరిస్థితిని వివరించాల్సిందిగా కాంట్రాక్టర్లకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కమిషన్లు పొందిన పెద్దల వద్దకే వెళ్లి మీరిచ్చిన కమిషన్లు మీరు వెనక్కి తీసుకోండి.. లేదా కమిషన్లు ఇచ్చినంత సొమ్ము తిరిగి దేవుడు హుండీలో సమర్పించండి.అప్పటికి గానీ భక్తుల కానుకలకు భగవంతుడి సొమ్ముకు న్యాయం జరగదు అంటూ టీటీడీలో అధికార వర్గాలు కాంట్రాక్టర్లకు డిమాండ్లతో కూడిన చతురోక్తులు విసురుతున్నారు..

# సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు పెండ్లి రోజు



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) మే 6** మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు బల్కంపేట ఎల్లమ్మ, సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారి పెండ్లి రోజును పురస్కరించుకుని మంగళవారం ఆయా ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.

బల్కంపేట....

పెండ్లి రోజు సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా, ఈ ఓ కృష్ణ, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, గుడిగే శ్రీనివాస్ యాదవ్, బలరాం, శ్రీలక్ష్మి, నాగలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



మహంకాళి ఆలయం..

సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన ఈవో మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఎమ్మెల్యే దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, రాంగోల్ పేట డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగులు, ఆంజనేయులు, సతీష్, గణేష్, ఓదెల సత్యనారాయణ, మహేష్ యాదవ్, చంద్రప్రకాశ్, అరుణ్ భట్, కుమార్ యాదవ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పేరుతో సనాతన ధర్మాన్ని కాలరాయకండి .

## వేములవాడలో రాజన్న రక్షణ సమితి ఏర్పాటు. భక్తులకు నిత్యం దర్శనాలు కొనసాగించాలి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో రాజన్న రక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరైనాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 15వ తేదీ నుండి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజన్న ప్రధాన ఆలయాన్ని మూసివేస్తున్నట్లు, భక్తులకు దర్శనాలు నిలిపివేస్తున్నట్లు, అధికార వర్గాలు వెల్లడించినాయి, రాజన్న భక్తులకు పూజలు, కోడె మొక్కులు, దైవ దర్శనాలు అన్ని భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో, ఇట్టి విషయాన్ని రాజన్న రక్షణ సమితి పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. రాజన్న భక్తులకు యధావిధిగా రాజన్న ప్రధాన ఆలయంలో దర్శనాలు కల్పించాలని, మరోవైపు ఆలయ అభివృద్ధిని కొనసాగించాలని, రాజన్న రక్షణ సమితి రాజన్న ఆలయ అభివృద్ధిని ఆకాంక్షిస్తుందని, భక్తుల దర్శనాలు నిలిపివేయడాన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ప్రతాప రామకృష్ణ పేర్కొన్నారు.



వారణాసిలో గాని, జోగులాంబ గద్వాలలో గాని, దేవతామూర్తులను ముట్టకుండా దేవాలయాలను అభివృద్ధి చేయడం జరిగిందని, వేములవాడ రాజన్న ఆలయంలో కూడా అదేవిధంగా దేవత మూర్తులను ముట్టుకోకుండా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయంలో లోపల ఉన్న దర్గాను తొలగించి గుడి చెరువు ప్రాంతంలో ప్రత్యేక స్థానంలో నెలకొల్పాలని రాజన్న రక్షణ సమితి నిర్ణయించింది . వీటన్నింటికి నిరసనగా 14-05-2025 బుధవారం రోజున రాజన్న రక్షణ సమితి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణం పూర్తి బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, రేగుల మల్లికార్జున్, సంటి అంజిబాబు, గోపు బాలరాజు, బచ్చు వంశీకృష్ణ, విశ్వ హిందూ పరిషత్



నాయకులు కిషోర్, నామాల శేఖర్, బిజెపి శ్రేణులు కార్యకర్తలు వర్తక వ్యాపారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# వాట్సప్ వీడియో కాల్ వైద్యం వికటించి.. గర్భంలోనే కవలల మృతి




ఇబ్రహీంపట్నం ఆసుపత్రికి వచ్చిన గర్భిణికి వైద్యం చేయాలని నర్సుకు మరెక్కడో ఉన్న వైద్యురాలు వాట్సప్ వీడియో కాల్ ద్వారా సూచించడంతో వైద్యం వికటించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఘటన జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం ఎల్మినేడు గ్రామానికి చెందిన బుట్టి గణేశ్, కీర్తిలకు ఏడేళ్ల కిందట వివాహం జరిగినా.. సంతానం కలగక పోవడంతో ఇబ్రహీంపట్నంలోని విజయలక్ష్మి ఆసుపత్రిలో డాక్టర్ అనూషారెడ్డి దగ్గర దంపతులు వైద్యం చేయించుకున్నారు. ఈ క్రమంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న కీర్తికి నొప్పులు రావడంతో అదే ఆసుపత్రికి తీసుకువచ్చారు కుటుంబ సభ్యులు. ఈసమయంలో వైద్యురాలు అందుబాటులో లేకపోవడంతో.. డాక్టర్ వాట్సప్ వీడియో కాల్ ద్వారా చేసిన సూచనల మేరకు గర్భిణి కీర్తికి ఇంజక్షన్లు ఇచ్చి నర్సు చికిత్స చేసింది. దీంతో వైద్యం వికటించి గర్భంలో ఉన్న ఇద్దరు మగ శిశువులు మృతి చెందారు. అనంతరం చికిత్సకు రూ.30 వేలు చెల్లించాలని బాధితులను ఆసుపత్రి యాజమాన్యం డిమాండ్ చేసింది. మీ నిర్లక్ష్యం వల్లే కవల శిశువులు మృతి చెందారు.. పైగా మమ్మల్నే డబ్బులు చెల్లించమంటున్నారు అంటూ ఆసుపత్రి వద్ద బాధితుల కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. ఇప్పటికే సంతానం కోసం రూ. 15 లక్షల వరకు ఖర్చు చేశామని.. కవల పిల్లలు పుడుతున్నారని తెలిసి సంతోషంగా ఉన్న సమయంలో ఇలా వైద్యురాలి నిర్లక్ష్యంతో దారుణం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో ఆసుపత్రికి వచ్చిన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు వివరాలు తెలుసుకుని ఆసుపత్రిని సీజ్ చేసారు.

# నీట్ లో మార్కులు వచ్చాయని విద్యార్ధిని ఆత్మహత్య



జగిత్యాల జగిత్యాల జిల్లాలో విద్యార్థిని బలిగొన్న నీట్ పరీక్ష...కీ విడుదలతో మార్కులు తక్కువ వస్థాయని మనస్థాపంతో విద్యార్థిని ఉరి వేసుకుంది. నీట్ పరీక్ష జగిత్యాల జిల్లాలో ఓ విద్యార్థి ప్రాణాలను బలిగొంది. ఈసారి పరీక్ష పేపర్ హార్డ్ గా రావడంతో మార్కులు తక్కువ వస్తాయని భావించిన విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామానికి చెందిన జంగా పూజ ఇంట్లో ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. నీట్ పరీక్ష సరిగా రాయలేదని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుందని పేరెంట్స్ పోలీసులకు పిర్యాదు చేశారు. గత రెండు సంవత్సరాలుగా నీట్ పరీక్ష రాస్తున్న పూజకు ర్యాంకు రాకపోవడంతో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంది. ఆదివారం జరిగిన నీటి పరీక్ష కు హాజరయ్యారు. నిన్న నీట్ పరీక్షకు సంబంధించిన కీ విడుదల కావడంతో తక్కువ మార్కులు వస్తున్నట్లు భావించిన పూజ ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈసారి నీట్ పరీక్ష పేపర్ చాలా హార్డ్ గా వచ్చిందని, విద్యార్థులతోపాటు అధ్యాపకులు తెలిపారు. ఫిజిక్స్ చాలా టఫ్ గా ఉండడంతో మార్కుల స్కోర్ తగ్గే అవకాశం ఉండడంతో చాలామంది విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.

## పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం –వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



మంథని ప్ర గ్రామాలలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ విమర్శించారు. మంగళవారం మంథని మండలం కన్నాల గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎర్రటి ఎండలో పనులు చేస్తున్నారని కనీస సౌకర్యాలైన మంచినీరు నీడ సౌకర్యం కల్పించడం లేదని, మెడికల్ కిట్లు అందుబాటులో లేవని వీటిని ఏర్పాటు చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. అలాగే పనిముట్లు ఇవ్వాలని కొలతలు తగ్గించాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలాలు రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనిస సౌకర్యాలు పని ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని అన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలని వైకాపా అందోళన

తిరువూరు వైఎస్సార్సీపి ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ తిరువూరు (లక్ష్మీపురం) సబ్ స్టేషన్ వద్ద ఆందోళన జరిగింది. నియోజకవర్గ ఇన్చార్జ్- నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ 15వేల 400 కోట్లను కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం మోపింది. ఎన్నికల ముందు కరెంట్ ఛార్జీలు పెంచమని అబద్ధపు హామీలిచ్చిన కూటమి ప్రభుత్వం, టిడిపి,జనసేన,బిజెపి కలిసి ఇచ్చిన మేనిఫెస్టో నేడు అమలు కావడం లేదని అన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించలేక సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, రకరకాల పన్నులు తీసేయాలి పేద ప్రజలకు వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేసారు. హామీలకు నేను గ్యారంటీ అన్న పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తరువాత విద్యుత్ శాఖ ఏఈ కి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఎన్. సుధారాణి,జిల్లా, నియోజకవర్గ స్థాయిలోని ముఖ్య నాయకులు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిడ్నాప్ ఘటనను అడ్డుకున్న పోలీసులు

అనంతపురం నగరంలో ఓ వ్యక్తి కిడ్నాప్ కలకలం రేపింది. ఆరో రోడ్డుకు చెందిన మురళి అనే వ్యక్తిని కిడ్నాప్ చేయాలని నలుగురు వ్యక్తులు బలవంతంగా కారులోనికి ఎక్కించారు. దీన్ని గమనించిన ట్రాఫిక్ పోలీసులు కారును వెంబడించి టవర్ క్లాక్ సమీపంలో చుట్టుముట్టి కారుని ఆపారు. కిడ్నాపర్ల చర నుంచి మురళి అనే వ్యక్తిని తప్పించి మూడో పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఆరో రోడ్డుకు చెందిన మురళి అనే వ్యక్తి తాడిపత్రి కి చెందిన లక్ష్మి అనే మహిళతో వివాహేతర సంబంధం విషయంలో ఈ కిడ్నాప్ జరిగినట్టు పోలీసులు తెలిపారు. తాడిపత్రికి చెందిన మహిళకు మురళితో గొడవల కారణంగా కొంతమంది వ్యక్తులతో కలిసి మురళిని కిడ్నాప్ చేయాలని భావించినట్లు తెలిసింది.

## అశోక చక్ర అవార్డు ఆసక్తి, అర్హత గల పోలీసులు దరఖాస్తు చేసుకోవాలి::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే -06: (ప్రజాబలం ప్రతినిధి)**స్వాతంత్ర దినోత్సవం 2025 నాడు సాహసోపేతంగా ప్రజలను కాపాడిన పోలీసులకు కేంద్ర హెూం శాఖ అందించే అశోక చక్ర అవార్డు కోసం ఆసక్తి అర్హత గల పోలీసులు దరఖాస్తుల సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల ప్రాణాల రక్షణలో సాహసోపేతంగా వ్యవహరించిన పోలీసు అధికారులకు కేంద్ర హెూంశాఖ అవార్డులు అందిస్తుందని అన్నారు. ప్రజల ప్రాణాల రక్షణలో తన ప్రాణాలు పణంగాపెట్టి అమరులు అయిన వారికి అశోక చక్ర, ప్రస్ఫుటమైన శౌర్యం ప్రదర్శించిన వారికి కీర్తి చక్ర, శౌర్యం ప్రదర్శించిన సిబ్బందికి శౌర్య చక్ర అవార్డులు ప్రధానించడం జరుగుతుందని తెలిపారు .ఆసక్తి గల అభ్యర్థులు సిరిసిల్ల ఎస్పీ కు తమ దరఖాస్తులు నిర్ణీత నమూనాలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు ధైర్య సాహసాల వివరాలు పూర్తిగా తెలియజేయాలని, జూలై 2024 నుంచి జనవరి 2025 మధ్యలో జరిగిన సంఘటన అయి ఉండాలని, ఫోటోగ్రాఫర్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోసి గ్రామంలో బాల్యవివాహం జరగబోతున్న సమాచారం అందుకున్న బాలల పరిరక్షణ శాఖ అధికారులు సకాలంలో స్పందించి వివాహాన్ని అడ్డుకున్నారు.బోసి గ్రామానికి చెందిన 14ఏళ్ల మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందడంతో బాలల సంక్షేమ శాఖ,పోలీస్ శాఖ అధికారులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై, సీడిపిఒ సరోజినీ,ఏసీడిపిఒ నాగలక్ష్మి, బాల పరిరక్షణ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు అక్కడికి చేరుకొని వివాహాన్ని నిలిపివేశారు. ఇరు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, బాల్యవివాహం వల్ల ఏర్పడే దుష్పరిణామాలను వివరించారు. అనంతరం ఇద్దరు కుటుంబాల నుంచి కూతురు మేజర్ అయ్యే వరకు వివాహం జరిపించబోమని హామీ పత్రాలు రాసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన స్థానికులు, బాలిక భవిష్యత్తు దృష్ట్యా చర్యలు తీసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు

## చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్




**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** నిర్మల్ జిల్లా కేంద్రంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న దంపతులను అడ్డగించి,బాదితుని మెడలోని బంగారు చైన్ ను మరియు బాదిత మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు అపహరించిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న ఘటన మంగళవారం నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.శ్రీ అవినాష్ కుమార్ ఐ.పి.ఎస్.బైంసా ఏ ఎస్ పి. ఐ/సి.ఎస్ డి పి ఓ.నిర్మల్ గారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపిన వివరాల ప్రకారం గత నెల ఏప్రిల్ 30వ తేదీన రాత్రి ఇద్దరు దంపతులు మోటార్ సైకిల్ పై నిర్మల్ నుంచి వెంగ్వాపేట కు వెళ్తున్న క్రమంలో,కావేరి కుటీర్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వారి మోటార్ సైకిల్ ను అడ్డగించి, బాదితుని మెడలోని బంగారు చైన్ ను మరియు బాదిత మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు అపహరించి,వెంట తెచ్చుకున్న ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. దీంతో బాధితు ని ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న నిర్మల్ రూరల్ పోలీసులు చైన్ స్నాచింగ్ దొంగల కోసం విస్తృతంగా గాలించారు.ఈ క్రమంలో మంగళవారం ఉదయం మంజులాపూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, అనుమానస్పదంగా వచ్చుచున్న ఇద్దరు వ్యక్తులు అక్కడి పోలీసులని చూసి పారి పోయే ప్రయత్నం చేయగా వారిని పోలీసులు పట్టుకొని విచారించగ వారు1. నాందేడ్ జిల్లా సోనారి తాలూకా,పొన్నాలకు చెందిన పర్బాజీ బాలాజీ రేల్వాడ్ వయస్సు:29 సం, మరియు 2.తల్వేద గ్రామానికి చెందిన అలిశెట్టి శ్రీనివాస్ వయస్సు:39 సం అని తెలిసింది,పూర్తి విచారణ లో ఫిర్యాది మెడలోని బంగారు చైన్ ఇంకా మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు చోరీ చేసింది తామేనని నిందితులిద్దరూ అంగీకరించారు.వారి వద్ద నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడు,ఒక తులం బంగారు గొలుసును స్వాధీనం చేసుకొన్నారు,ఆ ఇద్దరినీ రిమాండ్ కు తరలిచడం జరుగుతుంది అని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ సంతోష్, సత్యనారాయణ లను నిర్మల్ ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని నిర్మల్ పోలీసులు తెలిపారు. ఈ సమావేశం లో నిర్మల్ రూరల్.సీఐ శ్రీ మున్నూరు కృష్ణ, నిర్మల్ రూరల్.లింబద్రి మరియు సిబ్బంది లు పాల్గొన్నారు.ఈ కేసులో త్వరగా స్పందించి నిందితుల్ని పట్టుకోవటం లో ప్రతిభ చూపిన రూరల్ సీఐ మున్నూరు కృష్ణ, నిర్మల్ రూరల్ ఎస్ ఐ. జి.లింబద్రి మరియు సిబ్బంది నీ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ అభినందించారు

## సైదాపురంలో టెన్షన్

నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. ఇదే క్రమంలో చాలా కాలం తర్వాత రంగ ప్రవేశం చేసిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అక్రమ మైనింగ్ పై పోరాటానికి సిద్ధమని అక్రమ మైనింగ్ ఆపకుంటే 5 రోజుల్లో నేరుగా మైన్ లు వద్దకే వచ్చి నిరసన తెలుపుతానని చెప్పడం దీనికి కౌంటర్ గా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అనిల్ జైలుకు పోయేందుకు టైం దగ్గర పడిందని కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే అనిల్ మరోసారి ఐదు రోజులు అవసరం లేదు అక్రమ మైనింగ్ జరిగే చోటకు నేరుగా ఏ క్షణమైన వచ్చే అవకాశం ఉందని పోలీసులకు సమాచారం రావడంతో నెల్లూరు జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు, ఆత్మకూరు సబ్ డివిజన్లోని సైదాపురం పోలీస్ స్టేషన్ వద్దకు సమీప పోలీస్ స్టేషన్ అధికారులతో పాటు ప్రత్యేక దళాలను కూడా తరలిస్తున్నారు, దీంతో ఏ క్షణం ఏమవుతుందోనని నెల్లూరు జిల్లా వ్యాప్తంగా టెన్షన్ వాతావరణం నెలకొంది....

## స్వయం ఉపాధికి కార్యాచరణ వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకం పై ఆయా శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఎకానమిక్ సపోర్ట్ స్కీమ్‌లను సమర్థవంతంగా అమలు చేయాలని, ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీలకు చెందిన అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను మండల స్థాయిలో ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి ఈ నెల 20 తేదీలోగా జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని సూచించారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ ఉన్న యూనిట్లను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలనకు బ్యాంకులు వేగంగా స్పందించాలని, రోజువారి నివేదికలు అందించాలని స్పష్టం చేశారు.అన్ని శాఖల మధ్య సమన్వయం ద్వారా లక్ష్యాలను సాధించవచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.అనంతరం మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు, ఇప్పటి వరకు వాటి పరిశీలన స్థితి, బ్యాంకులవారీగా టార్గెట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎల్.డి.ఎం రాంగోపాల్, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు. ఎంపిడిఓలు,వివిధ బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
### రుద్రంగిలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన.
### వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ),** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పిలుపునిచ్చారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు రెవెన్యూ సదస్సులలో భాగంగా రుద్రంగి, మానాల గ్రామాలలో నిర్వహిస్తున్న భూ భారతి సదస్సులను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.

రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టంను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాలలో నూతన చట్టం గురించి అవగాహన కల్పించమని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రుద్రంగి మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చుతగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైన మా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్- బి లో చేర్చిన భూముల సమస్యలు, భూ సేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తర్వాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చు అని అన్నారు.



రెవెన్యూ సదస్సులో ప్రభుత్వం పరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకొని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పైలెట్ మండలంలోని ఆయా రెవిన్యూ గ్రామాలలో ఈనెల 15వ తేదీ వరకు సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారిగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు.

ఈ సందర్భంగా అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరియైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందికి ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తాసిల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. సదస్సులో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగం చేయాలి.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని బాలనగర్ లోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు, అక్కడి నుంచి మానాలలోని కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఓ శేషాద్రితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, కొనుగోళ్లలో వేగం పెంచాలని ఆదేశించారు.

# భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా గోపతి జనార్ధన్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 06 :** జగిత్యాల జిల్లాలోని వెల్గటూర్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడుగా పశిగామ గ్రామానికి చెందిన గోపతి జనార్ధన్ ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు నియమించారు.వెల్గటూర్ మండల అధ్యక్షులుగా గతంలో పార్టీ నిర్మాణానికి,ఎంతగనో కృషి చేసిన గోపతి జనార్ధన్ ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీకి విధేయుడుగా పని చేయటం వలన గోపతి జనార్ధన్ ని రెండవ సారి పార్టీ మండల అధ్యక్షులుగా నియమించటం పట్ల మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గోపతి జనార్ధన్ మాట్లాడుతూ...నాపై నమ్మకంతో నాకు రెండవసారి పార్టీ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించటం పట్ల బీజేపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ కి విధేయుడుగా ఉంటూ నా శక్తికి మించి పార్టీ ని మండలంలో ముందు వరుసలో ఉండేలా కృషి చేస్తానని అన్నారు.ప్రధాన మంత్రి నరేద్ర మోడి,కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు తెలియజేస్తానాని తెలిపారు.

# అందుబాటులో లేని కాంగ్రెస్ యువ నాయకురాలు

## అయోమయంలో ఆందోల్ కాంగ్రెస్ యువత

## తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో సందిగ్ధంలో యువత




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 6 ( ప్రజాబలం )** ఆందోల్ నియోజకవర్గం గత అసెంబ్లీ ఎన్నికల్లో దామోదర రాజనర్సింహ గెలుపు కోసం కీలకంగా వ్యవహరించిన, యువజన విభాగం నేడు నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతుంది, తన తండ్రి మాట తీరులో కోపం ఉన్న అభివృద్ధి విషయంలో అపర మేధావి అంటూ, తన తండ్రి ఏలుబడిలో కొరవడి ఉన్న ప్రేమ ఆప్యాయతలను తాను పంచుతానంటూ రాజకీయ అరగ్రేటం చేసిన యువ నాయకురాలు త్రిష దామోదర, ఎన్నికల ముందు తన తండ్రి గెలుపు కోసం, అహోరాత్రులు శ్రమించిన ఆందోల్ యువతకు తాను భరోసాగా ఉంటాను అంటూ విజయం సాధించి తన తండ్రి గెలుపులో భాగం పంచుకుంది, కానీ ఆ యువ నాయకురాలు, తన తండ్రి గెలుపు అనంతరం యువతకు అందుబాటులో ఉంటానంటూ ఇచ్చిన హామీకి విరుద్ధంగా, రాజకీయాలకు దూరంగా ఉండటం కనీసం తన అనుచరులతో కూడా కాంట్రాక్ట్ లో లేకపోవడం పట్ల, అందోల్ యువజన కాంగ్రెస్ ఒకింత నిరుత్సాహంలో కూరుకుపోయింది, త్రిష దామోదర, యువతకు చేరువైన తీరు తమ సాధక బాధకాలు చెప్పుకునేందుకు, ఈ తరం నాయకురాలు ఒకరు అండగా ఉంటారననే భావన, అందోల్ యువజన కాంగ్రెస్ లో బలంగా నాటుకుపోయింది,, నాటిన ప్రతి విత్తనం ఫలాలను ఇవ్వజాలదు అన్నట్లు,, యువ నాయకురాలు, యువజన కాంగ్రెస్ విభాగానికి, కనీసం ఫోన్ లో కూడా టచ్ లో లేకపోవడంతో, ఎన్నికల్లో అహోరాత్రులు శ్రమించిన యువత పరిస్థితి నేడు, అగమ్య గోచరంగా మారింది, తమ భవిష్యత్తు రాజకీయంపై భరోసా ఏది అంటూ, తమలో తాము మదనపడుతూ, తోటి వారితో వారి భావాలను పంచుకుంటూ, స్థానిక సంస్థల ఎన్నికల పట్ల, కనీస ఆసక్తి లేదన్నట్లుగా యువజన కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నరు, కొనసాగుతున్న పరిస్థితుల తీరులో మార్పు లేకుంటే, స్థానిక సంస్థల్లో అరగ్రేటం చేసేందుకు సిద్ధంగా ఉన్న ఓ తరం,మరో మారు ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాల్సిందేనా అని చర్చించుకుంటున్నారు..

# రాజన్న ఆలయ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), తేదీ 06-05-2025** మంగళవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లోని ఓపెన్ స్లాబ్ హాల్ నందు యూనియన్ సమావేశం ఏర్పాటు చేసి రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ కు నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగినది. రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులుగా కూరగాయల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చంద్రగిరి శరత్, వివి రామ్ కిషన్ రావు, వాసాలమర్రి గోపి, పెంటా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వంశీ మోహన్, కోశాధికారిగా గట్టు గౌతం, సహాయ కార్యదర్శులుగా పూజిత, సుశీల్, టి. సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడుసు మహేష్, ప్రచార కార్యదర్శిగా సగ్గు దిలీప్, గౌరవ సలహాదారులుగా బ్రహ్మన్న గారి శ్రీనివాస్, వెల్ది సంతోష్ మరియు కే. వెంకటయ్య. కార్యవర్గ సభ్యులుగా ఎం. వెంకటలక్ష్మి, గోపన్న గారి శివప్రసాద్, గూడూరి సందీప్, ఎస్. కుమార్, నరాల రాజు, నారవేణి రాజు, ఆ రెల్లి రాకేష్, డి. మమత, జై. కిష్టయ్య, ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. నూతన కార్యవర్గానికి రాజన్న ఆలయ ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలిపారు. మరియు ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను సొంత సమస్యగా భావించి నెరవేర్చే దిశగా ఈ యూనియన్ పని చేస్తుందని, యూనియన్ కు ఉద్యోగులందరూ పూర్తి సహాయ, సహకారలు అందించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి.

లారీ, ఆటో ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి కళాశాల సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి క్రాస్ రోడ్ ఇందిరమ్మ కాలనీకి చెందిన యువకుడు తల్లాడ మండలం గాంధీనగర్ గ్రామం వద్ద మామిడి కాయలు కొనుగోలు చేసి తిరిగి ఆటోలో వెళ్తున్నారు.ఈ క్రమంలో ఖమ్మం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ రెడ్డిగూడెం వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టగా ఆలకుంట నవీన్ (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అతని సోదరి ఆలకుంట అజితకు స్వల్ప గాయాలు అవడంతో 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి ఎస్ఐ బి. కొండలరావు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ తప్పనిసరి

## ధరఖాస్తుల ఎంపిక ప్రక్రియలో పూర్తి బాధ్యత అధికారులదే

## జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ గౌతమ్ సమీక్ష




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 6:** తెలంగాణ ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లో వచ్చిన దరఖాస్తుల పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో కలిసి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరేలా దరఖాస్తులను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలాల వారీగా ఎన్నెన్ని దరఖాస్తులు వచ్చాయని వాటిలో పరిశీలించినవి ఎన్నని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో ఎలిజిబిలిటి ఉన్న దరఖాస్తులను బ్యాంకర్స్ లాగిన్ లోకి పంపాలని, ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయని అవసరమైన సర్టిఫికెట్ల కోసం అభ్యర్థలకు ఫోన్ చేసి తెప్పించుకొని బ్యాంకర్స్ లాగిన్ కి పంపాలని, పూర్తి అర్హత లేని దరఖాస్తులను పెండింగ్ లో పెట్టాలని, ఏవి కూడా రిజెక్టు చేయకూడదని కలెక్టరు తెలిపారు. బ్యాంకర్స్ తప్పనిసరిగా సిబిల్ స్కోర్ వెరిఫై చేయాలని సూచించారు. అయితే ఇందులో మొదటి,రెండవ కేటగిరిలకు సిబిల్ స్కోర్ అవసరం లేదని, 3, 4 కేటగిరిలలోని ధరఖాస్తులకు మాత్రం తప్పకుండా సిబిల్ స్కోర్ పరిశీలించాలన్నారు. ఒక మున్సిపాలిటివి వేరొక మున్సిపాలిటిలో కి, అదేవిధంగా ఒక వర్గానికి సంబంధించినవి వెరొక వర్గంలోకి దరఖాస్తు వచ్చి ఉంటే వాటిని వెంటనే సంబంధిత మున్సిపాలిటికి, సంబంధిత వర్గాలకు ఆన్ లైన్ లో పంపాలన్నారు. ఎంపికైన దరఖాస్తుల సెలెక్షన్ లిస్టులను వెంటవెంటనే పంపాలని అధికారులకు సూచించారు. వచ్చినవి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా కలెక్టరు పరిశీలించారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకురాగా, అవసరమైన సలహాలను సూచనలను కలెక్టరు అధికారులకు సూచించారు. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, ధరఖాస్తుల ఎంపిక ప్రక్రియలో పూర్తి బాధ్యత అధికారలదేనని కలెక్టరు స్పష్టం చేసారు.

అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వచ్చిన దరఖాస్తులను పంశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టరు ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు లబ్దిదారుల జాబితాను ఆన్ లైన్ లో తనకు పంపాలని కలెక్టరు సూచించారు.

ఈ సమావేశంలో జెడ్పిసిఈఓ కాంతమ్మ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖాధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిస్, ఎల్డిఎం, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, హౌజింగ్ఈడిరమణ మూర్తి, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ఏవి


## గత 15, సం, నుండి అందని ఉపాధి హామీ కూలీల పనిముట్లు

## సొంతగా పనిముట్లను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే 6 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామి పనులు నడుస్తున్నప్పటికీ పనిముట్లు లేక, ఉపాధి హామీ వేతనదారులు,, తమ



సొంత ఖర్చులతో పలుగు, పారా,తట్ట, కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి, వీటి నిమిత్తం రూ 200,నుంచి,300, వరకు అదనపు భారం పడుతుందని ఉపాధి హామీ కూలీలు వాపోతున్నారు, ఉపాధి హామీ నిబంధనల చట్టం ప్రకారం కూలీలకు, 60% శాతం పనిముట్లు, 40% శాతం పాలనా ఖర్చుల కింద 6% మించకుండా చూసుకోవాలి, పరిపాలనకు వెచ్చించే నిధుల కింద, ఉపాధి హామీ పనిముట్లు, కొనుగోలు చేసే వెసులుబాటు ఉంది, గత 15 సంవత్సరాల నుంచి, గ్రామీణ అభివృద్ధి శాఖ, పనిముట్లు కొనుగోలు చేసే వెసులుబాటును, కల్పించకపోవడంతో, ఉపాధి హామీ సామాగ్రిని, కొనుగోలు చేసే అవకాశం లేకుండా పోయింది, గతంలో ఉపాధి హామీ కూలీలకు, పలుగు, పారా,తట్ట, నీడ కోసం టెంట్లు, త్రాగునీటికి మంచినీళ్లు, ప్రథమ చికిత్స కిట్లు, సరఫరా చేసేవారు, ఫిబ్రవరి నుండి మే వరకు వేసవి అలవెన్స్ కింద, 30 శాతం అదనపు అలవెన్స్ ఇచ్చే పరిస్థితి ఉండేది, ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేకపోవడంతో, ఇవన్నీ వేతనదారుల చట్టం కల్పించిన హక్కులను పొందలేక, అదనపు భారంతో, పనిచేసిన సమయానికి వేతనం అందకపోవడంతో, నానా అవస్థలు పడుతున్నామని లేబర్ గ్రూపులకు వేసవి నిమిత్తం టెంట్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు ఉపాధి హామీ పనులు వేసవిలో జరగడంతో, చాలామంది కూలీలు ఈ ఎండవేడికి సొమ్మసిల్లిన పరిస్థితులు చాలా ఎక్కువ, ఈ పనులు ఎక్కడో గ్రామానికి దూరంగా జరగడంతో, వారికి అక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే, కనీసం ప్రథమ చికిత్స కోసం, మెడికల్ కిట్లు,అవసరాలకు సంబంధించిన మందులు కూడా అందుబాటులో లేకపోవడంతో, చాలామంది ఇబ్బందులు పడుతున్నారు, కనీసం వీరికి ప్రాథమిక అవసరాలైన మంచినీరు, టెంట్లు,కూడా లేవు, ఉపాధి హామీలో సామాగ్రి విభాగం కింద, సామాగ్రి కొనుగోలు చేయాల్సి ఉన్న, ప్రభుత్వాలు ఈ నిధులను సీసీ రోడ్లు, కాలువలు, బీటీ, రోడ్లకు నిధులను మళ్లిస్తున్నట్టు అధికారులే చెబుతున్నారు, దీంతో ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలు మాత్రం ఎవరికి వారే సొంతంగా పనిముట్లు కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది, దీనివల్ల కూలీలకు అదనపు భారం పడుతుందని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గతంలో ప్రభుత్వం కూలీలకు పనిముట్లను అందజేసేవారు, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకపోవడంతో, మాలాంటి పేదవారు ఈ కూలి డబ్బుల్లో సగం డబ్బులు పనిముట్లకే, వెచ్చించాల్సి వస్తుందని, ప్రభుత్వం స్పందించి మాకు ఆ పనిముట్లు అందజేస్తే, ఈ కూలీ డబ్బులు మాజీవనానికి సరిపెట్టుకుంటామని , వేసవిలో ఎటువంటి పనులు లేక పోవడంతో ఉపాధి హామీ పనులకు వెళ్తున్నామని, ఇప్పటికైనా దయచేసి ప్రభుత్వం స్పందించి, ఉపాధి హామీ చట్టం ప్రకారం మాకు పనిముట్లు, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు సమయానికి వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వాలని నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.....





# కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న రంజిత్ ఐఆర్ఎస్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం రోజున రంజిత్ ఐఆర్ఎస్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. కోడె మొక్కు చెల్లించుకున్నాడు.

వీరికి ఆలయ అర్చకులు నాగిరెడ్డి మండపంలో వేదొక్త ఆశీర్వచనం చేసినారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ కండువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. సహకార అధికారి రామకృష్ణ.

## ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక దృష్టి.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవరు ఆందోళన చెందవద్దని జిల్లా సహకార అధికారి రామకృష్ణ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో నష్టం జరిగిన రైతుల నుంచి వివరాలు సేకరించారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో వేములవాడ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించామని, చివరి గింజ వరకు ప్రభుత్వమే వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, సోషల్ మీడియా వేదికగా వచ్చే వదంతులను ఎవరు నమ్మవద్దని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారులతో, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, వరి ధాన్యం రైతుల నుండి సేకరించే విధంగా తగు సూచనలు చేస్తున్నారన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాటు చేశామన్నారు.

# పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన నూకలమర్రి గ్రామ విద్యార్థులను ఘనంగా సన్మానించిన, రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ఈ మధ్యకాలంలో వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన గ్రీష్మ - 544, రాజు వర్ధన్ -507, శ్రీనిధి-503, శరణ్య-503, రామ్ చరణ్ -501, విద్యార్థులను మంగళవారం రోజున రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూకలమర్రి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గ్రామంలో ఐదుగురు విద్యార్థులకు 500 పైచిలుకు మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, నూకలమర్రి గ్రామానికి మండల స్థాయిలో మంచి పేరు తెచ్చిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ చైర్మన్, రోమాల ప్రవీణ్ కుమార్, వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, సుధీర్, ప్రశాంత్, జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన అడ్వర్టైజ్మెంట్ హోర్డింగ్ బోర్డులు తొలగించాలి. సిపిఎం పార్టీ డిమాండ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పట్టణ ప్రాంతాలు, వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాలకు సంబంధించి అలాగే రహదారి వెంబడి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి అడ్వర్టైజ్మెంట్ హోర్డింగ్ బోర్డులను తక్షణమే తొలగించాలని, వీటివల్ల విపరీతమైన ప్రచండగాలుల నేపథ్యంలో ఆ బోర్డులు జనావాసాల మధ్య, అలాగే ప్రధాన రహదారులుపై పడే అవకాశం ఉంది, ప్రజలకు ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉన్నది కాబట్టి తక్షణమే వేములవాడ మరియు సిరిసిల్ల మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన అడ్వర్టైజ్మెంట్ బోర్డులు తొలగించి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా తక్షణమే వాటిని తొలగించాలని, అలాగే భవిష్యత్తులో ఎక్కడ కూడా వాటిని నిర్మించకుండా మున్సిపల్ అధికారులు, పాలకులు అడ్డుకట్ట వేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ పత్రికా ముఖంగా ప్రజల పక్షాన ప్రభుత్వానికి డిపెండ్ చేయడం జరిగింది.

# వేములవాడలో భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి.

## వేములవాడ పట్టణం 50 ఏళ్లుగా రోడ్డు విస్తరణకు నోచుకోలేదు.
## పనులు కచ్చితంగా పూర్తి చేస్తాం.
## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
## వేములవాడ ఆలయ మార్గంలో క్షేత్రస్థాయిలో పరిశీలన.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని మూల వాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ కోసం భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు విస్తరణ, భూ సేకరణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో 80 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేయడంతో పాటు, 350 కుటుంబాలకు నష్టపరిహారం కింద గజానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో 50 ఏళ్లుగా రోడ్డు విస్తరణ పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయని గుర్తు చేశారు. ఈసారి కచ్చితంగా 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. నష్టపరిహారం కింద 47 కోట్ల80 లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని వెల్లడించారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందజేస్తుందని తెలిపారు.

వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సినవి, సర్వే చేసి త్వరగా అందించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీంల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటివరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు, మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు.

భూ సేకరణ చట్టం 2013 సెక్షన్12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు తమకున్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకునే వారంలో మొత్తం భూసేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, మునిసిపల్, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల హనుమాజీపేట విద్యార్థులకు ఘనసత్కారం.

## విద్యార్థులను అభినందించిన మాజీ సర్పంచ్ జంకె విజయ - శ్రీనివాస్ రెడ్డి.






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో2024-25 సంవత్సరంలో పదవ తరగతి చదివి వేములవాడ మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులతో పాటు 500 మార్కులకు పైగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హనుమాజీపేట మాజీ సర్పంచ్ జంకె విజయ - శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా సత్కరించారు. హనుమాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా మండల టాపర్గా నిలిచిన ప్రఫుల్ 552, వర్షిత549, శ్రీనిధి548, రోషిని535, మధుమిత526, గాయత్రి523, ప్రణవి515, మహంత్ 511, శ్రీకృతి 505, వీరితోపాటు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు సరైన మార్గదర్శకత్వంతో ప్రతిభను చాటగలరు అనేదానికి స్థానిక పాఠశాల విద్యార్థులే ఎంతోమందికి నిదర్శనం అని వ్యాఖ్యానించారు. ఈ విద్యార్థుల యొక్క విజయాలు ఉపాధ్యాయుల త్యాగం, తల్లిదండ్రుల ప్రోత్సాహం గొప్ప పాత్ర పోషించాలని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామం మాజీ సర్పంచ్ జంకె విజయ - శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంకె మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు, మాజీ వార్డు సభ్యులు పసుల అంజి బాబు ,ఎస్ఎంసి చైర్మన్ జంకె మల్లేశం. తీగల శ్రీనివాస్ గౌడ్, జంకె పరశురాం, సందెల నరేష్, మెరుపుల కార్తీక్, జంకె ప్రభాకర్, మల్లికార్జున్, నవీన్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా డే కార్యక్రమంలో భాగంగా, వివాహ వయసు పై అవగాహన సదస్సు, పాల్గొన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు జీవనజ్యోతి.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజున ఆశా డే కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 42 మంది ఆశాలు పాల్గొనగా వారికి మంగళవారం రోజున గ్రామాల్లో ఉన్న పెళ్లీడుకు వచ్చిన వారి వివాహానికి కావాల్సిన వయసు పై ఆశలకు అవగాహన కల్పించడం జరిగింది అని డాక్టర్ జీవనజ్యోతి తెలిపారు. దీని ద్వారా గ్రామాల్లో ఉన్న పెళ్లిళ్లు చేసే వారి తల్లిదండ్రులు, పిల్లలకు సరియైన వయసు వచ్చిన తర్వాత పెళ్లి చేయడం వల్ల వారితో పాటు పుట్టబోయే పిల్లలందరూ ఆరోగ్యంగా ఉండటంతో పాటు అంగవైకల్యం లేకుండా పుట్టడం జరుగుతుందని ఈ అంశంపై ఆశలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి నెల మంగళవారం రోజున ఆశలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని దాంట్లో భాగంగానే ఈరోజు వారికి ఈ అంశంపై అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవన జ్యోతి, హెచ్ ఈ ఓ వెంకటరమణ, సిహెచ్ఓ శాంత, పి హెచ్ ఎన్ తార, తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అబ్జర్వర్ శ్రీమతి సౌజన్య గౌడ్ కు వినతి పత్రం ఇచ్చిన బద్దం సతీష్ గౌడ్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారంనాడు పీసీసీ అబ్జర్వర్ ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ గా నియామకమైన శ్రీమతి సౌజన్య గౌడ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ని కలిసి నియోజకవర్గం పార్టీ పరిస్థితి గూర్చి చెప్పటవలసిన చర్యలకు పలు సూచనలు సలహాలను పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఏ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గా నాయొక్క విన్నపంను పరిశీలించాలని కోరుతూ ముఖ్య మంత్రి మరియు పీసీసీ అధ్యక్షులు సూచించిన్నటుగా ప్రజలతో మమేకం అయి ప్రజా సమస్యల పరిష్కారం కు నిరంతరం కృషి చేస్తూ ప్రజల మధ్యల వుంటూ వివిధ అధికారులకు మంత్రులకు ముఖ్య మంత్రికి సమర్పించిన వినతిపత్రం ల యొక్క నఖలూలను సమర్పించిన బద్దం సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. గతంలో మాజీ మంత్రి దిగవంధిత ఎమ్. ముకేశ్ గౌడ్ దగ్గర పర్సన్ల్ అసిస్టెంట్ గా పనిచేసిన అనుభవం ను నియోజకవర్గం లో ని ప్రజలతో వున్నా సంభాదాలను నాయకులతో వున్న సానిహిత్యం గూర్చి చేలుపడం జరిగింది అని తెలిపిన బద్దం సతీష్ గౌడ్

## జిహెచ్ఎంసి, మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు అధికారులతో కలిసి సమావేశం...



**కూకట్పల్లి (ప్రజా బలం) మే 06:** వివేకానంద నగర్ డివిజన్లోని కమల ప్రసన్న నగర్ కాలనీలో జిహెచ్ఎంసి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు అధికారులతో కలిసి పాదయాత్ర చేసిన గౌరవ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ కమల ప్రసన్న నగర్ రోడ్ నెంబర్ 12 మరియు 13 లలో సివరేజ్ లైన్ లో చిన్నవిగా ఉండడం తరచుగా వారానికి ఒకసారి మురుగునీరు రోడ్డుపైకి రావడం మాన్యువల్స్ క్లీన్ చేయడం జరుగుతున్నందున కొత్తగా వన్ ఫీట్ లైను వేయవలసి ఉన్నది కావున మంజూరు చేయించి వీలైనంత తొందరగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని అన్నారు. అలాగే సిమెంట్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని కాంట్రాక్టర్ తో మాట్లాడి వీలైనంత తొందరగా ప్రజలకు ఇబ్బంది లేకుండా వేయించాలని జిహెచ్ఎంసి అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %డ% ఎస్ బి మేనేజర్ ప్రియాంక జిహెచ్ఎంసి నిఖిల్, కాలనీ అధ్యక్షులు శేఖర్, రాఘవులు, ఆంజనేయులు, రాజు, శ్రీశైలం గౌడ్, రాము, తిరుపతి, బండప్ప తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ జాతీయలను వెనక్కి పంపే ప్రక్రియను వేగవంతం చేయాలి.

### బిజెపి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పణం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున ఇల్లంతకుంట మండలంలోని పాకిస్తాన్ జాతీయుల వివరాలను సేకరించాలని స్థానిక తాసిల్దార్ కు బిజెపి పార్టీ పక్షాన వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు భూ మల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ పహల్గాం సంఘటన ఒక క్రూరమైన ఘటన అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ ఘటన తర్వాత ఉగ్రవాద చర్యకు ప్రతి చర్యగా పాకిస్తాన్ కు సంబంధించిన అన్ని దౌత్య విషయాలను భారత ప్రభుత్వం రద్దు చేసిందని, పాకిస్తాన్ కు నీటిని నిలుపుదల, విమానయాన నిలుపుదల, నౌకాయన నిలుపుదల మొదలగు విషయాలపై ఉత్తర్వులు జారీ చేసిందని, అదేవిధంగా పాకిస్తాన్ పౌరులకు సంబంధించిన వీసాల రద్దు కు సంబంధించి25-04-2025 రోజున ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని. అట్టి ఉత్తర్వులను అనుసరించి మండలంలోని పాకిస్తాన్ పౌరుల వివరాల సేకరణ వేగవంతం చేయాలని ఆయన అన్నారు. అలాగే వారిని వెనక్కి పంపే ప్రక్రియ కూడా వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాకిస్తాన్ పౌరులను వెంటనే వెనక్కి పంపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, కొలనూరు ముత్తవ్వ, మామిడి హరీష్, బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, మారలేని రాజు, శ్రీశైలం, జనగాం మాధురి, క్రియాశీల సభ్యులు పిని కాశి అనిల్, నాయకులు గజ్జల రమేష్, జంగిటి బాబు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 అక్రమాల కేసులో క్యామ్లైన్ డైరెక్టర్ ధాత్రి మధు అరెస్టు

హైదరాబాద్: ఏపీపీఎస్సీ గ్రూప్-1 అక్రమాల కేసులో ధాత్రి మధును పోలీసులు అరెస్టు చేశారు. 'క్యామ్లైన్ మీడియా' సంస్థకు మధు డైరెక్టర్గా ఉన్నాడు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలకు పాల్పడ్డారని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో హైదరాబాద్లోని అతడి కార్యాలయంలో మధును ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం విజయవాడకు తరలిస్తున్నారు.

ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్లో 'క్యామ్లైన్ మీడియా' సంస్థ ప్రతినిధి పేరును ఏ2గా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా.. కొటేషన్ విధానంలో మూల్యాంకన బాధ్యతలు పొందిన సదరు సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో విజయవాడలోని సూర్యారావుపేట పోలీసు స్టేషన్లో నమోదైన ఎఫ్ఐఆర్లో సీనియర్ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులును ఇప్పటికే ఏ1గా చేర్చిన విషయం తెలిసిందే.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ధైర్యంగా ప్రజల ముందుంచిన ముఖ్యమంత్రి అభినందనీయుడు..సత్యం శ్రీరంగం.

### " రేవంత్ రెడ్డి మాటలలో ఆవేదనని వాస్తవ పరిస్థితిని ఉద్యోగ సంఘాలు, తెలంగాణ ప్రజలు గ్రహించాలి..




**కూకట్పల్లి (ప్రజబలం) మే 06 :** గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిదులు డా. సత్యం శ్రీరంగం, బెల్లయ్య నాయక్ (గిరిజన కార్పొరేషన్ చైర్మన్) ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కొత్త కుట్రలు. అప్పుడు విద్యార్థులను రెచ్చగొట్టారు తరువాత రైతులను రెచ్చగొట్టారు. పనిచేయకుండా ఐఏఎస్ లను రెచ్చగొట్టారు కొత్తగా ఇప్పుడు ఆర్టీసీ కార్మికులను ఉద్యోగ సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించేలా పావులు కదుపుతున్నారు ఒకవైపు ఆర్టీసీ స్ట్రైక్ చేయడానికి ప్రభుత్వానికి నోటీస్ లు ఇచ్చారు. అదే సమయంలో ఉద్యోగ సంఘాలు తాము స్ట్రైక్ కు వెళతాం అని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు వాళ్ళతో చర్చలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ప్రభుత్యం ఆర్థిక సంక్షోభంలో ఉంది. వచ్చే ఆదాయం జీతాలకు పథకాలకు సరిపోవడం లేదు బయట అప్పు పుట్టడం లేదు వాస్తవాలు లెక్కలు ఆదాయం ముందు పెట్టీ మీరే నిర్ణయించండి నేను ఏ పథకం ఆపాలి. మీరే చెప్పండి మీరు ఉద్యమం చేయాలి అనుకొంటే అది ప్రజలమీదనే అని తేల్చి చెప్పాడు.. గతం లో కెసిఆర్ ప్రభుత్వంలో మాట్లాడే ధైర్యం ఎన్నడు ఉద్యోగసంఘ లు చేయలేదు కెసిఆర్ చెప్పిన ప్రతిదానికి తల ఊపడం తప్ప మరో ఆప్షన్ ఉండేది కాదు జీతాలు 15 తారీకు ఇచ్చిన అడిగే ధైర్యం లేదు ఒక విధంగా చెప్పాలి అంటే ఉద్యోగస్తుల ను కెసిఆర్ గౌరవంగా ఎన్నడు చూడలేదు ఉద్యోగ సంఘాల నేతల తోకలు కత్తిరించి వాళ్ళ జుట్టు గుప్పెట్లో పెట్టుకొన్నాడు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెచేసి ఎంతో మంది కి నెలల తరబడి జీతాలు లేక మరణిస్తే కూడా కెసిఆర్ పట్టించుకోలేదు ఆర్టీసీ మేఘ కృష్ణారెడ్డి కి కట్టపెట్టడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. ఎలక్ట్రిక్ బస్ ల కొనుగోళ్లు జరిగిపోయాయి. ఉద్యోగస్తులు బలవంతం చేసి వాలంటరీ రిటైర్మెంట్ కు బలవంతం చేశారు. ఉద్యోగస్తులకు ఎవరూ ఊహించని జీతాలు వస్తూనే ఉన్నాయి. కానీ ఇంకా అసంతృప్తి ఎందుకు ప్రభుత్వం ఉదాసీనం గా ఉండటమే తప్పా మీకు జీతాలు కష్టం గా ఉన్నా1వ తారీకు ఇవ్వడం ప్రభుత్వ తప్పా వాస్తవాలు తెలుసుకోకుండా మీ పోరాటం ఎవరి మీద చేస్తారు. అసలు మీరు చేస్తున్న ఉద్యోగానికి మీరూ న్యాయం చేస్తున్నారేమో గుండె మీద చేయు వేసుకొని చెప్పండి అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటే ఏంటి వచ్చే వాడు చూసుకుంటాడు వచ్చే వాడు అనుభవిస్తాడు అని బాధ్యత లేకుండా వ్యవహరించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కంటే ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు చెప్పి సహకరించమని కోరడం మంచి పరిణామం అని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలు చేసినప్పుడు వాస్తవాలు బయట పడ్డాయి గత ప్రభుత్వంలో సమ్మె చేస్తే ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు, ఆ ప్రభుత్వం ఎన్ని బాధలు పెట్టింది అన్ని విషయాలు వాళ్ళ దృషి కి తేగా వాస్తవాలు తెలుసుకొని కేటీఆర్ డ్రామాలు అర్థం చేసుకొన్న కార్మికులు సమ్మె విరమించారు. రేవంత్ రెడ్డిని దూషించిన తీరు రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను చివరికి, బావమర్ది ఇయ్యంకుడు నీ కూడా వదల లేదు పదేపదే దొంగ అని రేవంత్ రెడ్డిని అనడం ద్వారా తాను సంతోష పడుతూ పిచ్చి జోక్స్ తో ప్రక్క వారిని నవ్విస్తూ తన స్థాయి దిగజార్చుకొని ఒక జోకర్ హావభావాలు లతో రేవంత్ రెడ్డి సీఎం పదవికి పనికిరాడు అని చెప్పే ప్రయత్నం చేశాడు. డిల్లీ కి 42 సార్లు వెళ్ళడం తోనే ఖజానా ఖాళీ అయ్యిందని చెప్పడం పెద్ద జోక్ కెసిఆర్ ఫాం హౌస్ లో పడుకొని పాలన చేస్తే పోలీస్ సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ఫాం హౌజ్ కు వెళ్ళడం కెసిఆర్ కోసం కిలోమీటర్ ల కొద్ది పోలీస్ సెక్యూరిటీ కి ఎన్ని వందల కోట్లు ఖర్చు చేశాడో కేటీర్ కు తెలియకపోవడం విచిత్రం. కెసిఆర్ పనికి మాలిన పాలనకు జనం చీకొడితే అధికారం దూరమవుతే ఇంకా సిగ్గులేకుండా మీడియా ముందు తప్పుడు లెక్కలు తప్పుడు మాటలతో రేవంత్ రెడ్డి వారిమీద బురద చల్లడం తో ప్రజలు చీదరించుకొన్నారు. కేటీఆర్ చేసిన తప్పుడు ఆరోపణల కు వెంటనే బుద్ధి చెప్పాలన్నారు.

## జే. బీ. ఎం. రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పునీత్ ని అభినందించిన బండి రమేష్



**కూకట్పల్లి (ప్రజబలం)మే 06 :** జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇటీవల జేబీఎం చిల్డ్రన్స్ క్యాంప్-2025 తెలంగాణ రాష్ట్ర స్థ ఈ లో జరిగిన పిల్లల ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్ గా కూకట్పల్లి నియోజకవర్గం నుంచి గెలుపొందిన పునీత్ ని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అభినందించడం జరిగింది. జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో పిల్లలకు రాజ్యాంగం లక్ష్యాలు, ఆశయాలు- స్ఫూర్తి మీద అవగాహన కల్పిస్తూ అలాగే ఎప్పటికప్పుడు తిత్లి యూనిట్లను ఏర్పాటు చేస్తూ పిల్లల యొక్క లక్ష్యాలు ను సరదాగా ఆహ్లాదకరంగా చేరుకోవడంలో సహాయపడుతూ ఉంటుంది. అలాగే ఈ కార్యక్రమంలో తితిలి యూనిట్ పిల్లలు రమేష్ అన్నను కలవడం జరిగింది. సునీల్ కుమార్ యాదవ్ పిల్లలను బాగా ప్రోత్సహిస్తూ, వారికి మార్గ నిర్దేశం చేస్తూ, మంచి అలవాట్లను అలవాటు చేసుకుని భవిష్యత్తులో పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన ముందుకు సాగుతున్నాడు.

## బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో నూతన బార్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 06 :** మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో గతంలో మూతబడిన బార్ స్థానంలో నూతన బార్ ఏర్పాటుకు నిర్వహించిన డ్రా పద్ధతిలో ఎంపికైన లబ్దిదారుడికి అనుమతి జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అబ్కారీ శాఖ పర్యవేక్షకుడు నందగోపాల్, ఎక్సైజ్ సి.ఐ. గురువయ్యలతో కలిసి డ్రా పద్ధతిలో లబ్దిదారుడిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో గతంలో మూతబడిన బార్ స్థానంలో నూతన బార్ ఏర్పాటుకు నిర్వహించిన డ్రాలో గంద్ర దీక్షితైవు లబ్దిదారుడిగా ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com